ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 277, పేజీలు : 10+4 వెల : 6.50

విద్యార్థినులకు స్కూటర్లు
హిమాచల్ బిజెపి మేనిఫెస్టో 5లో
విక్టోరియా సరస్సులో
కూలిన విమానం

# మునుగోడులో కారు జోరు



కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 10 వేలు పైగా మెజారిటీతో ఘన విజయం

ఓట్లు పెరిగినా విజయం వరించని బిజెపి

డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్

ఫలించిన సిఎం కెసిఆర్ వ్యూహం

రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

ప్రభాకర్ మెజారిటీ: 10,309
టిఆర్ఎస్ : 97,006
బిజెపి: 86,697
కాంగ్రెస్ : 23,906

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబర్6:** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అత్యంత ఉత్కంఠ రేపిన మునుగోడు ఉప ఎన్నిక ఫలితాల్లో టిఆర్ఎస్ సత్తా చాటింది. దాదాపు 10వేల ఓట్లకు పైగా మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించారు. అధికార టిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మధ్య హోరాహోరీగా కొనసాగిన పోరులో బిజెపిపై టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 10,309 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు దీన్ని సెమీ ఫైనల్‌గా భావించిన ప్రధాన రాజకీయ పార్టీలు ≫7



మునుగోడు ఫలితాల అనంతరం ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్, మంత్రులు

## మోడీ, అమిత్‌షాలకు ఇది చెంపపెట్టు

తెలంగాణ ఆత్మగౌరవ బావుటా ఎగురవేత

కమ్యూనిస్టు నేతలు బాగా పనిచేశారు

గతంలో కంటే టిఆర్ఎస్‌కు పెరిగిన ఓట్లు

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ ఘన విజయం సాధించడంపై టిఆర్ఎస్ శ్రేణులు సంతోషాన్ని ప్రకటించాయి. ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. గులాబీ పార్టీ విజయం సందర్భంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మునుగోడు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి,ఆత్మగౌరవానికి మునుగోడు ప్రజలు పట్టం కట్టారని అభినందించారు. మునుగోడులో టిఆర్ఎస్ విజయం సాధించిన తర్వాత ఆదివారం సాయంత్రం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మునుగోడులో తెలంగాణ ఆత్మగౌరవ బావుటా ఎగురవేసినందుకు సంతోషంగా ఉందన్నారు. 'కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించిన మునుగోడు ప్రజలకు ధన్యవాదాలు, విజయంకోసం ≫2



## 4 సీట్లతో బిజెపి ఆధిక్యం

మూడు చోట్ల ప్రాంతీయ పార్టీల గెలుపు

**న్యూఢిల్లీ:** ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఈనెల 3న జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. ఉప ఎన్నికల్లో బిజెపికి ప్రాంతీయ పార్టీల నుంచి గట్టి పోటీ ఎదురైంది. మొత్తమ్మీద బిజెపి నాలుగు స్థానాల్లో విజయం సాధించగా, మిగతా మూడింటిని ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు గెలుచుకున్నాయి. తెలంగాణలో టిఆర్ఎస్, ఉత్తర్‌ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, బీహార్‌లో ఆర్‌జెడి, ఒడిషాలో బిజెడి నుంచి బిజెపి గట్టి పోటీని ఎదుర్కొంది. యుపిలోని గోలాగోకరణ్‌నాథ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి అమన్‌గిరి తన సమీప ఎస్‌పి అభ్యర్థి వినయ్‌తివారీపై 34 వేల ఆధిక్యంతో గెలుపొందారు. ఆయన తండ్రి అరవింద్‌గిరి మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక జరిగింది. దాంతో, బిజెపి తన స్థానాన్ని నిలబెట్టుకున్నట్టయింది. హర్యానాలోని అదంపూర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి భవ్య బిష్ణోయ్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి జైప్రకాశ్‌పై విజయం సాధించారు. భజన్‌లాల్ కుమారుడు కుల్‌దీప్ బిష్ణోయ్ ఎమ్మెల్యే పదవితోపాటు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఈ ≫2



ఆదివారం సంగారెడ్డిలో సాగిన జోడోయాత్రలో పాల్గొన్న సుబ్బరామిరెడ్డికి మాస్క్ కడుతున్న రాహుల్

## ఉద్యోగాలు లేవు.. ఉపాధి లేదు

తెలంగాణ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన రాహుల్

**నారాయణఖేడ్/సిర్గాపూర్:** కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం తెలంగాణలో తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు, ఉపాధి లేకుండా పోయిందని భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ ధ్వజమేత్తారు. ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గపరిధిలోని నిజాంపేట గ్రామం మీదుగా పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పై నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల గోడు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.అటూ కేంద్ర ప్రభుత్వాలు నోట్లరద్దు జీఎస్టీ చిన్నతరహా పరిశ్రమలు ≫2

జోడో యాత్ర 60 రోజులు పూర్తి 6లో

## టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే

సింగిల్‌గా పోటీ చేసి 86వేలు పైగా ఓట్లు సాధించాం

టిఆర్ఎస్‌కు దమ్ముంటే 12 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలు జరపాలి.. కాంగ్రెస్ పని ఖతం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమేనని మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలతో మరోసారి నిరూపితమైందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పనిఖతం అయిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపి లక్ష్మణ్, ఎస్. కుమార్, గంగిడి మనోహర్‌రెడ్డి, వీరేందర్‌గౌడ్, సంగప్ప, వెంకటరమణలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఓడిపోయినప్పుడు కుంగిపోవడం, గెలిచినప్పుడు పొంగిపోమన్నారు. మనోహర్‌రెడ్డి నిరంతరం పార్టీకోసం పనిచేస్తున్న నాయకుడని, మునుగోడులో కష్టపడి పనిచేశారు. పార్టీని నమ్మి కాంగ్రెస్‌కు,ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి బిజెపి తరుపున పోటీచేసిన రాజగోపాల్‌రెడ్డి ప్రజల కోసం పోటీ చేశారన్నారు. దాడులు చేసినా వెరవకుండా కష్టపడి ఎన్నికల ప్రచారంలోపాల్గొన్నారన్నారు. దాడులు, లాఠీచార్జీలు,కేసులను ఎదుర్కొని ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా కార్యకర్తలు కష్టపడ్డారన్నారు. గతంలో కంటే అత్యధిక ఓట్లు సాధించామన్నారు. టిఆర్ఎస్ నాయకులు గెలుపును ఆస్వాదించాలనే ఉద్దేశ్యంతో ఇప్పటి వరకు సంయమనంతో ఉన్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. టిఆర్ఎస్ కండకావరం, అహంకారం తలకెక్కి అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు.ఎన్నికల్లో గెలిచిన వాళ్ళు ఇచ్చిన హామీలను టిఆర్ఎస్ నేతలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. మునుగోడు సమస్యలను 15రోజుల్లో పరిష్కరిస్తానని సిఎం హామి ఇచ్చారు. నిర్ణీతగడువలోపు ఆ హామీలన్ని అమలు చేయాలని లేకపోతే పోరాటం తప్పదన్నారు. ఒక్క సీటు గెలవగానే కాదని, టిఆర్ఎస్‌లోకి వచ్చిన 12 మంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి వారిని పోటీకి నిలుపాలన్నారు. అసలు ఈగెలుపు ఎవరిదిఅంటూ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధ స్వతంత్ర సంస్థ అనే సోయి లేదన్నారు. వెయ్యికోట్లు పంచినా, మందు ఏరులై పారినా ఎన్నికల కమిషన్ ఏం చేసిందని ప్రశ్నించారు.

బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏడు స్థానాలలో బిజెపి ఆరు స్థానాలలో పోటీచేస్తే నాలుగు స్థానాల్లో గెలిచిందన్నారు. నరేంద్రమోడి నాయకత్వం పట్ల ప్రజలు చూపిన అభిమానానికి కొలమానం అన్నారు. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఒడిషా రాష్ట్రాల్లో బిజెపి గెలిచిందన్నారు. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుందన్నారు. మునుగోడులో కాంగ్రెస్ డిపాజిట్ కూడా దక్కించుకోలేదన్నారు. మునుగోడు ఓటమితో కుంగిపోయే పార్టీ బిజెపి కాదన్నారు. కెసిఆర్ అవినీతి, నియంత, కుటుంబ పాలనను ఎదుర్కొనే ప్రత్యామ్యాయ పార్టీ బిజెపి మాత్రమే అన్నారు.



గుజరాత్‌ను నేనే తీర్చిదిద్దాను 5లో
ప్రధాని మోడీ సరికొత్త నినాదం



మునుగోడులో బిజెపి పరాజయంతో హైదరాబాద్‌లో బోసిపోయిన ఆ పార్టీ ప్రధాన కార్యాలయం

## బోసిపోయిన బిజెపి, కాంగ్రెస్ కార్యాలయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** మునుగోడు ఉప ఎన్నికను కాంగ్రెస్,బిజెపి పార్టీలు సవాలుగా తీసుకున్నప్పటికీ అధికార పార్టీ దెబ్బకు అతలాకుతలమయ్యాయి. అధికార పార్టీని అందుకోలేకపోయాయి. బిజెపి రెండో స్థానంలో,కాంగ్రెస్ మూడో స్థానంలో ఉండిపోయాయి. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఆయా పార్టీల నేతలు,కార్యకర్తలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు బోసి పోయాయి. ఆ పార్టీ కార్యాలయాల్లో నేతలు ఎవరూ లేరు. ఇక కౌంటింగ్ కేంద్రం వద్ద కూడా బిజెపి,కాంగ్రెస్ కార్యకర్తల సందడి లేదు. రెండో రౌండ్ ఫలితం వెలువడిన వెంటనే కౌంటింగ్ కేంద్రం నుంచి పాల్వాయి స్రవంతిరెడ్డి ≫2



## కొత్త భవనంలోనే శీతాకాల పార్లమెంటు!

**న్యూఢిల్లీ, నవంబరు 6:** పార్లమెంటు శీతకాలసమావేశాలు కొత్తభవనంలోనే నిర్వహించేందుకు ఎన్‌డిఎ సర్కారు నిర్ణయించింది. లోక్‌సభ స్పీకర్‌ఓం బిర్లా ఇందుకు సంబంధించి పనుల ప్రగతిని సమీక్షించారు. అంతేకాకుండా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలమంత్రి హార్‌దీప్‌సింగ్ పూరీ కూడా నవంబరు 28నుంచి ≫2

## మహిళా వర్సిటీకి దిక్కెవరు!

జీవోతో సరిపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

ఇప్పటి దాకా స్పెషల్ ఆఫీసర్ లేరు, వీసీ లేరు

డిగ్రీ, పిజి మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పూర్తి

విద్యార్థినులకు క్లాసులు సైతం ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత 8 సంవత్సరాలపాటు రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీ లేకుండానే ఉన్నత విద్య కొనసాగింది. 8 సంవత్సరాల తరువాత రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ.. 6 నెలలుగా మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉన్నది. దీంతో రాష్ట్రంలో ఒక మహిళా వర్సిటీ ఉన్నట్టుగా ప్రభుత్వం భావించింది. అయితే 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. దీంతో రాష్ట్రం విడిపోయిన తరువాత అప్పటి వరకు ఉన్న పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏపీకి వెళ్లింది. దీంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత 8 సంవత్సరాలుగా రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయం లేకుండానే ఉన్నత విద్య కొనసాగింది. గత 4,5సంవత్సరాలుగా రాష్ట్రంలోని డిగ్రీ, పీజీల్లో ప్రవేశాలను పరిశీలించినట్టయితే మహిళల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉంటుంది. 60 శాతానికి మించి డిగ్రీ, పీజీల్లో మహిళలు ఉంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్ర మంత్రివర్గంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయం తీసుకున్న తరువాత ఏప్రిల్ 22,2022న రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు జీవో ఎంఎస్ నంబర్ 12ను ప్రభుత్వం జారీచేసింది. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ≫2


పాట్నాలో బిజెపి సంబరాలు


పాట్నాలో గెలిచిన ఆర్జేడీ అభ్యర్థి నీలం దేవి


మహారాష్ట్రలో గెలుపు ఆనందంలో ఉద్ధవ్ థాకరే తదితరులు

# 4 సీట్లతో బిజెపి ఆధిక్యం

ఉప ఎన్నిక జరిగింది. ఇప్పుడు గెలుపొందిన భవ్య బిష్ణోయ్ తండ్రి కుల్‌దీప్ బిష్ణోయ్ అన్నది గమనార్హం. బీహార్‌లోని గోపాల్‌గంజ్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి కుసుమ్‌దేవి తన సమీప ఆర్‌జెడి అభ్యర్థిపై 1794 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఆమె భర్త సుభాష్‌సింగ్ మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. దాంతో, బిజెపి తన స్థానాన్ని నిలబెట్టుకున్నట్టయింది. బీహార్‌లోని మొకామా నియోజకవర్గం నుంచి ఆర్‌జెడి అభ్యర్థి నీలందేవి తన సమీప బిజెపి అభ్యర్థిపై 16 వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఆమె భర్త అనంత్‌కుమార్‌సింగ్‌పై ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. మహారాష్ట్రలోని తూర్పు అంధేరీ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఉద్ధవ్‌ఠాక్రే శివసేన అభ్యర్థి రుతుజలట్కే 66 వేల ఓట్ల ఆధిక్యతతో ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్,ఎన్‌సిపి,ఎంఎన్‌ఎస్ రుతుజకు మద్దతు తెలిపాయి. ఇక్కడ బిజెపి అభ్యర్థి పోటీ నుంచి విరమించుకున్నారు. దాంతో, ఆమె భారీ మెజార్టీతో గెలుపొందారు. ఒడిషాలోని ధామ్‌నగర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి సూర్యబంషి తన సమీప బిజెడి అభ్యర్థి అబంతిదాస్‌పై 9881 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. తెలంగాణలోని మునుగోడు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో టిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన సమీప బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై 10 వేలకుపైగా మెజార్టీతో గెలుపొందారు.

## వారం - వర్జ్యం

**7-11-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి విశాఖ
చతుర్దశి మ.03-19; అశ్విని రా.12-29
వర్జ్యం రా.08-27 ల 10-03
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు అనుకోని నష్టాలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. వివాదాలకు దూరంగా ఉండండి.

**కర్కాటకం:** శ్రమ అధికం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ ఉంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సమన్వయం పాటించండి. వాహన ప్రాప్తి.

**తుల:** భూ వివాదాలు తీరుతాయి. తీర్థ యాత్రలు చేయాలన్న కోరిక తీరుతుంది.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు. గృహ యోగం.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి. ఊహించని వార్తలు వింటారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ సూచనలు. హోల్ సేల్ వ్యాపారులకు పోటీ అధికం.

**మీనం:** శుభ కార్య చర్చలు వాయిదా వేస్తారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# మోడీ, అమిత్‌షాలకు ఇది చెంపపెట్టు

పనిచేసిన టిఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు, గొప్పగా పనిచేసి కార్యకర్తల్ని కార్మోన్ముఖుల్ని చేసిన సిపిఐ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం ఇతర నాయకులకు అభినందనలు, నల్లగొండ జిల్లాలో 2018 సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చిన మూడు ఉప ఎన్నికల్లో టిఆర్‌ఎస్‌కు పట్టం కట్టిన జిల్లా ప్రజలకు శిరస్సు వచ్చి నమస్కరిస్తున్నాం' అని కెటిఆర్ ప్రకటించారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు,ఆత్మహత్యలే ఉంటాయని పెద్దలు చెబుతుంటారని, మునుగోడు ఉప ఎన్నికను ప్రజలపై రుద్దింది బిజెపి పెద్దలు నరేంద్రమోడీ, అమిత్‌షా,వారికి మునుగోడు ఓటర్లు చెంపపెట్టులాంటి తీర్పును ఇచ్చారని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో 12కు 12 సీట్లు గెలిపించి కొత్త చరిత్ర లఃంచిన ప్రజలకు ధన్యవాదాలని పేర్కొన్నారు.

**పాత్రధారి రాజగోపాల్‌రెడ్డి... సూత్రదారులు మోడీ, అమిత్‌షా...**

బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి కావొచ్చు, కానీ వెనుక ఉండి నడిపించింది మోడీ,అమిత్‌షా, మునుగోడు ప్రజలు గుద్దిన గుద్దుకు వారికి చెక్కర్ వచ్చింది. ప్రజస్వామ్యంలో ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చాలని రాజకీయ క్రీడకు బిజెపి తెరలేపింది,టిఆర్‌ఎస్ అభ్యర్థికి ఇంకా మెజారిటీ రావాల్సి ఉంది. కానీ, బిజెపి రూ.వందల కోట్లు ఖర్చు పెట్టింది. డబ్బు,అధికార మదంతో మునుగోడు ప్రజలను కొనాలని చూశారు. ఉప ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైన మరుక్షణమే రూ.కోటీతో దొరికింది బిజెపి కార్పొరేటర్,గుజరాత్ నుంచి 2.5 కోట్లు హవాలా ద్వారా తెప్పించింది నిజం కాదా? వివేక్ కంపెనీ నుంచి రూ.75 కోట్లు రాజగోపాల్‌రెడ్డి కంపెనీకి ట్రాన్స్‌ఫర్ చేసింది వివేక్ కాదా? రాజగోపాల్‌రెడ్డి కంపెనీ సుశీ ఇన్‌ఫ్రా నుంచి మునుగోడు ప్రజల ఖాతాల్లోకి రూ.5.25 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశారని ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి తెచ్చి చర్యలు తీసుకోకుండా చేశారు అని ఆరోపించారు. ప్రలోభాలతో మెజారిటీ తగ్గించారు కానీ, గెలుపును ఆపలేకపోయారన్నారు. గతంలో కంటే టిఆర్‌ఎస్‌కు మునుగోడులో 23వేల ఓట్లు అధికంగా వచ్చాయని, గతంతో పోలిస్తే 9శాతం ఓట్లు పెరిగాయన్నారు. ఈటల రాజేందర్,రాజగోపాల్‌రెడ్డి వలేన ఎన్నికలు డబ్బుమయమయ్యాయని, వాళ్లకు వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. 15 కంపెనీల సిఆర్‌ఎఫ్ బృందాలను, 40 ఐటీ టీమ్‌లను మునుగోడు కోసం రంగంలోకి దించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి పిఎ నివాసంలో డబ్బులు దొరికాయని అసత్య ప్రచారం చేశారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా టిఆర్‌ఎస్ మెజారిటీని తగ్గించగలిగారని, కానీ గెలుపును అడ్డుకోలేకపోయారని తెలిపారు. ఎన్నికలు డబ్బుమయం అయ్యాయని కొందరు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక ఉప ఎన్నికలు వచ్చాయి. కానీ మునుగోడు ఉప ఎన్నిక మాత్రమే ఎందుకు ధనమయమైందో ప్రజలు ఆలోచించాలని, ధనవంతులను తీసుకొచ్చి ధన స్వామ్యాన్ని ప్రజాస్వామ్యం మీద రుద్దే ప్రయత్నం చేస్తోంది బిజెపి కాదా? రూ.వందల కోట్లు ఇచ్చి ఎన్నికల్లో ఎలాగైనా గెలవండని అడ్డదారులు తొక్కుతున్నది బిజెపి కాదా? అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని బిజెపి నేతలు తిరిగి ఆరోపించడం విచిత్రంగా ఉందని, దొంగే దొంగ అన్నట్లుగా ఉందని తప్పుపట్టారు. 15 కంపెనీల సిఆర్‌ఎఫ్ బలగాలు, 40 ఐటీ టీమ్‌లు మునుగోడులో ఉండగానే అక్రమాలు జరిగాయా? మహిళా ఓటర్ల చేతులపై గోరింటాకుతో కమలం పువ్వు గుర్తు వేసి చిల్ల రాజకీయాలు చేయలేదా? అని ప్రశ్నించారు. ఓటమిని హుందాగా ఒప్పుకునే ధైర్యం బిజెపి నేతలకు ఉండాలని, ఓడిపోగానే ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేయడం ఏంటీ? అని ప్రశ్నించారు. కారును పోలిన గుర్తులను 6వేల ఓట్లు పోలాయ్యయని, గతంలో రద్దు చేసిన గుర్తులనే మళ్లీ ఇండిపెండెంట్లకు ఎన్నికల సంఘం ఇచ్చిందని, అయినా తాము అనలేదన్నారు. ఈవీఎంను మేనేజ్ చేస్తామని ఢిల్లీ నుంచి వచ్చిన బ్రోకర్లు కూడా చెప్పారని, అదే జరిగితే బిజెపి ఎందుకు ఓడిపోయినట్లు అని ప్రశ్నించారు. గెలుపు ఓటములను హుందాగా స్వీకరించే స్థిత ప్రజ్ఞత టిఆర్‌ఎస్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. మా పార్టీని పోలిన గుర్తులు తెచ్చినా మేం ఎక్కడా ఎన్నికల సంఘం విఫలమైందని ఆరోపించలేదన్నారు. పలివెలలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై దాడి చేశారని, 12 మంది టిఆర్‌ఎస్ కార్యకర్తల రక్తం కళ్ల చూశారని పేర్కొన్నారు. సానుభూతి కోసం ఈటల రాజేందర్ ప్రెస్‌మీట్లు,ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానంటూ బండి సంజయ్ అర్ధరాత్రి వేసిన నాటకాలను ప్రజలు పట్టించుకోలేదన్నారు. కర్రు కాల్చి వాత పెట్టిన మునుగోడు ప్రజల చైతన్యానికి ధన్యవాదాలు తెలిపారు. మునుగోడులో టిఆర్‌ఎస్‌కు గతలో 34.29శాతం ఓట్లు వస్తే, ఈసారి 43శాతం ఓట్లు పోలయ్యాయని, గతంలో కంటే 9శాతం ఓట్లు పెరిగాయని మంత్రి కెటిఆర్ వెల్లడించారు.

# మహిళా వర్సిటీకి దిక్కెవరు!

కొనసాగుతున్న కోఠిలోని యూనివర్సిటీ మహిళా కాలేజీనే మహిళా విశ్వవిద్యాలయంగా కొనసాగించనున్నట్టు ఉత్తర్వులో స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు అయితే ఇచ్చింది కానీ ఇప్పటి వరకు మహిళావర్సిటీకి ఒక ప్రత్యేక అధికారిని గానీ, వీసిని గానీ నియమించలేదు. ప్రస్తుతం తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి ఇంచార్జ్‌అంటూ ఎవరులేక దిక్కులేని పరిస్థితిలో ఉమెన్స్ వర్సిటీ కొనసాగుతోంది. రాష్ట్రంలో మహిళలకు ఉన్నత విద్యలో ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. మహిళా వర్సిటీ ఏర్పాటు ఎలా ఉందంటే.. తాళం వేసితిని.. గొళ్లెం మరిచితిని అన్నట్టుగా ఉంది. కోఠిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఉమెన్‌ను మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఏప్రిల్ 22న జీవో నంబర్ 12ను జారీ చేశారు. కానీ ఆ తరువాత నిర్వహించాల్సిన కార్యక్రమాలను వేటిని కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు కొనసాగించలేదు. దీంతో రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీ పేరుకే ఏర్పాటు అయింది తప్ప అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఏమీ కూడా ఇప్పటి వరకు పూర్తి కాలేదు. పూర్తిస్థాయి యూనివర్సిటీగా ఏర్పాటు చేయకపోయినప్పటికీ డిగ్రీ మొదటి సంవత్సరంలో.. అలాగే పీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను తీసుకున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినులకు అక్టోబర్ 10 నుంచి.. పీజీ విద్యార్థినులకు నవంబర్ 1 నుంచి క్లాసులను సైతం ప్రారంభించారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఏప్రిల్ 22 తరువాత నుంచి ఇప్పటి వరకు కూడా యూనివర్సిటీ కొనసాగించడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను గానీ, ఇన్‌ఛార్జ్ వీసీని గానీ, లేదా పూర్తిస్థాయి వీసీని గానీ నియమించలేదు. కానీ అడ్మిషన్లు మాత్రం పూర్తి చేశారు. మరో విషయం ఎంటంటే.. కోఠిలోని మహిళా కళాశాల.. తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మారినప్పటికీ ఇప్పటి వరకు కూడా ఉమెన్స్ కాలేజీ పేరుతో ఉన్న బోర్డును సైతం మార్చలేదు.

**యూనివర్సిటీగా ఏర్పాటు కావాలంటే..**

పూర్తిస్థాయి యూనివర్సిటీని ఏర్పాటు చేయాలంటే ఒక స్పెల్ అధికారి లేదా వీసీ ఉండాలి. అలా ఏర్పాటు చేసిన తరువాత ప్రస్తుతం కొనసాగుతున్న కోఠి ఉమెన్స్ కాలేజీలో పనిచేస్తున్న సిబ్బందిని బైఫర్ కేషన్ కోసం యూనివర్సిటీలో కొనసాగుతారా? లేకపోతే ప్రస్తుతం కొనసాగుతున్న కాలేజీలో కొనసాగుతారా? అనేది వారి అభిప్రాయాలను తీసుకొని ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇలా పూర్తి చేసిన తరువాత బోధన, బోధనేతర సిబ్బంది మహిళా యూనివర్సిటికీ ఏర్పాటు అవుతారు. ఇలా ఏర్పాటు అయితే పూర్తిస్థాయిలో యూనివర్సిటీగా ఏర్పాటైనట్టు. అయితే ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కాలేజీ.. మహిళా విశ్వవిద్యాలయంగా బైఫర్‌కేషన్ కాకపోవడంతో ప్రస్తుతం డిగ్రీ, పీజీ మొదటి సంవత్సరంలో తీసుకున్న అడ్మిషన్లకు సంబంధించిన అకనాలెడ్జ్‌మెంట్‌ను కోఠి ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ జారీ చేస్తున్నారు. కోఠి ఉమెన్స్ కాలేజీ నుంచి యూనివర్సిటీగా బైఫర్‌కేషన్ జరిగితేనే ఆ ప్రక్రియ పూర్తి అవుతుంది. కాబట్టి ఇది జరగాలంటే స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి.. లేదా వీసీని నియమించాలి. అప్పుడు మాత్రమే పూర్తిస్థాయిలో యూనివర్సిటీ ఏర్పాటు అవుతుంది.

**పూర్తిస్థాయి యూనివర్సిటీగా మార్చాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు**

కోఠి ఉమెన్స్ కాలేజీని తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మార్చిన తరువాత ఇప్పటి వరకు అందుకు సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టలేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు విమర్శించారు. వెంటనే మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం నిధులు ఇచ్చి చేతులు దులుపుకోకుండా యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:06/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 169525
2nd Prize Rs.7000/- 34854
3rd Prize Rs.3500/-
00840 26930 32454 44574 68016
69162 73011 74067 81606 93684
4th Prize Rs.200/-
0896 1878 4029 4032 4552 4673 5057
6146 6567 9750
5th Prize Rs.100/-
1780 2542 2823 3044 4693 4736 4889
5137 7952 8480
6th Prize Rs.50/-
0067 1261 3133 3993 5605 6755 8648
0158 1338 3165 4400 5698 6763 8754
0178 1662 3187 4582 5729 6785 8947
0209 1721 3255 4705 5803 6792 8984
0247 1812 3315 4769 5873 6987 9054
0270 1876 3328 4773 5883 7182 9161
0323 1921 3347 4779 5966 7185 9335
0519 1932 3356 4899 6274 7211 9424
0776 2029 3379 4953 6278 7783 9696
0864 2087 3445 5222 6364 7918 9699
1089 2394 3489 5325 6416 7956
1103 2624 3683 5346 6499 8294
1166 2634 3769 5433 6543 8422
1184 2642 3782 5441 6612 8499
1259 3035 3925 5570 6675 8638

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 156857
2nd Prize Rs.7000/- 17209
3rd Prize Rs.3500/-
18166 21419 42105 55679 55943
59315 61057 77290 83697 97717
4th Prize Rs.200/-
0073 1295 2060 2572 3337 4590 6357
8670 9015 9135
5th Prize Rs.100/-
1495 2012 3220 4818 5405 5906 6524
8228 8442 9331
6th Prize Rs.50/-
0223 2118 3531 4652 5751 7365 9312
0234 2527 3590 4728 5823 7395 9327
0602 2539 3687 4798 5888 7550 9360
0752 2547 3688 4881 6100 7820 9484
0853 2595 3717 4967 6131 8032 9530
0898 2727 3732 4982 6404 8043 9686
1086 2768 4140 4995 6500 8073 9760
1324 2770 4149 5006 6570 8371 9763
1369 2788 4175 5029 6612 8387 9801
1571 2865 4192 5038 6769 8400 9868
1592 3007 4193 5076 6802 8406
1599 3024 4531 5147 6924 8455
1604 3118 4559 5195 6989 8532
1645 3206 4577 5232 7059 8727
1885 3304 4641 5379 7257 9251

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:06/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 755672
2nd Prize Rs.7000/- 12073
3rd Prize Rs.3500/-
04603 14194 17853 18646 43765
49008 58391 60517 84840 89159
4th Prize Rs.200/-
0667 1788 1896 4287 4865 5340 6150
6396 9007 9745
5th Prize Rs.100/-
1126 2299 2367 3967 6373 6401 7030
9096 9643 9900
6th Prize Rs.50/-
0052 1153 2849 4989 6519 7875 9191
0079 1378 2870 5634 6573 7890 9194
0116 1427 2938 5694 6664 8000 9269
0143 1610 3132 5748 6779 8010 9348
0170 1612 3180 5770 6812 8032 9463
0365 1647 3286 5858 6817 8057 9470
0427 1716 3365 5880 6949 8066 9664
0710 1875 3423 5908 7133 8462 9687
0866 1892 3479 5964 7213 8463 9732
0930 2052 3749 6063 7377 8472 9772
0958 2072 3826 6184 7464 8559
0964 2157 3896 6347 7466 8586
1008 2277 4593 6374 7671 8636
1014 2785 4900 6378 7776 8836
1106 2806 4931 6409 7849 9148

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 739493
2nd Prize Rs.7000/- 10960
3rd Prize Rs.3500/-
19721 20850 38186 41472 59499
71587 72586 89923 91630 94714
4th Prize Rs.200/-
0912 2958 3289 3305 4448 5544 6199
6645 7498 8168
5th Prize Rs.100/-
0208 2245 2799 3377 4593 5713 7454
9365 9801 9998
6th Prize Rs.50/-
0114 1743 3351 4942 6544 7952 8959
0155 1816 3376 4958 6783 8057 9246
0454 1844 3491 4971 6882 8104 9433
0613 2036 3564 4987 6888 8131 9449
0645 2163 3824 5419 6998 8154 9530
0792 2185 3933 5491 7021 8183 9592
0854 2240 3965 5545 7332 8190 9692
0894 2257 4026 5599 7352 8291 9710
0902 2495 4108 5956 7489 8515 9742
1026 2678 4290 6008 7561 8522 9934
1045 2770 4439 6059 7600 8528
1163 2894 4695 6068 7640 8592
1166 3203 4754 6073 7791 8669
1434 3266 4876 6204 7806 8788
1664 3286 4917 6297 7878 8866

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:06/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 576438
2nd Prize Rs.7000/- 39871
3rd Prize Rs.3500/-
06158 10425 21633 25133 36186
47250 54049 63701 67913 87760
4th Prize Rs.200/-
0784 3700 4099 4449 4511 4987 6169
6210 8750 8878
5th Prize Rs.100/-
0042 0585 0587 0589 2154 3668 4995
6406 7946 9762
6th Prize Rs.50/-
0036 1040 2493 4025 5079 7219 8582
0133 1170 2519 4066 5371 7400 8710
0161 1235 2823 4081 5424 7447 8994
0202 1265 2994 4107 5641 7487 9114
0271 1451 3092 4116 5901 7576 9469
0315 1574 3146 4128 5990 7625 9533
0466 1939 3263 4175 6045 7717 9699
0468 2017 3304 4272 6055 7752 9749
0566 2097 3364 4340 6515 7821 9817
0612 2168 3385 4394 6536 7905 9856
0655 2177 3406 4622 6649 8018
0689 2250 3609 4809 6692 8032
0746 2269 3738 4813 6719 8050
0941 2299 3863 4872 7035 8531
1011 2448 3895 4991 7158 8574

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 384976
2nd Prize Rs.7000/- 01155
3rd Prize Rs.3500/-
12912 15584 24012 24264 29688
41694 46006 50586 88401 90923
4th Prize Rs.200/-
0399 0670 1255 1839 2443 3391 3642
3761 7371 9380
5th Prize Rs.100/-
0266 0787 1481 4598 4743 5824 6202
7009 7161 8016
6th Prize Rs.50/-
0083 1356 3056 5028 6866 8595 9657
0102 1380 3113 5031 6916 8628 9691
0116 1447 3212 5218 6996 8693 9705
0139 1535 3225 5439 7097 8736 9721
0276 1689 3320 5449 7291 8765 9722
0371 1962 3513 5809 7421 8823 9730
0403 2164 3670 5957 7673 8826 9782
0427 2390 3844 6256 7745 8835 9887
0545 2487 4377 6319 7871 8915 9894
0580 2511 4394 6454 7973 8996 9940
0639 2586 4414 6730 8220 9078
0963 2685 4497 6776 8329 9139
0969 2825 4531 6809 8400 9507
1032 3009 4776 6832 8474 9562
1069 3013 4829 6860 8550 9577

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:06/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 618314
2nd Prize Rs.7000/- 20155
3rd Prize Rs.3500/-
07210 19179 22455 31023 41462
65466 81625 91049 92765 97262
4th Prize Rs.200/-
0417 1849 2503 2950 5195 5330 5531
5701 6966 8589
5th Prize Rs.100/-
0160 1507 2785 3690 3907 4956 9184
9252 9894 9905
6th Prize Rs.50/-
0012 2047 3041 4743 6013 7155 9465
0025 2103 3063 5030 6078 7160 9493
0202 2219 3361 5196 6109 7253 9498
0268 2241 3466 5338 6142 7452 9513
0299 2282 3575 5501 6281 7674 9603
0367 2293 3748 5510 6370 7794 9709
0415 2297 3927 5541 6417 8358 9767
0571 2318 4006 5568 6488 8549 9872
0722 2366 4092 5624 6685 8575 9930
0727 2476 4204 5638 6710 8857 9992
1374 2516 4216 5681 6759 9130
1564 2606 4370 5682 6812 9196
1768 2888 4562 5742 6878 9315
1865 2945 4606 5749 6949 9325
1896 3016 4646 5771 7035 9369

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 984183
2nd Prize Rs.7000/- 42586
3rd Prize Rs.3500/-
04011 09409 29202 32331 48470
59417 65811 68529 71232 86469
4th Prize Rs.200/-
0229 1057 3234 3481 3489 5539 7309
7538 8299 8694
5th Prize Rs.100/-
2669 2821 3433 4254 4612 5061 6981
9271 9663 9734
6th Prize Rs.50/-
0002 1148 2106 4208 5945 7133 9150
0014 1163 2300 4312 6016 7417 9239
0053 1165 2355 4415 6093 7456 9261
0059 1309 2605 4449 6496 7605 9327
0090 1318 2817 4472 6520 7722 9357
0129 1418 2819 4828 6562 7852 9509
0233 1446 3042 4848 6581 7869 9751
0334 1644 3105 5191 6590 8014 9792
0341 1675 3248 5392 6713 8368 9837
0417 1696 3260 5522 6736 8373 9963
0432 1707 3402 5549 6774 8392
0435 2012 3416 5728 6884 8409
0729 2046 3794 5741 6899 8834
0750 2067 4148 5759 6930 8903
1041 2090 4150 5899 6933 9051

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:06/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 229400
2nd Prize Rs.7000/- 62579
3rd Prize Rs.3500/-
00323 13044 23320 29794 48337
58331 61180 62581 69715 96504
4th Prize Rs.200/-
0615 1645 1673 2074 4500 5024 6422
6571 7717 7749
5th Prize Rs.100/-
0409 1698 4125 5683 5831 5977 6528
6730 6751 8021
6th Prize Rs.50/-
0051 1095 2489 4192 5593 7116 9027
0099 1379 2616 4343 5718 7303 9301
0235 1398 2645 4345 5803 7634 9364
0313 1436 2768 4530 6024 7747 9638
0516 1476 2832 4531 6042 7769 9721
0553 1622 2888 4712 6153 7910 9814
0556 1701 3005 4733 6158 8133 9862
0595 1827 3012 4778 6194 8173 9921
0644 1858 3166 4782 6202 8203 9962
0687 2117 3475 4802 6287 8230 9974
0864 2134 3488 4977 6388 8439
0882 2223 3555 5072 6502 8714
1007 2333 3665 5121 6535 8807
1065 2458 3945 5171 6792 8890
1084 2478 3979 5462 6965 8938

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 738526
2nd Prize Rs.7000/- 54220
3rd Prize Rs.3500/-
02769 07876 09716 15300 19779
24392 29725 53816 55773 77925
4th Prize Rs.200/-
0121 1270 1576 2179 5399 6490 6691
7926 8998 9977
5th Prize Rs.100/-
0798 1121 1201 2022 4384 4888 6614
7002 7035 9972
6th Prize Rs.50/-
0216 1977 3160 5004 6111 7334 8480
0233 1992 3301 5006 6199 7419 8516
0277 2233 3325 5078 6307 7442 8544
0413 2343 3428 5108 6457 7514 8942
0452 2507 3559 5279 6520 7548 9458
0461 2766 3566 5392 6615 7694 9694
0507 2813 3583 5467 6774 7698 9704
1084 2870 3646 5514 6855 7763 9765
1142 2879 3863 5520 6968 7849 9992
1143 2927 4362 5716 6982 7950 9998
1206 2996 4405 5732 7188 7977
1397 3076 4553 5768 7213 8087
1596 3084 4655 5821 7240 8201
1670 3104 4693 5851 7257 8433
1738 3111 4877 5920 7330 8463

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:06/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 153148
2nd Prize Rs.7000/- 53791
3rd Prize Rs.3500/-
18612 29716 31818 42437 53314
64237 64932 75102 86715 97548
4th Prize Rs.200/-
1536 2357 3098 4027 4819 6533 6891
7369 7592 9185
5th Prize Rs.100/-
1049 2013 4907 5093 5844 7889 8372
8836 9020 9373
6th Prize Rs.50/-
0178 1284 2618 3849 5319 7468 8952
0185 1330 2763 3882 5428 7622 8994
0316 1503 2974 3982 5480 7647 9049
0348 1609 3002 4038 5551 7742 9079
0527 1652 3070 4087 5632 7782 9415
0711 1673 3153 4323 5655 7832 9539
0867 1736 3188 4395 5746 8222 9683
0898 1784 3265 4630 5877 8231 9705
0980 1805 3307 4891 5962 8279 9707
1065 1876 3329 5064 6199 8315 9732
1123 1884 3519 5111 6240 8471
1140 1912 3530 5136 6307 8701
1182 1985 3642 5225 6784 8704
1199 2093 3682 5271 6958 8815
1260 2560 3803 5300 7357 8847

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 863333
2nd Prize Rs.7000/- 74987
3rd Prize Rs.3500/-
17397 28688 39695 41290 52506
63982 74199 74653 85359 96892
4th Prize Rs.200/-
2458 5212 5726 7452 7981 8343 8785
9432 9891 9948
5th Prize Rs.100/-
0272 1115 3019 3313 4001 6165 6449
6576 7638 8668
6th Prize Rs.50/-
0261 1496 2621 3903 5895 7758 8890
0278 1537 2683 4059 6104 7767 8952
0285 1603 2897 4230 6447 7823 8953
0432 1668 3015 4263 6509 7903 8978
0531 1716 3054 4284 6589 7976 9093
0569 1785 3073 4521 6648 8016 9210
0592 1848 3237 4539 6690 8110 9322
0845 1852 3326 4576 6750 8194 9439
0964 1993 3334 4705 6836 8198 9655
1040 2179 3348 4839 7089 8207 9745
1054 2193 3353 4933 7175 8328
1106 2266 3361 4945 7226 8437
1109 2356 3412 5286 7544 8637
1286 2372 3675 5373 7660 8669
1447 2498 3706 5466 7744 8685

# కొత్త భవనంలోనే శీతాకాల పార్లమెంటు!

జరిగే పార్లమెంటు శీతాకాలసమావేశాలను కొత్తభవనంలోనే నిర్వహించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణపనుల్లో సుమారు నాలుగువేలమంది 24 గంటలూ పనిచేస్తున్నారని ప్రతివారం తాను అక్కడకువెళ్లి పరిశీలనచేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టను నవంబరునెలాఖరునాటికి పూర్తిచేసే లక్ష్యంతో ఉన్నామని అయితే అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంటుందన్నారు. నవంబరు డిసెంబరుమాసాల్లోనే పార్లమెంటు శీతాకాలసమావేశాలు నిర్వహిస్తామని, కొత్తభవనం పూర్తయితే అందులోనే శీతాకాల సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కొత్తభవనం త్రిముఖ కోణంలో ఉంటుందని, కొత్త భవనంపై జాతీయ చిహ్నం కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కొత్తభవనంలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ ఉందని, మూడు కిలోమీటర్ల రాజ్‌పథ్‌మార్గంకూడా ఆధునీకరించినట్లు తెలిపారు. రాష్ట్రపతిభవన్‌నుంచి ఇండియాగేట్, ప్రధాని కొత్తనివాసం వరకూ ఆధునీకరణపూర్తి అయినట్లు తెలిపారు. ఇపుడు ఉపరాష్ట్రపతికిసైతం కొత్త కాంప్లెక్స్ ఉంటుందన్నారు. టాటాప్రాజెక్టులు ఈభవననిర్మాణప్రాజెక్టును చేపట్టాయి.


ఆదివారం సంగారెడ్డిలో సాగిన జోడోయాత్రలో రాహుల్‌తో మందకృష్ణ మాదిగ

# ఉద్యోగాలు లేవు.. ఉపాధి లేదు

వంటి నిర్ణయాలతో దేశాన్ని భ్రష్టుపట్టిస్తుందన్నారు. మోడి అంబానీ అధానీల వంటి బడా పరిశ్రమిక వేత్తలకే మేలు చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఏకైక పార్టీలు తెరాస, బిజేపీలు అన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు వంద రోజుల ఉపాధిహామీ పథకం, విద్య, వైద్య, ఆరోగ్యం, 108, 104 లాంటి పథకాలు తెచ్చి ప్రజలకు మేలు చేశామని అన్నారు. గతంలో మెదక్ ప్రాంతం నుంచి ఇందిరాగాంధీ గారు గెలిచి భారత ప్రధానిగా నిలిచిన ఘనత తమదే అన్నారు. తెలంగాణలో పెద్ద పెద్ద కంపెనీలు ప్రైవేట్ పరం చేస్తూ ఉద్యోగాల జీవితాలతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బి.హెచ్ఈఎల్, అల్వీన్, మహేంద్ర,హెచ్ఎఎల్ తదితర పెద్ద కంపెనీలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొట్టమొదటగా నిరుద్యోగుల కొరకు ఉద్యోగాలు భారీ సంఖ్యలో భర్తీ చేస్తామన్నారు. సాయంత్రం నాలుగుగంటల నుంచి కమలాపూర్ నుంచి పాదయాత్రను ప్రారంభించి నిజాంపేట మీదుగా సాయంత్రానికి మహదేవుల్లికి చేరుకుంది. కాగా రాహుల్ గాంధీ పాదయాత్రకు భారీ సంఖ్యలో పలుగ్రామల నుంచిజనంతరలిరావడంతో ప్రధాన రహదారి పూర్తిగా ప్రజలతో నిండిపోయింది. నారాయణఖేడ్ నియోజవర్గంనుంచి భారీసంఖ్యలో ఆయాగ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాదాపుగా భారీవాహనాల్లో భజభజంత్రీలతో వచ్చి భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన నాయకులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, షబ్బీర్ అలీ, సుబ్బిరామిరెడ్డి, బట్టి విక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్‌శెట్కార్, కాంగ్రెస్‌నాయకులు సంజీవరెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి,పి.సుధాకర్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తరలి వచ్చి భారత్ జోడ్ యాత్రలో పాల్గొన్నారు. నిజాంపేట మీదుగా భారత్ జోడ్ యాత్ర కల్హేర్ మండలం మహదేవ్‌పల్లికి రాత్రికి చేరుకుంది.

**సుబ్బరామిరెడ్డికి మాస్క్ తొడిగిన రాహుల్ గాంధీ**

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఘనంగా సాగుతోంది. ఆయన యాత్ర తెలంగాణలో సాగుతుండగా ఆదివారం నాటికి 60వ రోజుకు చేరుకుంది. రాహుల్ గాంధీ యాత్ర ఎమ్మెల్యే జగ్గారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డిలో సాగింది. ఈ సమయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ టి.సుబ్బరామిరెడ్డి, రాహుల్‌ను కలిశారు. భారత్ జోడో యాత్రకు మద్దతును పలికారు. రాహుల్‌తో కలిసి నడుస్తూ రాజకీయ పరిస్థితులపై ముచ్చటించారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డికి మాస్క్‌ను రాహుల్‌గాంధీ స్వయంగా తొడగటం విశేషం. సంతోషం వ్యక్తం చేసిన సుబ్బరామిరెడ్డి, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.


మునుగుడులో కాంగ్రెస్ పరాజయంతో హైదరాబాద్‌లో బోసిపోయిన ఆ పార్టీ కార్యాలయం

# కార్యాలయాలు

బయటకొచ్చారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చౌటుప్పల్ మండల పరిధిలోని ఓట్ల లెక్కింపు వరకు కూడా కౌంటింగ్ కేంద్రంలోనే ఉన్నారు. చౌటుప్పల్‌లో తాను ఆశించినంత మెజారిటీ రాకపోవడంతో... తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. తక్షణమే కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చి కూర్చున్నారు.

# హిమాచల్‌లో కాంగ్రెస్ కోట బద్దలు కొడతాం

**-కేంద్ర హోంమంత్రి అమిత్‌షా**

**నగ్రోటా, నవంబరు 6:** హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎగువ, దిగువ ప్రాంతాల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారం అన్నారు. ఈ నెల 12న రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న సంగతి విదితమే. కంగ్రా జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు. ఆ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను విమర్శించారు. పర్వత సానువులతో కూడిన హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాన్ని ఎగువ, దిగువ ప్రాంతాలుగా విభజించారు.

అయితే రాష్ట్రంలోని ఎగువ ప్రాంతంలో మండి, కుల్లు, షిమ్లా, సోలన్, కిన్ననూర్, లాహౌల్-స్పిటి, సిర్‌మావుర్, చంబా జిల్లాలు ఉండగా, దిగువ ప్రాంతంలో చంబా, ఉనా, కంగ్రా బిలాస్‌పూర్, హమీర్‌పూర్ జిల్లాలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఎగువ ప్రాంతంలోని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపికి బలమైన ప్రత్యర్థిగా ఉన్నది. ఈ రాష్ట్రంలోని రాజకీయ నాయకులు, వారి మద్ద తుదారులు సాంప్రదాయబద్ధమైన హిమాచలీ టోపీ ధరిస్తారు. అయితే అధికార బిజెపి నాయకులు ఎర్ర టోపీలను ధరిస్తుండగా, కాంగ్రెస్ నాయకులు, వారి మద్దతుదారులు ఆకుపచ్చ టోపీలను ధరిస్తుంటారు. ఈసారి రెండు రంగులు ఎరువు, ఆకుపచ్చ టోపీలన్నీ బిజెపి వశమవుతాయని, కాంగ్రెస్‌కు పరాజయం తప్పదని, వారి కోటను బద్దలు కొడతామని అమిత్‌షా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన హయాంలో అవినీతికి పాల్పడిందని హోంమంత్రి అమిత్‌షా అరోపించారు. కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిందని, అయితే ఆ పార్టీ జనానికి చేసిన మేలు కన్నా పెద్దపెద్ద కుంభకోణాల్లో చిక్కుకున్నదని ఆయన అన్నారు. మళ్లీ ఇప్పుడు తాజా ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లను ఫూల్ చేసేందుకు మళ్లీ ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ గుప్పిస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు.

# కారు స్పీడుకి వాడిన కమలం



విజయం సాధించిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- 10,309 ఓట్ల మెజార్టీతో కూసుకుంట్ల బంపర్ విక్టరీ
- సిట్టింగ్ సీటు, డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్
- నియోజకవర్గవ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు
- టిఆర్ఎస్‌కు దీటుగా పోటీనిచ్చిన బిజెపి

**మునుగోడు, నవంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో ఉత్కంఠ రేపిన మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి రాజీనామాతో వచ్చిన ఈ ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార టిఆర్ఎస్ పార్టీ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని రంగంలోకి దింపితే బిజెపి నుండి రాజగోపాల్‌రెడ్డి బరిలోకి దిగారు. మరోవైపు సిట్టింగ్ స్థానమైన కాంగ్రెస్ నుండి పాల్వాయి స్రవంతిరెడ్డి పోటీకి నిలిచింది. మూడు పార్టీల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అన్ని సర్వేలు వెల్లడించాయి. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలను నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావిలోని ఎఫ్‌సిఐ గోదాములో ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన కౌ ంటింగ్ సెంటర్‌లోని ఈవిఎంలను ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో మూడంచెల భద్రత ఏర్పాటు చేసి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించారు. మొతత ం 298 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓట్లను 15 రౌండ్‌లలో లెక్కించారు. తెలంగాణ వ్యాప్తంగా పొలిటికల్ హీట్ పెంచిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ సత్తా చాటింది. మొత్తం 15 రౌండ్‌లలో 2, 3వ రౌండ్‌లలో మినహా ఏ రౌండ్‌లోనూ బిజెపి ఆధిక్యం కనబర్చలేదు. 3వ రౌండ్ తరువాత ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం కనబర్చిన టిఆర్ఎస్ 15 రౌండ్‌లు ముగిసే సరికి 10,309 ఓట్ల స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. మొత్తం 686 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాగా టిఆర్ఎస్ 228, బిజెపి 224, బిఎస్పీ 10, ఇతరులు 88 ఓట్లు సాధించారు. పోస్టల్ బ్యాలెట్‌లో టిఆర్ఎస్‌కు నాలుగు ఓట్ల ఆధిక్యం లభించింది. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి మునుగోడు సిట్టింగ్ స్థానం కాగా కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ గల్లంతైంది. మునుగోడు గెలుపుతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. ముందుగా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, నేడు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ వరుసగా గెలుపొందింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాను క్వీన్‌స్వీప్ చేసిన పార్టీగా కాంగ్రెస్ తరువాత టిఆర్ఎస్ నిలిచింది. మునుగోడులో సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ మూడవ స్థానానికి పడిపోయింది. ఈ ఉప ఎన్నికల్లో 2,41,805 ఓట్లకు గాను 2,25,192 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకుని 93.41 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌లో 59433 ఓట్లకు గాను 55678 ఓట్లు, సంస్థాన్ నారాయణపురంలో 36430 ఓట్లకు గాను 34157, మునుగోడులో 35780 ఓట్లకు గాను 33455 ఓట్లు, చండూరులో 33509 ఓట్లకు గాను 31333 ఓట్లు, గట్టుప్పల్‌లో 14252 ఓట్ ్లకు గాను 13452 ఓట్లు, మర్రిగూడలో 28309 ఓట్లకు గాను 25877 ఓట్లు, నాంపల్లిలో 33819 ఓట్లకు గాను 31240 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ప్రక్రియలో భాగంగా భాగంగా చౌటుప్పల్ మండలానికి మొదటి నాలుగు రౌండ్లు, సంస్థాన్ నారాయణపురం మండలానికి 4-6 రౌండ్లు, మునుగోడు 6-8, చండూరు మండలానికి 8-10, గట్టుప్పల్ మండలానికి 10-11, మర్రిగూడ 11-13, నాంపల్లి మండలానికి 13-15 రౌండ్లలో ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా లెక్కించారు. మునుగోడులో ఏడు మండలాలు ఉండగా 298 బూత్‌లు ఉన్నాయి. చౌటుప్పల్‌లో 68, నారాయణపురంలో 54, మునుగోడులో 44, చండూరులో 40, మర్రిగూడలో 33, నాంపల్లిలో 43, గట్టుప్పల్‌లో 16 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.

### టిఆర్ఎస్ దూకుడు

మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ దూకుడు కొసాగింది. మెల్లి మెల్లిగా తన మెజార్టీని పెంచుకుంటూ పోయింది. 11వ రౌండ్ ముగిసే సరికి టిఆర్ఎస్ ఆధిక్యత 5వేలు దాటింది. ఓట్ ్ల లెక్కింపు ప్రారంభమైన తరువాత పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మొదలుకుని ఆధిక్యతను కనబర్చింది. మొదటి రౌండ్‌లో టిఆర్ఎస్ వెయ్యికు పైగా ఓట్ల ఆధిక్యతను కనబర్చింది. ఆ తరువాత 2, 3 రౌండ్‌లలో బిజెపి ఆధిక్యత సాధించడంతో సీన్ మారిపోతుందేమోనని చాలా మంది భావించారు. తరువాత 4వ రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు టిఆర్ఎస్ ఆధిక్యత కొనసాగుతూ వచ్చింది. క్రమక్రమంగా ఆధిక ్యతను పెంచుకుంటూ చివరకు టిఆర్ఎస్ 11666 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది.

### డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్

మునుగోడు ఉప ఎని ్నకల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ కోల్పోయింది. పార్టీ తరపున పాల్వాయి స్రవంతి బరిలోకి దిగగా ఆమె ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. కాంగ్రెస్ పార్టీకి మునుగోడు సిట్టింగ్ స్థానం కావడం గమనార్హం.

### అధర్మం గెలిచింది: రాజగోపాల్‌రెడ్డి

ఉప ఎన్నికల్లో అధర్మం గెలిచిందని బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చరిత్రలో లేని ఈ ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేశారన్నారు. నియోజకవర్గంలో మద్యం ఏరులై పారిందని ఆక్షేపించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నవంబర్ 3 వరకు మునుగోడులోనే ఉన్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం నాదేనని ఆయన అన్నారు.

### కౌంటింగ్ పారదర్శకంగా జరుగుతుంది: సీఈవో

పోటీలో అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందునే కౌంటింగ్ ప్రక్రియ ఆలస్యం అవుతోందని సీఈవో వికాస్‌రాజ్ అన్నారు. ఫలితాల ఆలస్యంపై స్పందించిన ఆయన కౌంటింగ్ పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థుల ఏజెంట్లు ఉన్నారన్నారు. ఆర్వో సంతకం చేశాకే ఫలితాలు విడుదల చేస్తున్నామన్నారు.

### కౌంటింగ్ ఆలస్యంపై టిఆర్ఎస్ ఆగ్రహం

కౌంటింగ్ ఆలస్యంపై టిఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. రౌండ్ల వారీ ఫలితాల వెల్లడిలో జాప్యంపై మంత్రి జగదీష్‌రెడ్డి సీఈవోపై ఫైర్ అయ్యారు. అధికారులు గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు ఫలితాలను మీడియాకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### సీఈవోకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోన్

ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫోన్ చేశారు. రౌండ్ల వారీగా మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కౌంటింగ్ స్టేషన్ వద్ద జర్నలిస్టుల ధర్నా

మునుగోడు ఉప ఎన్నికల కౌంటింగ్ కేంద్రం ముందు జర్నలిస్టులు ధర్నాకు దిగారు. నాలుగు రౌండ్ల ఫలితాలు వెల్లడించిన ఎన్నికల అధికారులు 5వ రౌండ్ నుండి ఫలితాలు ప్రకటించకపోవడంపై ఆందోళన చేశారు. మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని నిరసనకు దిగారు.

### కౌంటింగ్ సెంటర్ నుండి వెళ్లిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి

చౌటుప్పల్ మండలంలో ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తరువాత నారాయణపురం మండలంలో ఓట్ల లెక్కింపు మొదలైంది. అనుకున్నట్లుగానే చౌటుప్పల్‌లో బిజెపి అభ్యర్థి ఆధిక్యం సాధించారు. తొలి రౌండ్‌లో టిఆర్ఎస్, రెండు, మూడు, నాలుగు రౌండ్‌లలో బిజెపి ఆధిక్యం సాధించింది. నాలుగో రౌండ్‌లో చపాతి రోలర్ గుర్తుకు 104 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డి కౌంటింగ్ సెంటర్ నుండి వెళ్లిపోయారు.

### మంత్రులు ఇన్‌చార్జిలుగా ఉన్న గ్రామాల్లో బిజెపి లీడ్

మంత్రి మల్లారెడ్డి ఇంచార్జిగా ఉన్న ఆరెగూడెం, రెడ్డిబావి గ్రామాల్లో బిజెపి అభ్యర్థి లీడ్ఖ సాధించారు. మరో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంచార్జిగా వ్యవహరించిన లింగోజిగూడలోనూ బిజెపి అధిక్యం సాధించింది.



ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తున్న నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినయ్‌కృష్ణారెడ్డి

### సిఎం కెసిఆర్ ఇన్‌చార్జిగా ఉన్న గ్రామాల్లో టిఆర్ఎస్ ఆధిక్యం

సిఎం కెసిఆర్ ఇంచార్జిగా ఉన్న లెంకలపల్లి, సరంపేట గ్రామాల్లో టిఆర్ఎస్‌కు 700 ఓట్ల మెజార్టీ లభించింది. ముఖ్యమంత్రి తరపున అక్కడ ప్రచార కార్యక్రమాలను ఎమ్మెల్సీ పోచంపల్లి నిర్వహించారు.

### రాబోయే రోజుల్లో మా పోరాటం కొనసాగుతుంది: రాజగోపాల్‌రెడ్డి

రాబోయే రోజుల్లో మా పోరాటం కొనసాగుతుంది. ప్రలోభాలతో గెలిచారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారు. కమ్యూనిస్టులు కెసిఆర్‌కు అమ్ముడుపోయారు అంటూ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

### బిజెపి లీడ్

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అత్తగారి గ్రామం పలివెల గ్రామంలో 400 ఓట్లకు పైగా బిజెపి లీడ్ సాధించారు. టిఆర్ఎస్ పార్టీ నుండి ఇదే గ్రామానికి ఇంచార్జిగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యవహరించారు.

### మంత్రులు ఇంచార్జిలుగా ఉన్నచోట కారు స్పీడ్‌కు బ్రేకులు

తొలి రౌండ్‌లో లీడ్ దక్కించుకున్న టిఆర్ఎస్ ఆ తరువాత వెనుకబడింది. రెండో రౌండ్ నుండి ఐదవ రౌండ్ వరకు బిజెపి ఆధిక్యం దక్కించుకుంది. అయితే మంత్రులు ఇంచార్జిలుగా వ్యవహరించిన మండలాల్లో బిజెపికి లీడ్ రావడం ఆశ్చర్యానికి గురి చేసింది. మంత్రి మల్లారెడ్డి ఇంచార్జిగా ఉన్న ఆరెగూడెం, కాటరేవు, రెడ్డిబావి గ్రామంలో బిజెపి ఆధిక్యంలోకి వచ్చింది. మరోవైపు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంచార్జిగా ఉన్న లింగోజిగూడెంలోనూ బిజెపినే ఆధిక్యంలోకి వచ్చింది. మరో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఇంచార్జిగా ఉన్న దేవులమ్మ నాగారంలో బిజెపి లీడ్ సాధించింది.

### మూడంచెల భద్రత, సిసి కెమెరాల పర్యవేక్షణ: కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

కౌంటింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడంచెల భద్రతను మోహరించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిఆర్‌పిఎఫ్ బలగాలతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో 24 గంటల పాటు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## దేశ రాజకీయాల్లో కెసిఆర్ వంటి నాయకుడు అత్యవసరం

### ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తాం: మంత్రి జగదీశ్‌రెడ్డి

**మునుగోడు, నవంబరు 6, ప్రభాతవార్త :** మునుగోడు ప్రజల రుణం తీర్చుకోవడానికి నా బాధ్యతగా పనిచేసి ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, బిజెపి పతనానికి మునుగోడే నాంది అయిందని, దేశ రాజకీయాల్లో కెసిఆర్ లాంటి నాయకుడు అవసరమని విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని ఆర్జాలబావి ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల విడుదల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రజలు కెసిఆర్‌పై పూర్తి విశ్వాసంతో ఉన్నారనడానికి మునుగోడు ఫలితమే నిదర్శనమన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని, మునుగోడు ప్రజల రుణం తీర్చుకోవడానికి భాద్యతగా పనిచేస్తానని, బిఆర్ఎస్‌ను ప్రజలంతా ఆమోదిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ విజయంలో కీలక పాత్ర వహించిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు, వామపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా టిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. మునుగోడులో బిజెపి క్షుద్ర రాజకీయాలను ప్రజలు బండకేసి కొట్టారన్నారు. బిజెపికి తెలంగాణలో స్థానం లేదన్నారు. మునుగోడు ఫలితం దేశ భవిష్యత్‌ను తెలిపిందని, బిజెపి లాంటి దుర్మార్గమైన పార్టీని తరిమివేయాలన్నారు. అంతిమంగా ఆత్మగౌరవం గెలిచిందని, డబ్బు అహంకారంతో విర్రవీగిన రాజగోపాల్‌రెడ్డిని ఇంటికి పంపిన మునుగోడు ప్రజల చైతన్యం గొప్పదన్నారు.

## మునుగోడు ప్రజల రుణం తీర్చుకుంటా

### రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

**మునుగోడు, నవంబరు 6, ప్రభాతవార్త :** నన్ను ఆదరించి నా విజయానికి తమ తీర్పును అందించిన మునుగోడు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని, మునుగోడును అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలు విడుదలైన అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అవకాశం కల్పించినందుకు నిరంతరం సేవకుడిగా ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మునుగోడులో ఆగిపోయిన అభివృద్దిని ముందుకు తీసుకుపోతానన్నారు.

ఈ విజయానికి సహకరించిన ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్, జగదీష్‌రెడ్డి నా గెలుపుకు సహకరించిన వామపక్షాలకు సంపూర్ణ సహకారం అందించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మునుగోడు నియోజకవర్గానికి ఎన్నికల ఇంచార్ ్జగా వచ్చిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర నాయకులకు ముఖ్య నేతలకు, కార్యకర్తలకు మండల, జిల్లా స్థాయి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమిటి?

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలను ప్రజలు నమ్మడం లేదు. దిక్కులేని, దయనీయ స్థితికి చేరింది. ఓటు బ్యాంకు కాపాడుకోవడంతో పాటు నియోజకవర్గాలలో కింది స్థాయి కేడర్‌లో ఉత్సాహం నింపేది ఎవరు? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఏ ఉప ఎన్నిక జరిగినా ఓటమి పాలవుతున్నది. కనీసం పోటీ చేసిన అభ్యర్థులు డిపాజిట్ కూడా దక్కించుకోలేని స్థితికి చేరింది. రాష్ట్రంలో, కేంద్రంలో సంవత్సరాల తరబడి పాలించిన కాంగ్రెస్ డిపాజిట్‌కూడా దక్కకపోవడంతో ప్రతిసారి నవ్వుల పాలవుతున్నది. ప్రస్తుత పరిస్థితులలో సంవత్సరాల తరబడి ఉన్న ఓటు బ్యాంకు కాపాడుకుని, కిందిస్థాయిలో ఉన్న కేడర్ ఎలాంటి భరోసా ఇస్తున్నారో తెలియడం లేదు.

**ప్రతి ఎన్నికల్లోనూ ఓటమి**

**కనీసం డిపాజిట్ సైతం తెచ్చుకోలేని దుస్థితి**

**భవిష్యత్తు కేడర్ భరోసా ఇచ్చేనా?**

అంతర్గత కలహాలు, నేతల మధ్య మనస్పర్ధలు, చీలికలు, నువ్వెంత అంటే నువ్వెంత అంటున్న గొడవలతో పార్టీలోని నేతలు రోడ్డె ్కక్కుతున్నారు. గతంలో కీలక బాధ్యతలు వ్యవహరించిన ఎంపిలు, మంత్రు లు తమకెందుకు అన్నట్లుగా మారారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ మనుగడ పరిస్థితిపై అనుమానాలు కలుగుతున్నాయి. గత కొంత కాలంగా ఏ ఉపఎన్నిక జరిగినా ఓడిపోవడం, కనీసం డిపాజిట్ కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా మునుగోడులో కూడా అదే పరిస్థితి నెలకొంది. మునుగోడు స్థానం సిట్టింగ్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించింది. అయితే తాజాగా జరిగిన ఉప ఎన్నికలలో డిపాజిట్ కూడా దక్కలేదు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు ముఖ్య నేతలందరూ ప్రచారం చేసినా ఫలితం మాత్రం శూన్యం. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం ఓటుబ్యాంకును కాపాడుకోవడం లేదు. మునుగోడు ఉప ఎన్నికలో ఏ ఒక్క రౌండ్‌లో కూడా ఆధిక్యం దిశగా గానీ, కనీసం సమీపంలోగానీ కాంగ్రెస్ పార్టీ కనిపించలేదు. 15 రౌండ్ల ఫలితాలలో దారుణంగా కనిపించాయి. 15వ రౌండ్ ఫలితాలలో 238 ఓట్లు రాగా, ఐదవ రౌండ్‌లో మాత్రం 2670 ఓట్లు దక్కాయి. మిగిలిన చోట్ల 1300,900,1700 సరాసరిగా ఓట్లు వచ్చాయి. గతంలో జరిగిన అన్ని ఉప ఎన్నికలలో డిపాజిట్ దక్కని పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పుంజుకునే పరిస్థితులపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్ని సార్లు ఓటమి పాలైనా గుణపాఠం నేర్చుకుని, కలిసి కట్టుగా ముందుకు సాగకపోవడం, ఆధిపత్యపోరు అన్ని కలిసి కాంగ్రెస్ ఓట మికి కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేడర్ భరోసా ఇచ్చి, ఓటు కాపాడుకుంటూ ముందుకు సాగకపోతే మనుగడ కష్టమే.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

## కమ్యూనిస్టుల మద్దతుతోనే మునుగోడులో టిఆర్ఎస్ విజయం: కూనంనేని

**మునుగోడు, నవంబరు 6, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి ఓటమి ఒక్క రాజగోపాల్‌రెడ్డికే కాదు, నరేంద్ర మోదీకి చెంపపెట్టు లాంటి తీర్పు అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. హైద్రాబాద్‌లోని మగ్ధూంభవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే డబ్బులు ఉన్నాయి, భాజపా అండ ఉన్నందున గెలవొచ్చు అని భావించారన్నారు. ఇవాళ నైతిక విజయమని రాజగోపాల్‌రెడ్డి అంటున్నారని, మునుగోడులో బిజెపి ఓటమి, టిఆర్ఎస్ గెలుపు ప్రజాస్వామ్యానికి లభించిన విజయ ంగా మేము భావిస్తున్నామన్నారు. మునుగోడు ఫలితం బిజెపి వ్యతిరేక శక్తులన్నింటిని ఒకతాటిపైకి తీసుకురావడానికి దోహద పడుతుందని భావిస్తున్నామన్నారు. బిజెపిని ఓడించే శక్తితో కలిసి పనిచేసేందుకు వామపక్షాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిజెపిని తెలంగాణలో అడుగు పెట్టనివ్వకుండా చేస్తామన్నారు. కమ్యూనిస్టుల మద్దతుతోనే మునుగోడులో టిఆర్ఎస్ గెలిచిందన్నారు. బిజెపిని ఓడించేందుకు అందరం కలవాల్సి న అవసరం ఉందన్నారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 36 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,582 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4443 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,69,446మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,024మంది కోలుకోగా (99.46శాతం) ఆదివారం 66 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 447కు చేరింది.

ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 26 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## రాహుల్ ఉండగానే దారుణ ఓటమి

### నేతలు ఏం సమాధానం ఇస్తారో?

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** మునుగోడు ఉపఎన్నిక కాంగ్రెస్ ప్రతిష్టను మరింత దిగజార్చింది. కనీసం డిపాజిట్ కూడా రాకపోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల్లో ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు రాష్ట్రలో భారత్ జోడో యాత్ర సాగుతుంది. రాహుల్ గాంధీ రాష్ట్రంలోనే యాత్ర చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలు కాంగ్రెస్ నేతల మధ్య మరోసారి చిచ్చుపెట్టించే అవకాశం కనిపిస్తుంది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేసే అవకాశాలు కనిపిస్తు న్నాయి. ఉపఎన్నిక పోరులో నిండుగా మునిగి పోయింది. మరోవైపు ఈ ఉపఎన్నికలలో అభ్యర్థికి ఆశించిన సహకారం అందకపోవడం, మరోవైపు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రచారం చేయలేదు. మరోవైపు డబ్బు,మద్యం కీలక పాత్ర పోషించింది. అన్ని కలిసి ఓటమి పాలైంది. ఇదంతా ఒకవైపు అయితే రాహుల్ రాష్ట్రంలో ఉండగానే ఈ పరిస్థితులు ఎదురవడం కాంగ్రెస్ నేతలకు మింగుడుపడటంలేదు. మరోవైపు సోమవారం భారత్ జోడో యాత్ర సైతం రాష్ట్రం లో ముగియడంతో రాహుల్‌గాంధీకి నేతలు సమాధానం చెప్తారో, రాహుల్‌గాంధీ నేతలకు ఏం దిశానిర్ధేశనం చేస్తారో వేచిచూడాల్సి ందే.

## రాంపూర్‌లో జోరుగా రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర




అల్లాదుర్గం మండలం రాంపూర్‌లో గ్రామ నూతన 161వ జాతీయ రహదారిపై పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ

**అల్లాదుర్గం, నవంబరు 6, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామం నుండి మొదలైన జోడో యాత్ర రాంపూర్ గ్రామం నుండి ఆదివారం నాడు ఉదయం రాహుల్ గాంధీ జోడో యాత్ర జోరుగా ప్రారంభించారు. రాహుల్ గాంధీ శనివారం నాడు జోడో యాత్ర విరామం అనంతరం రాత్రి అల్లాదుర్గం మండలం గడిపెద్దపూర్‌లో బస చేశారు. ఆదివారం 6 గంటలకు ప్రారంభమైన జోడో యాత్రలో రాహుల్ గాంధీ తోపాటు దిగ్విజయ్‌సింగ్, జైరాం రమేష్, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మదన్ మోహన్ రావులు పాదయాత్రలో పాల్గొన్నారు. జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీని చూసేందుకు ప్రజలు అనేక జిల్లాల నుండి, చుట్టపక్కల ప్రాంతాలనుండి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. రాహుల్ గాంధీ జోడో యాత్రకు సామాన్య ప్రజానీకం సైతం మద్దతుగా రాహుల్ గాంధీ తోపాటు కాలుకాలు కలపి పాదయాత్రలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ మీద ఉన్న మమకారాన్ని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వెరైటి చిరు కానుకలను ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జోడో యాత్రలో భారీగా పాల్గొన్న ప్రజానీకంతో ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. జాతీయరహదారి 161 రోడ్డుపై ఇరువైపుల నాయకులు ఏర్పాటు చేసిన భారీ ప్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాదయాత్రలో చెరుకు రైతుసంఘాల నాయకులు రాహుల్ గాంధీని కలిసి తన సమస్యలను విన్నవించారు. అందోల్ నియోజకవర్గంలో నాలుగు రోజులు కొనసాగిన జోడో యాత్ర నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి కొలపల్లి గ్రామశివారులో వేలాదిగా ప్రలు వచ్చి రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. జోడో యాత్ర జాతీయరహదారిపై ఐదారు కిలోమీటర్ల మేర ఎక్కడ చూసిన వాహనాదారులు ఎక్కడికక్కడ తమ వాహనాలను ఆపి మరి యాత్రలో పాల్గొన్న భారీ జనవాహినిని చూసి ఆశ్చర్యంగ చూస్తూ ఉండిపోయారు.

### జోడో యాత్ర దిగ్విజయానికి ధన్యవాదాలు: మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహా

నాలుగురోజుల పాటు అందోల్ నియోజకవర్గంలో కొనసాగిన రాహుల్ గాంధీ జోడో యాత్ర విజయవతం చేసినందుకు యాత్రలో పాల్గొన్న నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా వయస్సుతో నిమ్మితం లేకుండా ప్రజలు పాల్గొని పాదయాత్రను దిగ్విజయంగా కొనసాగిందన్నారు.

## తిరుప్పావై ప్రవచనాల నిర్వహణకు అంగీకారపత్రాల ఆహ్వానం



**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది రానున్న డిసెంబర్ 17నుంచి జనవరి 14వతేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించేందుకు సమ ర్థులైన శ్రీవైష్ణవ సిద్దాంతం తెలిసిన విద్వాం సుల నుంచి అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015వ సంవత్సరం నుండి 2022 వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించిన విద్వాంసులు ఈ సంవత్సరంకూడా నిర్వహించేందుకు అంగీకార పత్రం తెలపాలని కోరింది. హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యా సాలు నిర్వహిస్తోంది. అర్హులైన వారు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోపు తమ దరఖాస్తులు, అంగీకారపత్రాలను "ప్రత్యేక అధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు,శ్వేత భవనం,టిటిడి తిరుపతి-517502" చిరునామాకు అంగీకార పత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకార పత్రాన్ని "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి" వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

వార్త


మూర్ఖుల పట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప, వాళ్లతో పోటీ పడకూడదు.

-మార్క్‌ట్వైన్

# మునుగోడుపై గులాబీ జెండా


కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌పార్టీతోపాటు కాంగ్రెస్ పార్టీకి కూడా అత్యంతప్రతిష్టాత్మకంగా నిలిచిన మునుగోడులో ఎట్టకేలకు టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకరరెడ్డి 10వేలపైచిలుకు ఆధిక్యంతో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై గెలిచి మునుగోడులో టిఆర్ఎస్‌జెండా ఎగురవేసారు. గతంలో జరిగిన దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల ఫలితాలు పునరావృతం కాకుండా టిఆర్ఎస్ అన్ని జాగ్రత్తలు తీసుకుంది. గులాబీదళపతి ఎన్నికల పూర్తి బాధ్యత ఆజిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డికే అప్పగించారు. నమ్మిన బంటుగా నిలిచిన మంత్రి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి తన ఎన్నికల ప్రణాళికను పార్టీ అధినేత కెసిఆర్ కనుసన్నల్లో అత్యంత పకడ్బందీగా అమలు చేయగలిగారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోను పార్టీ ఓటర్లు చీలిపోకుండా ఉండేందుకు అన్ని రకాల కట్టుదిట్టమైన యత్నాలుచేసింది. రాష్ట్ర కేబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలకు ఈ నియోజకవర్గం ఉపఎన్నిక ఒక సవాల్‌గానే నిలిచింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరడంద్వారా ఉప ఎన్నికకు నాందిపలికిన మునుగోడు కమ్యూనిస్టులకు ఒకప్పుడు మంచి అడ్డాగా ఉండేది. ఈ ఉప ఎన్నికలో కూడా టిఆర్ఎస్ కమ్యూనిస్టులను చేరదీయడంలో విజయం సాధించింది. సిపిఐ, సిపిఎం పార్టీల మద్దతును కూడగట్టి ఆ ఓటర్లను కూడా తమవైపునకు మలుచుకోవడం టిఆర్ఎస్‌కు కలిసొచ్చింది. భారతీయ జనతాపార్టీకి ఏకోసానా వామపక్ష పార్టీలు మద్దతిచ్చే ప్రసక్తి ఉండనే ఉండదు. ఈకోణంనుంచే ఆలోచించి టిఆర్ఎస్ అధినేత తన వ్యూహాలను అమలుచేసి విజయం సాధించారు. సహజంగానే ఉపఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు పనిచేస్తుందని నిపుణులు అంచనాలు వేస్తారు. బిజెపి అభ్యర్థికి పట్టు ఉన్న మండలాలనుంచి టిఆర్ఎస్ ముందుగా తన వ్యూహాలను అమలుచేసింది. ఓట్లలెక్కింపులో మూడురౌండ్లు మినహా ఇతర అన్ని రౌండ్లలోనూ టిఆర్ ఎస్ అభ్యర్థే ముందజంలో ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్లలో కూడా టిఆర్ఎస్ అభ్యర్థే ముందంజలో ఉన్నారు. సిట్టింగ్ సీటును కాపాడుకోవడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలం అయింది. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. నాయకులందరినీ ఐక్యంగా ఈ యుద్ధంలో సమాయత్తం చేయడంలో అధినాయకత్వం విఫలం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థికి ధరావతు కూడా దక్కలేదు. బిజెపి ఈఎన్నికల్లో రికార్డు స్థాయిలో 86వేలకుపైగా ఓట్లుసాధించి తెలంగాణలో టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తమపార్టీయేనన్న వాదనను ఉప ఎన్నికల ఫలితాలురుజువు చేస్తున్నాయని చెప్పవచ్చు.చివరి నిమిషం వరకూ అధికార పార్టీకి ఉత్కంఠను మాత్రం రేకెత్తించగలిగింది. అతికొద్ది మార్జిన్లతోనే ప్రతిరౌండ్‌లోనూ టిఆర్ఎస్ అభ్యర్థి పైచేయిగా నిలిచారు. ఈ ఎన్నికల్లో టిఆరెస్ గెలుపును మిత్రపక్షాలుగా నిలిచిన వామపక్షాలు ప్రజాస్వామ్యానికి లభించిన విజయంగా ప్రకటిస్తున్నాయి. ఈ విజయంతో బిజెపి వ్యతిరేక శక్తుల న్నింటినీ ఒకేవేదికపైకి తీసుకు వచ్చేందుకు వీలుకలిగిందని ఆనేతలు భావిస్తున్నారు. కులాలవారీగా ఓట్లను పరిగణన లోనికి తీసుకున్న అధికార టిఆర్ఎస్ ఆగ్రామాల్లో సమస్యలు, ప్రజలకు చేరని సంక్షేమంపై దృష్టిపెట్టింది. ఇప్పటివరకూ కోమటిరెడ్డిబ్రదర్స్‌కు పెట్టనికోటగా నిలిచిన మునుగోడును ఆమూలాగ్రం అభివృద్ధిచేస్తామని చెప్పడం ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ ఇచ్చే హామీగానే ఉన్నప్పటికీ కోమటిరెడ్డి బ్రదర్స్‌పై ఉన్న వ్యతిరేకత కొంత ఈ ఉపఎన్నికల్లో తీవ్ర ప్రభావంచూపించింది. పార్టీ మారినా తనకు ప్రజలు పట్టం కడతారన్న అతివిశ్వాసం కూడా కొంత బిజెపి అభ్యర్థిని దెబ్బతీసింది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 18వేల కోట్లరూపాయల కాంట్రాక్టులకు అమ్ముడుపోయారనే ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో విఫలమయ్యారు. దీనికితోడు మొన్న ఎమ్మెల్యేల కొనుగోళ్ల ఆరోపణల వ్యవహారం కూడా బిజెపిని కొంతమేరకు దెబ్బతీసిందనే చెప్పవచ్చు. భారీబహిరంగ సభలను ప్రకటించినా చివరినిమిషంలో రద్దుచేయడం కూడా కొంత నష్టంచేసింది.ప్రతి పోలింగ్ బూత్ వారీగా ఓటుబ్యాంకును పరిరక్షించుకోవడంలో బాధ్యులు గా ఉన్న మంత్రులు అప్రమత్తంగా వ్యవహరించారనే చెప్పాలి. టిఆర్ఎస్ అభ్యర్థికి మొత్తం 96,854 ఓట్లు పోలకాగా బిజెపి అభ్యర్థికి 86,545 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి ఈ ఉప ఎన్నికలో 23,887 ఓట్లు మాత్రమే దక్కాయి. దీనితో 10,309 ఓట్లతో అధికార పార్టీ అభ్యర్థి కూసుకుంట్లప్రభాకరరెడ్డి విజయం సాధించారు. ఉప ఎన్నికకు ముందు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి సమక్షంలో రాజగోపాల్‌రెడ్డి పార్టీలోచేరి మును గోడు అభ్యర్థిత్వంపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నోటిఫికేషన్ వెలువడినప్పటినుంచి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఇతర పార్టీ బాధ్యులు మొత్తం నియోజకవర్గంలో అహరహం శ్రమించినా అధికార పార్టీ అభ్యర్థి విజయాన్ని అడ్డుకోలేకపోయారు. అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అయితే తానొక్కడినే కౌరవసైన్యాన్ని తట్టుకుని నిలబడిగట్టిపోటీ ఇచ్చానని, ఉప ఎన్నికల పుణ్యమా అని ఫామ్‌హౌస్‌లోని ముఖ్యమంత్రిని మునుగోడు ప్రజల కాళ్లవద్దకు తీసుకువచ్చానని పేర్కొంటూ ఇదితనకు నైతిక విజయమేనని చెప్పారు. కమ్యూనిస్టుల ఓట్లే తన ప్రత్యర్థి గెలుపునకు దోహదంచేసాయని ఆయన తన పోటీని సమర్థించుకున్నారు. మొత్తంగాచూస్తే ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోయి అవమానకర పరాజయంపాలు కాగా భారతీయ జనతాపార్టీ ధీటుగా జవాబిచ్చి రాబోయే ఎన్నికల్లో తామే ప్రత్యర్థులమని చాటిచెప్పింది. గత ఎన్నికల్లో నష్టపోయిన అధికార టిఆర్ఎస్ ఈ ఉప ఎన్నికలో గెలుపుతో మళ్లీ తన అప్రతిహత హవాను నిలబెట్టుకున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకే ఒక సూత్రం ఉంది. ప్రపంచంలోని పనికి మాలిన వాళ్లంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి.



జొనథన్ స్విఫ్ట్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలంలేని విద్య, త్యాగంలేని ఆరాధన, మానవత లేని శాస్త్రవిజ్ఞానం, నియమనిష్టలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## హైకోర్టు మార్చే అవకాశం లేదు!

రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు మార్చాలన్న వాదనలో హేతుబద్ధత లేదు. ఆ వాదన కేవలం ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడానికే! అలవికాని, ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకివచ్చిన వాళ్ల హామీలు అమలుపరచడంలో వైఫల్యం చెంది, సమాధానం చెప్పలేక వివిధ ప్రాంతాల ప్రజల మధ్య తగవులు పెట్టేందుకు యత్నం తప్పితే మరొకటి కాదు. గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమ తాగునీటి, సాగునీటి అవసరాల కోసం పాలకులు చేసిన కృషి సున్నా. వ్యక్తిగత సమస్యలకు రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి పాలకుల దుర్నీతిని ప్రజలు గమనించాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలా?

జాతిపిత మహాత్మాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్, వైకాపా నాయకుడు మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను వెంటనే ఆ పదవినుంచి ప్రభుత్వం తొలగించి చర్యలు తీసుకోవాలి.శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహోన్నత మూర్తి అయిన గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన యావత్‌జాతికి బేషరతులుగా క్షమాపణ చెప్పాలి. జాతీయ ఎస్సీ కమిషన్ వెంటనే ఈ అంశంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలి.

-పద్మనాభుని మణిదీప్, గంపలగూడెం మండలం

## ముఖ్యమంత్రిది అసత్య ప్రచారం!

రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా గతంలో కంటే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెబుతున్న దాంట్లో వాస్తవంలేదు.ఆస్పత్రుల్లో దూది, దారాలు, సూదులు కూడా లేని పరిస్థితి ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆస్పత్రి డెవలప్‌మెంట్ సొసైటీనుంచి ప్రతి సంవత్సరం ఇచ్చే డబ్బులు ఇవ్వడం లేదు. గైనకాలజిస్టులు లేక ఆస్పత్రుల్లో క్యాంపులు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. అందువలన పేద గర్భిణీలకు కేంద్రం ఇచ్చే ఐదువేల రూపాయల సహాయం కూడా దక్కకుండా పోతుంది. ఆరోగ్యశ్రీ బకాయిలు లేవనడం కూడా నిజంకాదు. అధికారులు తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రిని తప్పుదారి పట్టిస్తున్నారు. సరైన తనిఖిలో లేకపోవడం, అధికారులు అవినీతికి పాల్పడడం వంటివి కూడా తప్పుడు సమాచారానికి కారణమవుతున్నాయి. మంత్రులు ఆస్పత్రుల తనిఖీకోసం పర్యవేక్షణాధికారాలను నియమించాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మేడిపండు చందం

రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలద్వారా రైతులకు అద్భుతమైన సేవలు అందుతున్నాయని, దేశ విదేశాల ప్రతినిధులు ఎంతగానో ప్రశంసిస్తున్నారంటూ రాష్ట్ర పాలకులు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే దినపత్రికల వారు నిత్యం ఆయా కేంద్రాల నిర్వాకాలను వెలుగులోకి తీసుకువస్తున్నా పాలకులు మాత్రం అదంతా దుష్ప్రచారం అంటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా విజిలెన్స్ తనిఖీల్లో పత్రికల్లో వచ్చిన వార్తల కంటే ఎక్కువ అవకతవకలు, అవినీతి, లోపాలు వెల్లడయ్యాయి. అసత్యాలు ప్రచారం చేస్తే ఆయా పత్రికలను ఎవరూ విశ్వసించరు. అలాగే పాలకులు లోపాలు సరిదిద్దుకోకుండా లేని గొప్పలు చెప్పుకుంటుంటే ప్రజలకు దూరం అవుతారు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## తిరోగమన విధానాల పర్యవసానం

దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాల అమ్మకం పెరుగుతుంటే మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కారణాలు విశ్లేషిస్తే రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తితగ్గిపోవడం, పెట్రోల్ ధరలు అత్యధికంగా ఉండటం,రోడ్ల దుస్థితితో వాహనాల వినియోగం, కొనుగోళ్లు తగ్గాయి. యువత ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లి ఇతర రాష్ట్రాలకు పోవడం మరో ముఖ్యకారణం. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అంతేకాకుండా పెరిగిన ధరలు ప్రజలపై భారం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిన పరిణామాలు ఒక్కొక్కటీ వెలుగు చూస్తున్నాయి. పాలకుల తిరోగమన విధానాలతో రాష్ట్రసర్వనాశనం అయింది. ఇలాంటి విధానాలు పునరావృతం కాకుండా చూడాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

## డ్యూయల్ డిగ్రీసరికాదు

ఒకే అకడమిక్‌లో రెండు కోర్సులు పూర్తి చేసే విధంగా భారత ప్రభుత్వం చట్టాన్నితీసుకొని రావడం విడ్డూరం. దీనికి యుజిసి ఆమోదం తెలపడం శోచనీయం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డ్యుయల్ డిగ్రీ ఆమోదం తెలపడం సరికాదు. ఒక అకడమిక్‌లో ఒక కోర్సు పూర్తి చేయడమే గగనం. అలాంటిది ఒకేసారి డ్యుయల్ డిగ్రీ అంటే సులువు కాదు. దీనివల్ల విద్యావ్యవస్థలో లొసుగులు ఏర్పడతాయి. డ్యుయల్ డిగ్రీల వల్ల ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరుగుతాయి. కావున యుజిసి భారత ప్రభుత్వం డ్యుయల్ డిగ్రీ విధానాన్ని ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గతి తప్పిన రాజకీయాలు

**పార్టీఫిరాయించిన సభ్యులపై చర్య తీసుకోవాలని ఆయా రాజకీయ పార్టీలు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారు. ఈ కారణంగానే పార్టీ మార్పిడికి నిరోధక చట్టం ఉన్నప్పటికీ స్పీకర్ల ప్రవర్తన నేపథ్యంలో అధికార పార్టీలు ప్రతిపక్షపార్టీ సభ్యులను డబ్బు, పదవుల పేరుతో ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పార్టీ మారితే తమ పదవులు ఊడిపోతాయనే భయం వుంటే ప్రజాప్రతినిధులు పార్టీ మారడానికే ఇతరత్రా అవినీతి, అక్రమాలకు పాల్పడటానికి కచ్చితంగా భయపడతారు. రాజకీయం అంటే అరాచకం, రాజకీయం అంటే వ్యాపారమని, రాజకీయం అంటే దౌర్జన్యం అని అర్థం చెబుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్పీకర్లు పార్టీలకు అతీతంగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తారని, పార్టీ మార్పిడులను నివారిస్తారని భావించడం అత్యాశ అవుతుందేమో!**

అన్నవరపు బ్రహ్మయ్య

రాజకీయం అంటే అరాచకమా? అధికారం కోసం ఎటువంటి ఎత్తుగడలైనా వేస్తారా? చరిత్రలో రాజ్యం కోసం తండ్రులను, తోడబుట్టినవారిని చంపిన ఫాసిస్టు సంస్కృతి నేటి ప్రజాస్వామ్యంలో కూడా కొనసాగుతుంటే మనం నాగరికులేమేనా? అని అనుమానం కలుగుతోంది. మహేష్‌బాబు ఒక సినిమాలో రాజకీయాలలో క్రియాశీలకంగా వున్న ఒక రాజకీయ నాయకుడు తనపై తానే కిరాయి హంతకునితో హత్యాయత్నం చేయించుకోవడం, ఆ తర్వాత ఆ సానుభూతితో అధికారంలోకి రావాలని ప్రయత్నించడం ఆ సినిమా చూసిన వారందరికీ గుర్తుండే ఉంటుంది. ప్రస్తుతం దేశంలో పలు రాజకీయ పార్టీల నేతలు ఆడుతున్న నాటకాలు చూస్తుంటే సినిమాలు చూసి రాజకీయవేత్తలు నేర్చుకొంటున్నారా? లేక రాజకీయవేత్తల తీరును గమనించి సినిమాలు తీస్తున్నారా? అర్థం కావడం లేదు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రసమితికి చెందిన నలుగురు శాసనసభ్యులను బిజెపిలో చేరేందుకు ఒక్కొక్కరికి 100 కోట్ల రూపాయలు ఇవ్వ చూపినట్టు వెలుగులోకి వచ్చిన ఎపిసోడ్ గమనిస్తే అంతా వింతగా అనిపిస్తుంది. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అధికారం కోసం ఎంతకు దిగజారడానికైనా సిద్ధమని అర్థమవుతుంది. అధికారం సంపాదించడం, సంపాదించిన అధికారం నిలుపుకోవడమే కాకుండా ప్రత్యర్థి నాయకుల వ్యక్తిత్వాన్ని అభాసుపాలు చేయడానికి ఎత్తులు వేయడం రాజకీయాలలో సర్వసాధారణమైనా, ఆ ఘటనలు మాత్రం అసహ్యం కలిగిస్తున్నాయి. గతంలోకి వెళ్లితే 1993వ సంవత్సరంలో పి.వి నరసింహారావు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో లోక్‌సభలో పివి నరసింహారావుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు తీర్మానం వీగిపోవడానికి జార్ఖండ్ ముక్తిమోర్చ (జెఎంఎం)కు చెందిన ముగ్గురు లోక్‌సభ సభ్యులకు లంచం ఇచ్చినట్టుగా 1996, ఫిబ్రవరి 28వ తేదీన సిబిఐకి రాష్ట్రీయ ముక్తిమోర్చ నేత రవీంద్రకుమార్ ఫిర్యాదు చేశారు. ట్రయల్ కోర్టులో ఈ కేసులో పి.వి నరసింహారావుకు శిక్షపడగా, ఆ తర్వాత శిక్ష వేయడానికి అవసరమైన ఆధారాలు లేవంటూ ఢిల్లీ హైకోర్టులో కేసు కొట్టేశారు. ఈ ఘటనకు ముందు అంటే 1988లో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా, పి.వి నరసింహారావు విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో వి.పి.సింగ్ కుమారుడు అజేయ్ సింగ్ సెయింట్ కిట్స్ అనే చిన్నదేశంలో ఫస్ట్‌ట్రస్ట్ కార్పొరేషన్ బ్యాంక్ అక్రమంగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి 21 మిలియన్ డాలర్లు డిపాజిట్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. సిబిఐ విచారణలో బ్యాంక్ అకౌంట్, నిధులు డిపాజిట్ చేయడం నిజం కాదని తేలింది. కేవలం విపి సింగ్‌ను అభాసుపాలు చేయడం కోసమే ఈ కేసు నడిచింది. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కొందరు అధికారం కోసం ఇతరులపై అభాండాలు వేయడమే కాకుండా సినిమా నటులను కూడా మించిపోతున్నారు. అధికారం పొందడానికి అరాచక సలహాలు ఇచ్చే ఒక నిపుణుని సూచన మేరకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఎన్నికల సమయంలో కాలువిరిగినట్టు కట్టుకట్టుకొని వీల్‌ఛైర్‌లో కూర్చొని ప్రచారం చేసినట్టు వార్తాకథనాలు వెలువడ్డాయి. జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు చోటు



చేసుకొన్న కోడికత్తి ఘటన వెనుక కూడా ఆ నిపుణుని సూచనే ఉందని అంటున్నారు. వై.ఎస్. వివేకానందరెడ్డి మరణం వెనుక కూడా కుటుంబ రాజకీయ కారణాలే కారణమని ఆయన స్వయంగా కుమార్తె డాక్టర్ సునీత రెడ్డి చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతోపాటు ప్రతిపక్షం కూడా ఉంటుంది. కాని నేటి నాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపక్షం లేకుండా చేయాలనుకోవడం, తన అధికారాన్ని సుదీర్ఘకాలం కొనసాగాలనుకోవడం సర్వసామాన్యమైంది. ఈనేపథ్యంలో పార్టీ మార్పిడి నిరోధక చట్టం నిర్థకంగా తయారు చేస్తున్నారు. ముందుగా చెప్పుకొన్నట్టుగా పి.వి నరసింహారావు ప్రధాన మంత్రి అయినప్పుడు కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభలో పూర్తి మెజారిటీ లేదు. దాంతో ఎన్నికలు జరిగి ఏడాది కూడా కాకుండా తెలుగుదేశం పార్టీ లోక్‌సభ సభ్యులలో చీలిక తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ నుంచి బయటకు వచ్చిన సభ్యులు సాంకేతికంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా కాంగ్రెస్ పార్టీ అసోసియేట్ సభ్యులుగా కొనసాగారు. విచిత్రం ఏమిటంటే తగిన మెజారిటీ లేనప్పుడే కాకుండా తగిన మెజారిటీ ఉన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలను, శాసనసభ్యలను కొనుగోలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులను కాంగ్రెస్‌పార్టీ వైపు తిప్పుకొన్నారు. ఒకదశలో ఆయన తన హయాంలో అసలు ప్రతిపక్షమే లేకుండా చేస్తానని ప్రకటించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీనేత, ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని తెలుగుదేశం పార్టీ అనుబంధ సభ్యులుగా మార్చుకొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్‌రెడ్డి సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ తెలుగుదేశంపార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులను అనుబంధ సభ్యులుగా చేసుకొన్నారు. బాధాకరమైన విషయం ఏమిటంటే రాజకీయాలలో విలువలు కొనసాగించాలనే లక్ష్యంతో 1985సంవత్సరంలో రాజీవ్‌గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌ను సవరించి పార్టీనిరోధక చట్టంచేశారు. ఈ చట్టం ప్రకారం ఒకపార్టీ తరపున విజయం సాధించిన అభ్యర్థి మరోపార్టీలోకి మారే పక్షంలో సంబంధిత పార్టీ అధ్యక్షుని ఫిర్యాదు మేరకు విచారించి,పార్టీమారిన వ్యక్తులను అనర్హులుగా ప్రకటించాలి. స్పీకర్ నిర్ణయాలను న్యాయస్థానాలలో కూడా విచారించే హక్కు ఉండదు. కేంద్రంలో అయితే లోక్‌సభ,రాజ్యసభ స్పీకర్లు,రాష్ట్రాలలో అయితే శాసనసభ, శాసనమండలి స్పీకర్లు పార్టీలకు అతీతంగా వ్యవహరించాలి.అందుకే వీరు పదవులలోకి వచ్చిన తర్వాత తమతమ రాజకీయ పార్టీల ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తారు. ఎంతో ఉన్నత అధికారాలు కలిగిన స్పీకర్లు తమ గొప్పతనాన్ని మరిచిపోయి రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల మాదిరిగానే వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగానే పార్టీఫిరాయించిన సభ్యులపై చర్య తీసుకోవాలని ఆయా రాజకీయ పార్టీలుఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారు. ఈ కారణంగానే పార్టీ మార్పిడికి నిరోధక చట్టం ఉన్నప్పటికీ స్పీకర్ల ప్రవర్తన నేపథ్యంలో అధికార పార్టీలు ప్రతిపక్షపార్టీ సభ్యులను డబ్బు, పదవుల పేరుతో ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పార్టీ మారితే తమ పదవులు ఊడిపోతాయనే భయం వుంటే ప్రజాప్రతినిధులు పార్టీ మారడానికే ఇతరత్రా అవినీతి, అక్రమాలకు పాల్పడటానికి కచ్చితంగా భయ పడతారు. రాజకీయం అంటే అరాచకం, రాజకీయం అంటే వ్యాపారమని, రాజకీయం అంటే దౌర్జన్యం అని అర్థం చెబుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్పీకర్లు పార్టీలకు అతీతంగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తారని, పార్టీ మార్పిడుల నివారిస్తారని భావించడం అత్యాశ అవుతుందేమో! ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఆకలి కేకలకు అంతం ఎప్పుడు?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఇటీవల అక్టోబరు 13వ తేదీన అంతర్జాతీయ ఆకలి సూచి (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) తన నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం మనదేశం ఇరుగుపొరుగున ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాలకన్నా బాగా వెనుకబడి ఉంది. మొన్నటిదాకా యుద్ధంతో సతమతమైన అఫ్ఘానిస్థాన్ మాత్రమే దక్షిణాసియా దేశాల్లో భారతదేశంకన్నా అధమస్థానంలో ఉంది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచ దేశాల్లో భారతదేశ పరిస్థితిని అంచనా వేసుకొని చూస్తే 2020లో 94వ స్థానంలో వున్న భారతదేశం, 2021 నాటికి ఆకలి సూచికలో 101వ స్థానం చేరింది. అది ఇప్పుడు మరింత దిగజారి 107వ స్థానానికి పతనమైంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ (యఫ్.ఏ.ఓ) నివేదికను అనుసరించి చూసినట్లయితే ప్రపంచదేశాల్లో ఆకలితో, ఆహార భద్రతాలోపాలతో బాధపడుతున్నవారి సంఖ్య భారతదేశంలోనే అధికంగా ఉంది. యఫ్.ఏ.ఓ 2020 నివేదికలో పేర్కొన్నట్లు 22 కోట్లమంది ప్రజలు తీవ్రక్షుద్బాధను అనుభవిస్తున్నారు. అలాగే సుమారు 62కోట్లమంది ప్రజలు ఒక మాదిరి స్థాయి నుండి తీవ్ర ఆహారఅభద్రతను ఎదుర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే ఆకలితో అలమటించేవారి సంఖ్య మూడోవంతు మనదేశంలోనే ఉన్నారు.మన కేంద్ర ప్రభుత్వం అనుసరించే అశాస్త్రీయ విధానాలవల్ల 2014 నుండి ఆకలి అభద్రతా సమస్యలు ప్రతియేటా అంచనాలకు మించి పెరుగుతున్నాయి. 2016లో బిజెపి ప్రభుత్వం అనాలోచితంగా చేసిన పెద్దనోట్ల రద్దు, లాక్‌డౌన్ సమస్యల వల్ల జీవనోపాధిని కోల్పోయిన వారి సంఖ్య కోట్లల్లోపెరిగింది. కేంద్రప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే జాతీయ, అంతర్జాతీయ గణాంకాలను అధికార పార్టీ జీర్ణం చేసుకోలేకపోతుంది. పైగా భారతదేశ ప్రతిష్టనూ, బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించటానికే కొన్నిశక్తులు ఈ తప్పుడు గణాంకాలను ఎత్తి చూపుతున్నాయని ప్రతివిమర్శ చేస్తుంది. వాస్తవానికి ఈ ప్రపంచ నివేదికలు ఒకే విధమైన ఆమోదిత శాస్త్రీయ విధానాలను,కొలమానాలను అన్నిదేశాలకు సమానంగానే వర్తింపచేస్తాయి. దేశాలనుబట్టి సూచికల ప్రమాణాలు మారవు. నిజం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆకలి సూచి



లో మనదేశస్థాయి గణనీయంగా పడిపోయినప్పుడు సత్వర నివారణ చర్యలు తీసుకోవడానికి బదులుగా ఈ బూటకపు విమర్శలు చేయడంవల్ల వనగూరే ప్రయోజనం ఏముంటుంది? గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ఫలితాలను భారత ప్రభుత్వం తప్పుపట్టడం వల్ల అంతర్జాతీయ సమాజం ముందు నగుబాటు తప్పమరో ప్రయోజనం కనపడదు. అసలు మనదేశంలో 2014 నుండి ఆకలి, దారిద్ర్యానికి సంబంధించిన గణాంకాల సేకరణనే కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. ఇంతవరకు ఈ విషయంలో అధికారిక ప్రకటననే వెల్లడించలేదు. ఇలా సరైన 'డేటా బేస్' లేకుండా నివారణా చర్యలు ఎలా సాధ్యం? అలాగే కొవిడ్ వల్ల మనదేశంలో 47లక్షల మంది చనిపోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనావేసి ఒకప్రకటన విడుదల చేసింది. మనప్రభుత్వం ఆ నివేదికను కూడా తప్పుపట్టింది. పోనీ మన ప్రభుత్వం దగ్గరైన సమగ్రమైన అధికారిక సమాచారం ఉందా అంటే అదీ లేదు. పైగా కొవిడ్‌వల్ల,లాక్‌డౌన్ విధించడంవల్ల ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగం, ఉపాధికరవు, ఆర్థికమాంద్య సమస్యలు తలెత్తిన మాటనిజం.అయినా కేంద్రప్రభుత్వం దేశంలో నిరుద్యోగం,పెరగలేదని, ఆర్థిక సంక్షోభంలేదని కొత్తగా 'మల్టీ డైమెన్షల్ పావర్టీ ఇండెక్స్'ను రూపొందించి, నిజాలను వక్రీకరణ చేస్తుంది. పైగా ఈనూతన సూచీకి దారిద్ర్యగణన అంచనాలకు ఎలాంటి సంబంధంలేదు.ఈసూచి ఆధారంగా మన అనుభవంలో ఉన్న విషయాలనే మరుగుపరిస్తే ఎలా? ఈరోజున మన దేశంలో గణాంకశాఖ నివేదికలను పరిశీలించిచూస్తే అందులో సమాచారం కేంద్ర ప్రభుత్వ పథకాలకు 'అచ్చేదిన్, అమృత్‌కాల్ వంటి నినాదాలకు ఊతంఇచ్చేలా ఉన్నా యేగాని, వాస్తవాలను వెల్లడించడం లేదు. అవికూడా తమ వ్యాపార ప్రయోజనాలకోసం రాజీపడటమో, లేదా బెదిరింపుల కు లోనుకావటమో జరుగుతుంది. 2014 నుండి నేటి వరకు వినిమయవ్యయంపై ఎలాంటి శాస్త్రీయసర్వేలు నిర్వహించ లేదు.ఫలితంగా మనదేశంలో నానాటికీ ఆకలి, దారిద్ర్యం, ఆహారఅభద్రత పెరిగిపోతుంది. ఒకవైపు ఆహార ధాన్యాలు ఏడు నుండి తొమ్మిది శాతానికి పెరిగాయి. కోట్లాది టన్నుల ధాన్యం ప్రభుత్వగోడౌన్లలో మూల్గుతూ ఉంది. అయినా కేంద్ర ప్రభుత్వం దగ్గర నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికలు లేని కారణంగా జాతీయ ఆహార భద్రతా చట్టం (యన్.ఎఫ్.యస్.ఏ) నిర్వీర్యం అవుతుంది. ఈ పరిస్థితులు మెరుగుపడాలంటే ప్రజా ఉద్యమాలే శరణ్యం.కార్మిక,కర్షక సంఘాలు,కవులు, కళాకారులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు ప్రజాచైతన్యం కల్పించి ఉమ్మడిగా పోరాటం చేస్తేనే ప్రయోజనకరంగా ఉంటుంది. ●

# ప్రజాస్వామ్యాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలి

తండ సదానందం

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి స్వాతంత్ర్యం పొందాక ఇంతపెద్ద దేశానికి ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలించడమే మేలని ఆనాటి జాతీయ నాయకులు భావించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో ముసాయిదా కమిటీ వేసి వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అందులోని అత్యుత్తమ అంశాలను తీసుకొని రెండు సంవత్సరాల 11నెలల 18రోజులు శ్రమించి 395 అధికరణాలు, ఎనిమిది షెడ్యూల్లతో ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని తయారు చేసి 1950జనవరి 26 నుండి అమలు చేసి భారతదేశం గణతంత్ర సర్వసత్తాక రాజ్యమని, మత ప్రమేయం లేని లౌకికదేశం అని ప్రకటించారు. ఏడు దశాబ్దాలకు పైగా ప్రతియేటా జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా మువ్వన్నెల జెండాఎగరవేసి ఘనంగా నిర్వహించుకుంటున్నాం. ఆ ఒక్కరోజు ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నాం. కానీ ప్రజాస్వామ్య బద్ధంగా పాలకులు వ్యవహరిస్తున్నారా?అసలు ప్రజాస్వామ్యం అంటేఏమిటి? ప్రజలకు సమన్యాయం, సమాన అవకాశాలు అందుతున్నాయా? ప్రజల సంక్షేమం కోసం, దేశాభివృద్ధి కోసం పాలకులు పాటుపడుతున్నారా? సామాన్య ప్రజలకు విద్యావైద్యం అందుతుందా? రచించుకున్న ఉత్తమ ఉద్గ్రంథం ఆధారంగా దాని ప్రవేశికలో చెప్పినట్లు భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చుట, వ్యక్తి గౌరవాన్ని,సౌభ్రాతృత్వాన్ని పెంపొందిచడానికి ఎంపిక చేసే శాసనంగా చెప్పడం జరిగింది. దీని ప్రకారమే పరిపాలన జరగడం లేదనే అభిప్రాయం బలంగా వ్యక్తంఅవుతుంది.ప్రజాస్వామ్యం అంటే ప్రజలచేత,ప్రజల కొరకు, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు పరిపాలించేది అని అబ్రహం లింకన్ అన్నారు. ప్రజాస్వామ్య ప్రయోజనం సామాన్య ప్రజల సంక్షేమమేనని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లేని ప్రజాస్వామ్యం నేతి బీరకాయ చందమేనని, ప్రజాస్వామ్యానికి ప్రాతిపదిక వ్యక్తులేనని వారు సమానంగా, హాయిగా జీవించడానికి కొన్ని హక్కులుండాలని, ఆ హక్కులకు రాజ్యాంగం భద్రత కల్పించాలని, రాజ్యాంగానికి లోబడి అందరూ నడుచుకోవాలని ప్రభుత్వాలు ఈ హక్కులను బాధ్యతలతో అమలుచేయాలని, అప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని అంబేద్కర్ అన్నారు. కానీ అటువంటి పరిస్థితులు కనుచూపుమేరలో కనిపించడం లేదనే విమర్శలున్నాయి. నేటి పరిస్థితులను చూస్తే ప్రభుత్వాల విధానాలు, పాలకుల మాటలు, జరుగుతున్న ఎన్నికలు, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సంస్థలు పనిచేస్తున్నతీరు, సామాజిక న్యాయం, బలమైన ప్రతిపక్షం లేకుండా ప్రశ్నిస్తే సహించలేకపోవడం, ఆకలికేకలు మహిళల ఆర్తనాదాలు, ధరల పెరుగుదల, ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నిరాశానిస్పృహలతో యువత మద్యం, మాదకద్రవ్యాల మత్తులో జోగతుండటం, ఎన్నికల సిత్రాలు, ప్రభుత్వాలను కూల్చడం,ఎమ్మెల్యేల కొనుగోలు, పార్టీ ఫిరాయింపులు దేశాన్నిఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాజ్యాంగ నిపుణులు మేధావులు ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ఆశ్చర్యపడుతున్నారు. మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో తాజాగా జరిగిన ఉపఎన్నికతీరును చేస్తే అదే భావన కలుగుతుంది. ధనం, మద్యం, ఏరులైపారుతున్నాయి.ప్రభుత్వ తాయిలాలు, రాయితీలు, పథకాలు యుద్ధప్రాతిపదికన అమలవుతున్నాయి.ఒకరికంటే ఒకరిది పైచేయిగా ప్రజలను ఆకర్షించడం, మభ్యపెట్టడం జరిగిందనేది ప్రధాన ఆరోపణలుగా కావచ్చాయి. గెలుపే పరమావధిగా నియమాలను విలువలను అన్నింటినీ పక్కనపెట్టి ప్రభుత్వ యంత్రాంగాలు అన్ని సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఊరికో ఎమ్మెల్యే, మండలానికో మంత్రిఅందరూ ఆ ప్రాంతంలోనే ఉండి ప్రచారం జోరుగా సాగించారు. చోటా,మోటా నాయకులయితే నెలల తరబడి అక్కడే ఉండి తమ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారు. అది గెలవకపోతే ప్రభుత్వం కూలిపోతుందేమోనని, దేశ భద్రతకు నష్టం వాటిల్లుతున్నట్లు పాలకుల ఆరాటం, దేశంలో రాష్ట్రంలో ఏ సమస్య లేనట్లు మొత్తం యంత్రాంగం అంతా అక్కడే ఉండి పనిచేయడం గతంలో ఎప్పుడు లేదు. ఈ మధ్యకాలంలో ఈ విపరీత ధోరణి ఎక్కువైంది. ఇంతగా ఉప ఎన్నికకు ప్రాధాన్యత ఉండకపోయేది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాప్రతినిధులు తమ స్వప్రయోజనాల కోసం, పార్టీ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టి వ్యాఖ్యలతో ఛాలెంజ్‌కాసి తమ పంతం నెరవేర్చుకోవడానికి కావాలని రాజీనామాలు చేసి ఉపఎన్నిక తెప్పించి ప్రజాధనాన్ని, విలువైన కాలాన్ని వృధాచేయడం ఏమిటి? అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎవరి ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేసి పోటీ చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. అదే వ్యక్తి కండువా మార్చి పోటీ చేసి గెలిచినంత మాత్రాన అక్కడి ప్రజలకు ఏమి లాభం ఉండదు. కానీ ఈ ఉప ఎన్నికలో ఓట్లు పొందాలనుకున్న అధికార పార్టీ ఆ నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని ప్రకటించి గతంలో మరిచిపోయిన, పక్కన పెట్టిన పనులను ఆఘమేఘాల మీద పూర్తి చేయడం, అక్కడున్న ఉద్యోగులకు సకాలంలో వేతనాలు పెండింగ్ బిల్లులు అన్నిచెల్లించడం జరిగింది. దీంతో మిగతా నియోజకవర్గాల్లో కూడా ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెరిగింది. మీరు కూడా రాజీనామా చేస్తే అభివృద్ధిపనులు జరుగుతాయనడం విస్మయాన్ని కలిగిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని ప్రజలే రక్షించుకోవాలి. ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు ప్రజల చైతన్యవంతులై ప్రశ్నించాలి. ప్రశ్నించాలంటే ఓటుకు నోట్లకు మద్యానికి తాయిలాలకు లొంగవద్దు. నిష్పక్షపాతంగా ప్రజలకు అందుబాటులో ఉన్నవారిని ప్రజల గురించి ఆలోచించే వారిని ఆ పార్టీలకు చెందిన వారిని మాత్రమే ఎన్నుకోవాలి. స్వార్థపరశక్తుల ను ఓడించే విధంగా ప్రజల తీర్పుఉండాలి. ప్రజాస్వామ్యం మను గడలో ఉండాలంటే వర్గం, కులం, మతాధిపత్యం, నియంతృత్వం ఉండవద్దు. న్యాయం పరిపాలన సమంగా ఉండాలి. బల మైన ప్రతిపక్షం ఉండాలి. పరిపాలనలో ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలి అని అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునే బాధ్యత ప్రజలది. ప్రజాచైతన్యంతోనే సాధ్యం. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ●

# 30.88లక్షల కోట్లకు పెరిగిన నగదు చెలామణి

## కొవిడ్‌కాలం కంటే 71.84% వృద్ధి: ఆర్‌బిఐ వెల్లడి



**న్యూఢిల్లీ, నవంబరు 6:** పెద్దనోట్ల రద్దు తర్వాత క్రమేపీ ప్రజల్లో కరెన్సీ నోట్ల చెలామణి కూడా పెరిగింది. ప్రజలవద్ద ఉన్న చెలామణిలోని కరెన్సీ ప్రస్తుతం 30.88 లక్షలకోట్లుగా ఉందని రిజర్వుబ్యాంకు ప్రకటించింది. పెద్దనోట్ల రద్దుజరిగిన ఆరేళ్ల తర్వాత ప్రజల్లో నగదు వినియోగం చెలామణిపెరిగిందని ఈ వృద్ధి స్పష్టం చేస్తోంది. ఈనెల నాల్గవ తేదీతో ముగిసిన పక్షంలో ప్రజ ల వద్ద ఉన్న నగదు 71.84శాతం పెరిగి 30.88 లక్షల కోట్లకు చేరిందని ఆర్‌బిఐ అధ్యయనంలో తేలింది. 2016 నవంబరు ఎనిమిదవ తేదీ ప్రధాని నరేంద్రమోడీ నగదు చెలామణిలోని 500, 1000రూపాయల నోట్లను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. అవినీతిపై ఉక్కుపాదం మోపి నల్లధనం చెలామణిని అరికట్టి ప్రజలవద్ద ఉన్న నల్లధనాన్ని చెలామణిలోకి తెచ్చేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లోప్రకటించారు. అప్పట్లో ఈచర్యను అనేక మంది నిపుణులు కూడా విమర్శించారు. ప్రపంచాకిలోపం ఎక్కువ కనిపించిందని, దీన్నిబట్టిచూస్తే ప్రపంచదేశాల్లో భారత్ చులకన అవుతుందని, తక్కువ నగదు ఉన్న ఆర్థికవ్యవస్థగా భారత్‌కు ముద్రపడుతుందని కూడా హెచ్చరించారు. పక్షంరోజులకోసారి సేకరించే గణాంకాలప్రకారంచూస్తే ఆర్‌బిఐ గత శుక్రవారం విడుదలచేసిన వివరాల్లో నగదు చెలామణి పెరిగింది. 2016 నవంబరు నాల్గవతేదీకి ప్రజల్లో చెలామణి ఉన్న నగదు 17.7 లక్షలకోట్లుగా ఉంది. అప్పటితోపోలిస్తే నగదు విస్తృతంగాపెరిగిందని తెలుస్తోంది. ప్రజలవద్ద ఉన్న నగదు అంటే కరెన్సీనోట్లు, నాణేల వినియోగమే లెక్కల్లోకి తీసుకుంటారు. వాణిజ్య లావాదేవీలు, వస్తువులు, సేవల కొనుగోలుకు వెచ్చించే నగదును ప్రామాణికంగా తీసుకుంటారు. ఈ మొత్తం బ్యాంకుల వద్ద ఉన్న సొమ్మును తీసివేసి అనంతరం చెలామణిలో ఉన్న నగదును లెక్కిస్తారు. కొవిడ్‌పుణ్యమా అని డిజిటల్ లావాదేవీలకు ఎక్కువప్రాధాన్యం లభించింది. డిజిటల్ లావాదేవీల్లో భారీ వృద్ధిని నమోదుచేసింది. కొవిడ్‌కాలంలో నగదు కొరతను డిజిటల్ లావాదేవీలు కొంత తీర్చినట్లు తేలింది.స్థూల దేశీయోత్పత్తి(జిడిపి)కి డిజిటల్ చెల్లింపుల నిష్పత్తి గణనీయంగా తగ్గినప్పటికీ కొవిడ్‌కాలంలో డిజిటల్ లావాదేవీలు ఎంతో మేలు చేసినట్లు ఆర్‌బిఐ కూడా అంగీకరించింది.అయితే ఎస్‌బిఐ ఆర్థికవేత్తలు మాత్రం దీపావళి వారంలో నగదు చెలా మణి 7600 కోట్లు తగ్గిందని రెండుదశాబ్దాల కాలంలో మొట్టమొదటిసారి ఈ వారంలో తగ్గిందని వెల్లడించారు. అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం నెలకొన్న కారణంగా 2009 పండుగ రోజుల్లోనే నగదు చెలామణి భారీగా తగ్గింది. తిరిగిమళ్లీ ఈ తగ్గుదల ఆస్థాయిలో గతవారం లోనే నమోదయిందని ఎస్‌బిఐ ఆర్థికవేత్తలు విశ్లేషించారు.

## బిజెపి రెబల్ అభ్యర్థిపై మోడీ బ్లాక్‌మెయిల్

### ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు: అభిషేక్ సింఘ్వీ



**న్యూఢిల్లీ, నవంబరు 6:** హిమాచల్‌ప్రదేశ్ ఈ నెల 12న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాల్సిందిగా బిజెపి తిరుగుబాటు అభ్యర్థిపై ఒత్తిడి తెస్తున్నా రంటూ బిజెపిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయ నున్నది. ఈ మేరకు సదరు తిరుగుబాటు అభ్యర్థిని పోటీ నుంచి తప్పుకోవాలని ప్రధాని మోడీ ఒత్తిడి చేస్తున్నట్లు ఓ క్లిప్పింగ్‌ను కూడా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించనున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించారు. బిజెపి తిరుగుబాటు అభ్యర్థిని పోటీ నుంచి తప్పుకోవాలంటూ ప్రధాని మోడీ ఒత్తిడి చేస్తున్నట్లుగా ఉన్న ఓ విడియో సామాజిక మాధ్యమాల్లో వెరల్ అయ్యింది. తిరుగుబాటు అభ్యర్థి కృపాల్ పర్మార్‌తో మోడీ మాట్లాడుతున్నట్లు ఆ విడియోలో స్పష్టంగా విన పడుతున్నదని ఎంపి అభిషేక్ సింఘ్వీ పేర్కొన్నారు. కంగ్రా జిల్లాలోని ఫతేపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పర్మార్ స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగారు. అయితే ఆయనను పోటీ నుంచి తప్పుకోవాల్సిందిగా ప్రధాని మోడీ ఏమోషనల్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు అభిషేక్ సింఘ్వీ ఆరోపించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగకుండా ప్రధాని తన అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారని ఆయన మీడియాతో అన్నారు. దీన్ని ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడమేనని స్పష్టమవుతుందని ఆయన అన్నారు. ఈ విషయమై తమ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి తప్పకుండా ఫిర్యాదు చేస్తుందని సింఘ్వీ అన్నారు. బిజెపి పాల్పడుతున్న ఇటువంటి చర్యలను గమనిస్తే ఆ పార్టీకి ఎన్నికల్లో పరాజయం తప్పదని తేటతెల్లమవుతున్నదని, అలాగే ఆ పార్టీలో అభద్రతా భావం, భయం పొడసూ పుతున్నదని ఆయన అన్నారు. ఇటువంటి చౌకబారు చర్యలు గమనిస్తే రాష్ట్రం లో బిజెపి ప్రభుత్వం తమ ప్రాధామ్యాలను వక్రీకరిస్తున్నట్లు తెలిసిపోతున్నదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం పాలనను పక్కనబెట్టి ఎన్నికల్లో ఎలా గెలవాలో అన్నదానిపై ప్రభుత్వం, పార్టీ ప్రముఖులు దృష్టి పెట్టారని ఆయన అన్నారు. ప్రధాని ఎంతసేపు మతసంబంధమైన యాత్రలు చేయడానికే పరిమిత మవుతున్నారు తప్పితే రోజురోజుకు దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడం లేదని కేంద్రప్రభుత్వంపై సింఘ్వీ విరుచుకుపడ్డారు.

# ఉమ్మడి పౌరస్మృతి అమలు

### 33శాతం మహిళలకు రిజర్వేషన్లు
### విద్యార్థినులకు స్కూటర్లు
### హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపి మేనిఫెస్టో




**సిమ్లా, నవంబరు 6:** రాష్ట్రంలో బిజెపి ఖచ్చితంగామళ్లీ అధికారంలోకి వస్తుందని, ఈసారి అధికారంలోకి రాగానే బిజెపి ఉమ్మడిపౌరస్మృతిని అమలుచేస్తుందని, అలాగే 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కూడా అమలుచేస్తామని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. ఆదివారం హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల సందర్భంగా ఆయన బిజెపి మేనిఫెస్టోను విడుదలచేసారు. ఎన్నికలపోలింగ్‌కు వారంరోజులుమాత్రమే ఉన్న తరుణంలో ఆయన సొంతరాష్ట్రంలో నడ్డా వివిధ హామీలు కుమ్మ రించారు. ఎనిమిది లక్షలమందికిఉద్యోగాలు ఇస్తామని, బాలికా విద్యార్థు లకు స్కూటర్లు, ఉన్నత విద్యకు వారికి మరింతప్రోత్సా హంతోపాటు మరో ఐదు మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. బిజెపి సంకల్ప్ పత్రను విడుదలచేసిన నడ్డా హిమాచల్‌ప్రదేశ్‌లో యుసిసి అమలు తప్పదని అన్నారు. అదేసమయంలో వక్ఫ్ ఆస్తులపై సర్వేచేయిస్తామని వాటి దుర్వినియోగానికి చెక్‌పెడతామని అన్నారు. మహిళా ఓటర్లను పరిగణనలోనికి తీసుకున్న నడ్డా మహిళలకోసం ప్రత్యేక మేనిఫెస్టోను విడుదలచేసారు. 33 శాతం రిజర్వేషన్లు ఉద్యోగాల్లో కల్పిస్తామన్నారు. ఆరునుంచి 12వ తరగతి విద్యార్థినులకు సైకిళ్లు ఇస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడుదలచేసిన మేనిఫెస్టోలో పారదర్శకత లేదని, ఎలాంటి ప్రయోజనాలు ఉండవని ఎద్దేవాచేసారు. ప్రజలనుంచి సలహాలు తీసుకునేందుకు మేనిఫెస్టో రూపకల్పనకు ప్రత్యేక కమిటీనే ఏర్పాటుచేసామని, బిజెపి హిమాచల్ ప్రదేశ్‌లో ఎదుర్కొంటున్న ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఏర్పాటుచేసే సంస్కృతికి చెక్‌పెట్టి ఈసారికూడా తామే అధికారంలోకి వచ్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 68మంది సభ్యులున్న హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి ఈనెల 12వ తేదీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే.

# భవబంధాలు త్యజించి దీదీమాగా ఉమాభారతి



**భోపాల్,నవంబరు 6:** సన్యాసినిగా మారి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగామధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి అన్ని కుటుంబ, వ్యక్తిగత బంధాలను త్యజిస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 17వ తేదీనాటికి ఆమె సన్యాసినిగా మారి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేంద్ర మాజీ మంత్రికూడా అయిన ఉమా భారతి బిజెపి రామమందిర నిర్మాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. రెండురోజులక్రితంనుంచే ఆమె తన ట్విట్టర్ ఖాతాలో 17 ట్వీట్లుచేసారు. 30ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగానే ఆమె ట్వీట్లు చేసి నట్లు స్పష్టం అయింది. అయితే రాజకీయాలనుంచి వైదొలుగుతున్నట్లు ఎక్కడా స్పష్టంచేయలేదు. బిజెపి సిద్ధాంతాలనుంచి వైదొలగడంలేదని, దేశానికి సేవలు అందించేందుకు ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటానన్నారు. బిజెపి సర్కిళ్లలో దీదీగా పిలుచుకునే ఉమాభారతి ఫైర్‌బ్రాండ్‌రాజకీయ నేతగాపేరుపొందారు. 2022 నవంబరు 17వ తేదీనాటికి ఆమె సన్యా సినిగా మారి 30 ఏళ్లుపూర్తి చేసుకుంటున్నారు. 1992లో తాను ఇదేరోజు అమర్‌కంటక్ స్వీకరించినట్లు ఆమె తెల్లడించారు. జైన్ సాధువు విద్యా సాగర్ మహారాజ్ తనను ఈనెల 17వ తేదీనుంచి దీదీమాగా మారాలని ప్రపంచానికి మీ అవసరం ఉందని చెప్పారని, ఆయన ఆకాంక్షలమేరకే ఈ నెల 17వ తేదీనుంచి తాను అన్ని భవబంధాలను త్యజి స్తున్నట్లు తెలిపారు. అన్నిబంధాలు త్యజిస్తున్నానని, తన సోదరుని కుటుంబం, ఆమె మేన ల్లుడు రాహుల్‌సింగ్ లోధి తదితరులు ఉన్నారు. లోధి ఖర్గపూర్ స్థానం నుంచి బిజెపి ఎమ్మెల్యేగా గెలిచి కొనసాగుతున్నారు. 63 ఏళ్ల నాయ కురాలు 2003 ఎన్నికల్లో మధ్యప్రదేశ్ అధికారంలోకి రావడానికి విశేష కృషిచేసారు.పదేళ్లకాంగ్రెస్ పాలననుంచి పగ్గాలుచేపట్టడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. ఆ తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆరోగ్యకారణాలను ఆమె చూపించారు. మధ్యప్రదేశ్‌లో మద్య నిషేధంపై ఆమె ఉద్యమం నడిపారు. కొనిసార్లు ఆమె అధికారంలో ఉన్న బిజెపికి సైతం కంటగింపుగా మారారు. మద్యనిషేధం, మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ఆమె పోరాటమే నడిపారు. ఉమాభారతి ట్వీట్లపై కాంగ్రెస్‌ప్రతినిధి నరేంద్ర సలూజా మాట్లాడుతూ ఈనెల 7వ తేదీనుంచి జనవరి 14వ తేదీవరకూ ఆమె ప్రకటించిన రాష్ట్రపర్యటన ఏమయిందని గుర్తుచేసారు. మద్యనిషేధంపై పోరాడేందుకు ఆమె షామియానాల్లో ఉండాల్సిందేనన్నారు. మీకొత్త షెడ్యూలు ఎందుకు అంతరాయం కలిగించారని, మీరు మద్యనిషేధంపై యుటర్న్ తీసుకున్నారా లేదా ప్రభుత్వంతో రాజీపడిపోయారా అని ప్రశ్నిస్తూ ట్వీట్లుచేసారు.

# ఆమెకు 82, అతడికి 28..

### హామ్‌హై దుల్హాదుల్హన్ అంటూ పెళ్లి
### పాకిస్థానీ యువకుడిని పెళ్లాడిన పోలెండ్ మహిళ



**ఇస్లామాబాద్, నవంబరు 6:** ప్రేమకు హద్దుల్లేవు, వయోబేధంలేదన్న సంబంధాలు ఎన్నో రుజువ య్యాయి. ఇపుడు తాజాగా 82 ఏళ్ల పోలెండ్ మహిళ 28 ఏళ్ల పాకిస్థాన్ యువకుడిని ప్రేమించింది. ఆతని కోసం ఏకంగా దేశాలు దాటి వచ్చి మరీ పెళ్లిచేసుకుంది. పైగా కుటుం బాల అంగీకారంతో ఇద్దరూ ఒక్కట య్యారు. 83 ఏళ్ల బ్రోమా అనే మహిళ ఆటోమెకానిక్ అయిన హాఫీజ్ మహ్మాద్ నదీమ్‌ను ప్రేమించింది. ఆతనిని వివాహం చేసుకోడానికి పోలండ్‌నుంచి పాకిస్థాన్‌కు చేరుకుంది. ఎందుకంటే హాఫీజ్ మహ్మాద్‌నదీమ్ పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తి. ఆరేళ్లక్రితం ఇద్దరికీ ఫేస్‌బుక్‌లో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పైగా వీరిద్దరిపెళ్లి ఎంతో సాంప్రదాయ బద్ధంగా జరిగింది. బ్రోమా ఎరుపు సంప్రదాయ దుస్తులుధరించి చేతికి గోరింటాకు పెట్టుకుని పెళ్లికూతురుగా ముస్తాబయింది. ఇస్లామిక్ ఆచారాలప్రకారం అమ్మాయికి ఖచ్చితంగా చెల్లించాల్సి న హెక్‌మెహర్‌ను చెల్లించాడు. భిన్నసంస్కృతులు వ్యత్యాసం ఉన్నప్పటికీ ఇద్దరూ ఒక్కటయ్యారు. ఈ డిఫరెంట్ లవ్‌స్టోరీ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. గతనెలలో కూడా ఫిలిప్పీన్స్‌లో 78ఏళ్ల రైతు మంగాకోప్ హాలీమా అబ్దుల్లా అనే అమ్మాయిని చూసి మనసు పారేసుకున్నాడు. 15 ఏళ్ల వయసులో ఓ విందు కార్యక్రమంలో ఏర్పడిన పరిచయం కాస్తా వారి పెళ్లికి దారితీసింది. ఇద్దరూ ఇస్లామిక్ పద్దతిలో వివాహం చేసుకున్నారు. ఇద్దరిపెళ్లి ఇంట్లో పెద్దలు కూడా అంగీకరించారు.

# తల్లిపాలను దానం చేసిన మాతృమూర్తి

### లిమ్కాబుక్ రికార్డుల్లోకి ఎక్కిన 29యేళ్ల మహిళ



**చెన్నై, నవంబరు 6:** తమిళనాడులో అత్యంత విశేష సేవలందించిన ఓ మాతృమూర్తి ఇపుడు లిమ్కాబుక్ రికార్డుల్లోకి చేరారు. తమిళనాడులోని కోయంబత్తూ రుకు చెందిన 29 యేళ్ల సింధుమోనిక గత ఏడాది జులైనుంచి ఈ ఏడాది ఏప్రిల్ మాసాలమధ్య 42వేల మిల్లీలీటర్లు అంటే 42 లీటర్ల తల్లిపాలను దానం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ నవజాత శిశు ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌కు ఈ పాలను అంద చేసారు. దీనితో మోనికపేరు ఆసియాన్ ఇండియన్‌బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కింది. తన భర్త ప్రోత్సా హం వల్లనే ఇది సాధ్యమయిందని ఆయన మద్దతు గా నిలిచారని ఆమెతెలిపారు. మోనిక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ కాగా ఆమెభర్త మహేశ్వరన్ కోయంబత్తూరులోని ఒక ఇంజనీరింగ్‌కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వీరికి వెన్‌బా అనే 18 నెలల చిన్నారి ఉంది. తన బిడ్డకు పాలను ఇచ్చిన తర్వాత అమృతం అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన రూప సెల్వనాయకి సూచనల మేరకు తల్లిపాలను సేకరించి భద్రపరిచానని, ఎన్జీవో ప్రతివారం ఆ పాలను సేకరించి కోయంబత్తూరులోని బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకుకు అప్పగించిందని మోనిక తెలిపింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనారోగ్యం, తల్లి పాలులేని నవజాత శిశువులకు ఫీడింగ్ ఇవ్వడంకోసం రెండేళ్ల కిందట చొరవ తీసుకని ప్రారంభించానని, ఇపుడు మా దగ్గర దాదాపు 50 మంది మహిళలు నమోదుచేసుకున్నారని ,వారిలో 30 మందికిపైగా తల్లిపాలను దానంచేస్తున్నట్లు సెల్వనాయకి తెలిపారు.దేశవ్యాప్తంగా 70 బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకులు ఉండగా వాటిలో ఒక్క తమిళనాడులోనే 45 కేంద్రాలున్నాయి. మొత్తం 35ప్రభుత్వ వైద్యోకళాశాలల్లో ఈ కేంద్రాలున్నాయి. మిగతా పది తాలూకా ఆసుపత్రుల్లో నెలకొల్పాపమని రాష్ట్ర శిశుఆరోగ్యనోడల్ అధికారి డా.శ్రీనివాసన్ అన్నారు. 2016 మార్చిలో తొలి మదర్‌మిల్క్ బ్యాంకును మదురై ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసారు.

# 'గుజరాత్‌ను నేనే తీర్చిదిద్దా'

## ఎన్నికల ప్రచారంలో మోడీ సరికొత్త నినాదం



**వల్సాద్ (గుజరాత్), నవంబరు 6:** అసెంబ్లీఎన్నికలకు సిద్ధం అవుతున్న గుజరాత్‌లో ఆదివారం పర్యటించిన ప్రధాని నరేంద్రమోడీ సరికొత్త నినాదం ఎంచుకున్నారు. ' గుజరాత్‌ను నేనే తీర్చిదిద్దాను' అని వల్సాద్‌లో జరిగిన ర్యాలీలో ఆయన నినదించారు. గుజరాత్ నిరంతర అభివృద్ధికి తాను కృషిచేస్తున్నానని, ప్రతి గుజరాతీ ఆత్మవిశ్వాసంతో ఉన్నారని గుజరాత్ అభివృద్ధి వారి మనస్సుల్లోప్రతిధ్వనిస్తోందని అన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలతేదీల నుక్రటించిన తర్వాత తొలిసారి స్వరాష్ట్రంలో పర్యటించిన మోడీ తన ప్రసంగంలో విపక్షాలపై విమర్శలు సంధించారు. విద్వేష వ్యాప్తిద్వారా గుజరాత్‌ప్రతిష్టను దెబ్బతీసి అవమానించేందుకు ప్రయత్నిస్తున్న విభజన శక్తులను రాష్ట్రంనుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో గత ఎన్నికల ఫలితాలనే ఆశక్తులుచవిచూస్తాయని జోస్యంచెప్పారు. ఢిల్లీలో ఉండి తాను సేకరించిన సమాచారం ప్రకారం ఈసారి గుజరాత్‌ఎన్నికల్లో బిజెపి రికార్డుస్థాయి మార్జిన్‌లో విజయం సాధిస్తుందని, బిజెపి గతంలో సాధించిన రికార్డులను బద్దలుకొట్టి సరికొత్త విక్టరీ మార్జిన్‌కోసం తానిక్కడికి వచ్చానని మోడీ అన్నారు. ప్రచారానికి సాధ్యమైనంత సమయం వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నానని కూడా పార్టీకిచెప్పఇనట్లు ప్రధాని వివరించారు. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో రెండు విడతలుగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపోలింగ్ జరగనుంది. డిసెంబరు ఎనిమిదవ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 2017 ఎన్నికల్లో మొత్తం 182 స్థానాలకుగాను బిజెపి 99 స్థానాలు సాధిస్తే కాంగ్రెస్ 77 స్థానాలు గెలిచింది. ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ రంగంలోకి దిగడంతో రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యనే త్రిముఖపోటీ ఉంటుందని రాజకీయ పండితులు అంచనాలు వేస్తున్నారు. అందుకే మోడీ ఈసారి గుజరాత్‌ను నేనే తీర్చిదిద్దాను అన్న నినాదంతో ఎన్నికల్లో ప్రచారాన్ని ముమ్మరంచేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఓటిఎస్ పథకంలో బకాయిల చెల్లింపునకు గడువు

## కోరే హక్కు రుణగ్రహీతకు లేదు: సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** బకాయిల చెల్లింపులకు ఏకకాల పరిష్కారం(ఓటిఎస్) పథకాన్ని అంగీకరించిన తర్వాత రుణగ్రహీత.. అందుకు గడువు పెంచాలని కోరే హక్కులేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బకాయిలు తీర్చేందుకు ఓ కంపెనీకి ఆరు వారాల గడువు ఇస్తూ పంజాబ్,హర్యానా హైకోర్టు ఈ ఏడాది మార్చిలో వెల్లడించిన తీర్పును జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారి ధర్మాసనం కొట్టివేసింది. ఎస్‌బిఐ మంజూరు చేసిన ఓటిఎస్ పథకం కింద ఓ కంపెనీ వడ్డీలతోసహా బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లించాల్సి ఉండగా మరింత సమయం కావాలంటూ హైకోర్టును ఆ కంపెనీ ఆశ్ర యించింది. అందుకు హైకోర్టు సానుకూల తీర్పు ఇవ్వగా ఆ తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. గడువును పెంచడమంటే ఆ ఒప్పందాన్ని తిరగ రాయడమేనని ఈ సందర్భంగా సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇం డియన్ కాంట్రాక్ట్ యాక్ట్‌లోని సెక్షన్ 62 ప్రకారం ఇరుపక్షాల పరస్పర అం గీకారం ద్వారా మాత్రమే ఒప్పందాన్ని మార్చుకునేందుకు వీలుంటుందని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

## ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై నేడు సుప్రీంకోర్టు తీర్పు



**న్యూఢిల్లీ:** ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల ప్రవేశాల్లో ఆర్థికంగా వెనకబడినవర్గాల(ఇడబ్ల్యూఎస్) వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ నెల 7న(సోమవారం) సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించనున్నది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యుయు లలిత్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. దాదాపు వారంపాటు వరుసగా సుదీర్ఘ వాదనలను ధర్మాసనం ఆలకించింది. తీర్పును రిజర్వులో ఉంచుతున్నట్లు సెప్టెంబర్ 27న ధర్మాసనం పేర్కొంది. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధం చేసేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 103వ సవరణను తీసుకొచ్చింది. ఆర్థికప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడానికి రాజ్యాంగం అనుమతించదని పిటిషన్‌దారుల తరఫు న్యాయవాదులు వాదించారు. గతంలో పివి నర్సింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇడబ్ల్యూఎస్ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించగా.. సుప్రీంకోర్టు కొట్టి వేసిన విషయం గమనార్హం. మండల్ కేసుగా,ఇందిరాసహానీ కేసుగా అది ప్రసిద్ధి చెందింది. 1992లో వెల్లడైన ఆ తీర్పులో మండల్ కమిషన్ సిఫారసుల మేరకు ఓబిసిలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు రాజ్యాంగంలో అనుమతి లేదని ఆ తీర్పులో స్పష్టం చేసింది.

# ప్రపంచదేశాల్లో 63.76 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.05 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ వస్తున్నాయి. చిన్నదేశాల్లో ఈ పెరుగుదల మరింతకలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఆదివారం నాటికి 63.76 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 66.05 లక్షలమంది చనిపోయారు. మరో 35,987 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.46 లక్షలమంది చనిపోయారు.మరో 7700 మందిపరిస్థితి విషమంగా ఉంది.రికవరీలు 22.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో46.34లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.81 కోట్లమం దికిపైగా కరోనా సోకి 15.55 లక్షలమంది చనిపోయారు. మరో 7809 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 15.55కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.35 కోట్లమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.46 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 14.90 లక్షలమందిచనిపోయారు. మరో9384 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.78 కోట్లకుపైగా ఉంటే మరో 53.64లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,101మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,685 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,934 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,14,818మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటేవారిలో 21,707 మందిచనిపోయారు. రికవరీలు1.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,46,233మంది పరిస్థితి విషమించిందని ఆయాదేశాల వైద్యశాఖల అధికారులు చెపుతున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1127, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,60,579

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1127 కేసులు నమోదయ్యాయి. 9మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,46,60,579కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,41,15, 240మంది కోలుకోగా 14,839మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,500కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,173కి చేరగా,79,83,140మంది వరకు కోలుకు న్నారు.1,48,394మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,069కి చేరింది. అందులో 67,48,870మంది కోలుకున్నారు.71,415మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,518కి చేరింది.అందులో 40,27,377మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,92,696కి చేరింది. అందులో 35,53, 509మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# విక్టోరియా సరస్సులో కూలిన టాంజానియా విమానం



**బుకోబా(టాంజానియా), నవంబరు 6:** టాంజానియాకు చెందిన ప్రయాణీకుల విమానం బుకోబా సరస్సులో ల్యాండ్‌కావడానికి ప్రయత్నించి విఫలం అయి విక్టోరియా సరస్సులో కూలిపోయింది. ప్రెసిషన్ ఎయిర్ విమానంలో 43 మంది ప్రయాణిస్తున్నారని, వారిలో 26 మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ప్రమాదంలో గల్లంతయినవారిలో పలువురు మృతిచెంది ఉంటారని చెపుతున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న రక్షణ సిబ్బంది, స్థానిక మత్స్యకారులు సరస్సులో గల్లంతయిన ప్రయాణీకులకోసం గాలిస్తున్నారు. నీటిపైన ఉన్న విమానం దాదాపు పూర్తిగా మునిగిపోయింది. రెస్క్యూవర్కర్లు, ఫిషింగ్‌బోట్‌లతో చుట్టుముట్టారు. ఆఫ్రికాలోని అతిపెద్ద సరస్సు అయిన విక్టోరియా సరస్సునుంచి ఎటిఆర్ 42:500 విమానాన్ని బయటకు తీయడానికి అత్యవసర కార్మికులు తాళ్లను ఉపయోగిస్తున్నారు. ల్యాండింగ్ గేర్ చిక్కుకుపోయిందోలేదో చూడాలనుకుంటున్నామని, తద్వారా నీటినుంచి బయటకు నెట్టడానికి మరింత సాంకేతికసాయం అవసరం కావచ్చని ప్రాంతీయ ఉన్నతాధికారి అల్బర్ట్ చలమిలా చెప్పారు. బుకోబా విమానాశ్రయం రన్‌వే ఒకచివర తీరానికి పక్కనే ఉండటం గమనార్హం. అధ్యక్షుడు సమియా సులుహుహసన్ బాధితులకు సంతాపం ప్రకటించారు. సహాయకార్యక్రమాలు జరుగుతున్నందున ప్రశాంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. టాంజానియాలోని అతిపెద్దనగరం దార్ ఎస్ సలామ్‌నుంచి ఈ విమానం బుకోబా పట్టణం వస్తోంది. బుకోబా ఎయిర్‌పోర్టులో ల్యాండయ్యే ప్రయత్నంలో ఎయిర్‌పోర్టును ఆనుకుని ఉన్న సరస్సులో కూలిపోయింది.

# ఉత్తరాఖండ్‌లో భూకంపం

## ఇళ్లనుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు

**డెహ్రాడూన్, నవంబరు 6:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఆదివారం ఉదయం భూకంపం సంభవించింది. ఉత్తరాఖండ్‌తోపాటు ఉదయం 8.33 గంటలప్రాం తంలో దేశ రాజధానితోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో రిక్టర్‌స్కేలుపై 4.5 అయాస్కంత తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రజలంతా తమతమ నివాసాల నుంచి బయటకు పరుగులుతీసారు. ఉత్తరకాశీలో ఆదివారం ఉదయం భూకంపం సంభవించిందని సీస్లోజీ కేంద్రం ప్రకటించింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌తోపాటు ఉత్తరకాశీ, బర్కోట్, తెహ్రీ, ముస్సోరిల్లో కూడా భూప్రకంపనలు వచ్చాయి. తెహ్రీకేంద్రంగా ఈ భూకంపంసంభవించింది. సీస్మోలజీ కేంద్రం వివరాలప్రకారం భూకంపం ఐదు కిలోమీటర్ల లోతు, 30.67 అక్షాంశాలు, 78.60 రేఖాంశాల తీవ్రతను కలిగి ఉంది. ఈ భూకం పం కారణంగా ఎలాంటి ప్రాణ,ఆస్థి నష్టంజరగలేదు.ఇండియన్ టెక్టానిక్‌ప్లేట్ నిరంతరం ఉత్తరంవైపు కదులుతుండటంతో హిమాలయాల్లో తరచూ భూకంపాలు వస్తుంటాయి.గతంలో 2015లో దీనికారణంగానే నేపాల్‌దేశంలో భారీభూకంపం సంభవించింది. దీంతో ఎనిమిదివేలమందికిపైగా మృతి చెందినసంగతి తెలిసిందే.

# రష్యాకు డ్రోన్ల సరఫరా నిజమే..!

## ఇరాన్ విదేశాంగమంత్రి హుస్సేన్ అమిర్



**టెహ్రాన్:** రష్యాకు డ్రోన్లు సరఫరా చేసింది వాస్తవమేనని ఇరాన్ తెలిపింది. ఇరాన్ విదేశాంగమంత్రి హుస్సేన్ అమిర్ అబ్దోల్లాహియాన్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య చేపట్టడానికి కొన్ని నెలల ముందే పరిమిత సంఖ్యలో డ్రోన్లు సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. రష్యాకు ఆయుధాలు సరఫరా చేస్తున్నారన్న విమర్శలను గతంలో ఇరాన్ అధికారులు ఖండించారు. ఈ క్రమంలోనే ఇరాన్ మంత్రి మాటలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. ఇటీవల ఉక్రెయిన్ రాజధాని కీవ్‌సహా పలు నగరాలపై రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఇంధన వసతులే లక్ష్యంగా ఆ దాడులు జరిగాయి. రష్యా సైన్యం ఇరాన్ డ్రోన్లను వినియోగిస్తున్నదని ఉక్రెయిన్‌తోపాటు పాశ్చాత్య దేశాలు ఆరోపించాయి. ఆ ఆరోపణల్లో నిజం లేదంటూ ఇరాన్ ఇప్పటిదాకా బుకాయించింది. ఐక్యరాజ్యసమితిలోనూ ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ ఆ ఆరోపణలు నిరాధారమైనవంటూ కొట్టిపారేశారు. ఇప్పుడు ఇరాన్ మంత్రే స్వయంగా అంగీకరించడంతో అంతర్జాతీయంగా ఆ దేశం విశ్వసనీయతను కోల్పోనుంది.

# రాష్ట్రంలో 40 శాతం పప్పు ధాన్యాల సేకరణ

## గతం కంటే 15 శాతం ఎక్కువకు కేంద్రం చర్యలు
## రాష్ట్రంలో తగ్గిన పప్పు ధాన్యాల సాగు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ (వానాకాలం) మార్కెటింగ్ సీజనులో రాష్ట్రాల్లో దిగుబడి అయిన పప్పు ధాన్యాల్లో 40 శాతం మేర కేంద్రం సేకరించనుంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టింది. గత ఏడాది కంటే ఈసారి 15 శాతం ఎక్కువగా సేకరిస్తోంది. గత ఏడాది రాష్ట్రాలు ఉత్పత్తి చేసిన పప్పు ధాన్యాల్లో 25 శాతం మేర కేంద్రం కొనుగోలు చేసింది. అయితే ఈ ఏడాది ఈ సేకరణను పెంచింది. ఇందుకు అనుగుణంగా తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో పప్పు ధాన్యాలు ఏమేరకు సాగు చేశారు, ఏ ఏ పంటలను పండించారు, ఎంత దిగుబడి వస్తుంది, అందులో 40 శాతం మేర తీసుకుంటే ఎంత అవుతుందనే వివరాలను సేకరించాలని కేంద్రం జాతీయ సహకార మార్కెటింగ్ సమాఖ్య (నాఫెడ్)కు సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్రంలో పప్పు ధాన్యాల సాగు, దిగుబడికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను కేంద్రానికి సమర్పించింది. కాగా తెలంగాణలో వానాకాలం సీజనులో పప్పు ధాన్యాల సాగు తగ్గింది. గత ఏడాది కంటే పప్పు ధాన్యాల సాగును పెంచాలని వ్యవసాయ శాఖ పట్టుదలతో ప్రయత్నం చేసినా రైతాంగంలో స్పందన కనిపించ లేదు. దీంతో ప్రస్తుత వానాకాలం సీజనులో గత ఏడాది ఇదే సమయంలో సాగైన విస్తీర్ణం కంటే తగ్గింది. వ్యవసాయ అధికారుల వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పప్పు ధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం 10,36,198 ఎకరాలు కాగా వానాకాలం పంట సమయం ముగిసిన నాటికి 64 శాతం మేర 6,59,202 ఎకరాల్లో కంది, పెసర, మినుము, ఉలవలు తదితర పప్పు ధాన్యాలను రైతులు సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 9,12,785 ఎకరాల్లో పప్పుధాన్యాలు సాగయ్యాయి. కాగా ఈ వానాకాలం సీజనులో ఇంత వరకూ కంది 5,62,007 ఎకరాల్లోను, పెసర 66,869 ఎకరాలు, మినుములు 29,578 ఎకరాల్లోను, ఉలవలు 376 ఎకరాల్లో, బొబ్బర్లు, అనుములు 362 ఎకరాల్లో సాగయ్యాయి. గత ఏడాది ఇదే కాలానికి కంది 7,71,217 ఎకరాలు, పెసర 89,139 ఎకరాల్లోను, మినుములు 47,730 ఎకరాల్లోను, బొబ్బర్లు, అనుములు 3,681 ఎకరాల్లో సాగయ్యాయి.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## భారత్ జోడో గర్జనను విజయవంతం చేయాలి: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, నవంబరు 6, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండల పరిధిలోని మేనూరు గ్రామంలో సోమవారం నిర్వహించనున్న భారత్ జోడో గర్జనను విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్రకు అద్భుతమైన స్పందన వస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికి భరోసా కల్పిస్తూ ఈ యాత్ర సాగుతుందన్నారు. భారత్ జోడో యాత్ర చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని తెలిపారు. ఈడీ, సీబీఐ దాడులు చేసినా, తన ప్రాణానికి ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన రాహుల్ గాంధీ వెనుకడుగు వేయలేదన్నారు.

కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. దేశ ప్రయోజనాల కోసమే రాహుల్ గాంధీ ఈ పాదయాత్ర చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ యాత్రకు పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలుపుతూ పాదయాత్రలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే నెలకొన్ని క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు భరోసా కల్పించేందుకే రాహుల్ గాంధీ ఈ పాదయాత్ర చేపట్టినట్లు వివరించారు. భారత్ జోడో యాత్ర సోమవారం సాయంత్రం తెలంగాణ నుండి మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుందని తెలిపారు.

తెలంగాణలో ఈ పాదయాత్ర నిర్వహించినందుకు కృతజ్ఞతగా భారత్ జోడో గర్జన సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు తెలంగాణలోని 119 నియోజవర్గాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క, మదుయాష్కీగౌడ్, సురేష్ షెట్కార్, శ్రీధర్‌బాబు, సుబ్బిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సమ్మాన్ యోజనకు రేషన్‌కార్డు తప్పనిసరి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికిగాను ఇక నుండి విధిగా రేషన్ కార్డు కావాల్సి ఉంటుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం తాజాగా మార్పులు చేసింది. ఇప్పటి వరకూ రేషన్ కార్డు అవసరం లేకుండా భూమి పత్రాలు, ఇతర గుర్తింపు కార్డులును రైతులు దాఖలు చేస్తే సరిపోయేది. అయితే తాజాగా రేషన్ కార్డు తప్పనిసరి చేసింది. మరోపక్క ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద తెలంగాణలో 89 శాతం మంది రైతులకు లబ్ది చేకూరుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రం మొత్తం మీద పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి 35.16 లక్షల మంది అర్హులైన రైతులు ఉన్నారు. మిగిలినవారు ప్రభుత్వ ఉద్యోగాలు చేయడం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, ధనవంతులు, ఆదాయపు పన్ను కడుతున్న తదితర అనర్హులు ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ కింద వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం ఒక్కో రైతుకు ఏడాదికి 6 వేల రూపాయలను విడతకు 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తోంది.

## కామన్ పిజి ప్రవేశపరీక్షలో సూపర్‌న్యూమరీ సీట్లకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)- 2022లో సూపర్‌న్యూమరీ సీట్ల కోసం ఈ నెల 11 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్‌న్యూమరీ సీట్లలో సీఏపీ, ఎన్‌సీసీ, పీహెచ్ కేటగిరిలకు చెందిన అభ్యర్థులకు ఈ నెల 11 నుంచి 13 వరకు ఉస్మానియా యూనివర్సిటీలోని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నెల 11న సీఏపీ అభ్యర్థులకు 12, 13న ఎన్‌సీసీ వారితోపాటు పీహెచ్‌సీ వారికి కూడా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు.

## పిఆర్ ఆగ్రోస్ వారి క్లోరోఫైరీఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** మెస్సర్స్ పిఆర్ ఆగ్రో కెమికల్స్ కంపెనీకి చెందిన క్లోరోఫైరీఫాస్‌పై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకుంది. బ్యాచ్ నెంబర్ సిఎల్‌ఎస్2కె2101 అనే ఈ క్రిమిసంహారిక పురుగు మందు రాజేంద్రనగర్ పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని గురువారం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్యాచ్‌కు చెందిన క్లోరోఫైరీఫాస్‌ను విక్రయించడం, నిల్వ చేయడాన్ని నిలిపివేసినట్లు వెల్లడించారు.

# మునుగోడు ఉపఎన్నిక ఓటమి బిజెపికి గుణపాఠం



- రాజగోపాల్‌రెడ్డి.. దిగజారుడు మాటలు మానుకో
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ ఓటమి చెందడం ఆ పార్టీకి చెంపపెట్టు లాంటిదని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మునుగోడులో గెలవడానికి బీజేపీ పడరాని పాట్లన్ని పడిందన్నారు. కమ్యూనిస్టులు బపరిచిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డిని గెలిపించిన మునుగోడు ప్రజలకు సీపీఐఎం తరపున అభినందనలు తెలిపారు. ఓటమి బాధతో బీజేపీ అభ్యర్థి కోటమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవిస్తున్నాని చెబుతూనే ఎన్నికలు అక్రమంగా జరిగాయని. కమ్యూనిస్టులు అమ్ముడుపోయారని అవాకులు, చెవాకులు పేలడం తగదని తమ్మినేని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. సీపీఐఎం రాష్ట్ర కార్యాలయమైన ఎంబీ భవన్‌లో ఆదివారం తమ్మినేని మీడియాతో మాట్లాడారు. మునుగోడులో గెలిచి వచ్చే సాధారణ ఎన్నికల్లో తామే ప్రధాన ప్రత్యర్థి అనే సంకేతాన్ని పంపాలని కలలు గన్న బీజేపీ ఎత్తుగడలను ప్రజలు తిప్పికొట్టారన్నారు. అక్రమ మార్గంలో గెలిచేందుకు బీజేపీ ఎన్నో ఎత్తులు వేసిందని విమర్శించారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను బీజేపీ అప్రజాస్వామికంగా అనేక రాష్ట్రాల్లో కూల్చేసిందని.. తెలంగాణలో కూడా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వాన్ని కూలగొట్టాలని నిస్సిగ్గుగా ప్రయత్నించిందని ఎద్దేవా చేశారు. ఆ కుట్ర కాస్త బట్టబయలు కావడంతో రాష్ట్ర ప్రజలు ఇలాంటి తప్పుడు పద్దతులను సహించబోరంటూ ఓటు ద్వారా తమ తీర్పును చెప్పారని తమ్మినేని చెప్పారు. రూ. 18వేల కోట్ల కాంట్రాక్ట్‌కు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అమ్ముడుపోయి ఈ ఎన్నికలను తీసుకొచ్చారని ప్రజలు అర్థం చేసుకున్నారని తమ్మినేని వీరభద్రం తెలిపారు.

**వచ్చేసారి రాజగోపాల్‌రెడ్డికి ఇన్ని ఓట్లు రావు: కూనంనేని**

మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీకి, ప్రధాని మోడీకి, ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉప ఎన్నికలో ప్రధాని మోడీ, బీజేపీతోపాటు రాజగోపాల్‌రెడ్డి నైతికంగా, భౌతికంగా, సాంకేతికంగా ఓడిపోయారని అన్నారు.

## రైతులకు అందుబాటులో మూడు కొత్త వంగడాలు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రస్తు యాసంగి సీజనుకు గాను కొత్తగా మూడు వంగడాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 3202 నువ్వు రకం, పెద్దపల్లి జిల్లా కూనారం వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూపొందించిన కేఎన్‌ఎం 7048 (తెలంగాణ రైస్ -6), కేఎన్‌ఎం 6965 (తెలంగాణ రైస్ 7) రకాలను భారత వ్యవసాయ పరిశోధన మండలి గుర్తించి వాటిని నోటిఫై చేసింది. వరిలో ఈ రెండు రకాలు దొడ్డు గింజ కలిగి ఉండగా, నువ్వు రకం అధిక దిగుబడిని ఇస్తుందని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. వీటితోపాటు పొలాస పరిశోధన కేంద్రంలో రూపొందించిన జేసీఎస్ 1020 నువ్వు రకం, జేజీఎల్ 28545, జేజీఎల్ 27356 వరి రకాలను అధికారికంగా విడుదల చేసేందుకు సిఫారసు చేసింది.

## ఎస్‌బిఐ అగ్నిప్రమాదంతో రూ.15 లక్షల ఆస్తి నష్టం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** ఎస్‌బిఐలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటనలో దాదాసే 15 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిింది. బ్యాంకు అధికారవర్గాల వివరాల ప్రకారం రోజు మాదిరిగానే సిబ్బంది విధులు ముగించుకుని రాత్రి బ్యాంకుకు తాళాలు వేసి వెళ్లిపోయారు. తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో బ్యాంకులో అగ్ని ప్రమాదం సంభవించి ఫైర్ అలారం మోగింది. దీంతో అప్రమత్తమైన బ్యాంకు వద్దగల వాచ్‌మెన్ మేనేజరుకు సమాచారం అందించారు. దీంతో మేనేజరు ఫైర్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. అక్కడకు చేరుకుని ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో కంప్యూటర్లు, క్యాష్ కౌంటింగ్ మిషన్లు, సోఫాసెట్లు, సిసిటీవీ కెమెరాలు తదితర సమాగ్రి దగ్ధమయ్యాయి. అయితే రికార్డులు, నగదుకు మాత్రం ఎలాంటి నష్టం సంభవించలేదు.

# ఉపాధ్యాయలకు పదోన్నతులు, బదలీలు చేపట్టాలి

## స్వాజ్ కేసులను వెంటనే పరిష్కరించాలి
## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ.. బదలీలు చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం సంఘం రాష్ట్ర ఎన్నికలు జరిగాయని.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం 2022 నుంచి 2025 వరకు కొనసాగే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన నవాతు సురేష్ తెలిపారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా నవాతు సురేష్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర ఎన్నికల అధికారి పాలేటి వెంకట్రావు తెలిపారు. రాష్ట్ర సహాధ్యక్షులుగా నరేంద్రరావు, పాపిరెడ్డి, ఉషారాణి.. అదనపు ప్రధాన కార్యదర్శిగా బండి రమేష్, పెంటయ్య, రామకృష్ణారెడ్డి కోశాధికారిగా లక్ష్మీకాంతారావు ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం 2022 సంవత్సరం నుంచి 2025 వరకు కొనసాగనుంది. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ షెడ్యూల్‌ను జారీ చేయాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. అలాగే బదలీలు చేపట్టాలన్నారు. 317 జీవో మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులను ఆదుకోవాలన్నారు. 14 జిల్లాల్లో బ్యాన్ చేసిన స్పౌజ్ కేసులను పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలపై తీర్మానాలు చేసినట్టు వారు తెలిపారు.

## సిటీ కేడర్ పోస్టులను మల్టీజోన్-2లో కలపొద్దు

### లోకల్ కేడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు-2018లో సిటీ కేడర్ పోస్టులను మల్టీజోన్-2లో కలపడం వల్ల హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని లోకల్ కేడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ పేర్కొంది. కాబట్టి సిటీ కేడర్ పోస్టులను మల్టీజోన్-2లో కపకుండా ఉండాలంటే అందుకు పోరాటం చేయాలని.. అందులో భాగంగా రానున్న హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ఎస్ రవీందర్‌ను బరిలో దింపనున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వీరాచారి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రవీందర్‌కు మద్ధతు ఇవ్వాలని తీర్మానించినట్టు తెలిపారు. వారు గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు చేసిన సేవలకు గానూ వారిని ఎమ్మెల్సీ అభ్యర్థింగా ప్రకటించినట్టు చెప్పారు. ఇంటర్మీడియట్‌లో లెక్చరర్ పోస్టులకు ఫీడర్ కేటగిరి ..స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్న వారికి అవకాశం. దీనిని తొలగించిన నేపథ్యంలో దీనిని సుప్రీంకోర్టు వరకు వెళ్లి సాధించిన వ్యక్తి ఎస్ రవీందర్ అని గుర్తు చేశారు.

# రాహుల్ పాదయాత్రకు 60 రోజులు పూర్తి

## నేడు తెలంగాణ నుంచి మహారాష్ట్రలోకి ప్రవేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,ఎంపీ రాహుల్‌గాంధీ సెప్టెంబర్ 7వ తేదీన కన్యాకుమారి నుంచి చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం నాటికి 60వ రోజుకు చేరుకుంది. తమిళనాడు, కేరళ,కర్ణాటక,ఆంధ్రప్రదేశ్‌లలో భారత్ జోడో యాత్ర ముగిసింది. ఇక సోమవారంనాటితో తెలంగాణ నుంచి మహారాష్ట్రలో భారత్ జోడో యాత్ర ప్రవేశించనుంది. ఆ యాత్ర అక్టోబర్ 23న కర్ణాటక నుంచి తెలంగాణలోకి ప్రవేశించింది. రాష్ట్రంలో సాగిన యాత్రకు పండుగల నేపథ్యంలో 4 రోజుల విరామం దొరికింది. తెలంగాణలోని 19 అసెంబ్లీ,7 పార్లమెంట్ నియోజకవర్గాల్లో మొత్తం 375 కిలోమీటర్ల మేర యాత్ర సాగింది. ఆదివారం ఉదయం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో రాహుల్‌గాంధీ 60వ రోజు భారత్ జోడో పాదయాత్ర ప్రారంభించారు. చింతల్ లక్ష్మాపూర్‌లో మధ్యాహ్నం విరామం కంటే ముందు ఆయన టిపిసిసీ చీఫ్ రేవంత్‌రెడ్డి,ఇతర రాష్ట్రాల నాయకులతో కలిసి అల్లాదుర్గంలోని వివిధ ప్రాంతాల మీదుగా నడిచారు. పాదయాత్ర సందర్భంగా రాహుల్ పలు వర్గాల ప్రజలతో ముచ్చటించారు. రోడ్డుకు ఇరువైపులా నిలబడిన వారి వైపు చేతులు ఊపుతూ ఉత్సాహంగా ముందుకు సాగారు. తనతో సెల్ఫీలు దిగాలని కొందరు యువకులు చేసిన రిక్వెస్ట్‌ని కాదనకుండా వారితో ఫోటోలు,సెల్ఫీలు దిగారు. వివిధ సంఘాల ప్రతినిధులతో కొద్దిసేపు సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక సాయంత్రం నారాయణఖేడ్‌లోని నిజాం అండర్‌పాస్ వద్ద పాదయాత్ర తిరిగి ప్రారంభమై మహదేవపల్లిలో ముగియనుంది. కామారెడ్డి జిల్లా జుక్కల్ రాహుల్ రాత్రి బస చేయనున్నారు. భారత్ జోడో యాత్ర సోమవారం మహారాష్ట్రలో ప్రవేశించనుంది. కాగా, ప్రముఖ



న్యాయవాది, సామాజిక కార్యకర్త భరత్ భూషణ్ పాదయాత్రలో రాహుల్‌గాంధీతో కలిసి పాల్గొన్నారు. రాహుల్‌కు మద్దతు ఇచ్చారు. రాజకీయ కార్యకర్త యోగేంద్ర యాదవ్ కూడా కలిసి నడిచారు. కాగా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మంద కృష్ణ మాదిగ కూడా పాదయాత్రలో రాహుల్‌గాంధీని కలుసుకున్నారు. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణకోసం తమ సంస్థ దీర్ఘకాలంగా పోరాటం చేస్తోందని,పెండింగ్‌లో ఉన్న డిమాండ్ గురించి రాహుల్‌కు మంద కృష్ణ వివరించారు. బిజెపి,ఆర్‌ఎస్ఎస్ వ్యాప్తి చేస్తున్న ద్వేషం... హింసను వ్యతిరేకిస్తూ ప్రజలను ఏకం చేయడానికి రాహుల్‌గాంధీ చేస్తున్న పాదయాత్ర శ్రీనగర్‌లో ముగియనుంది. 3,750 కిలోమీటర్లు సాగి 12 రాష్ట్రాల మీదుగా రాహుల్ యాత్ర కొనసాగనుంది.

## ఘనంగా శ్రీచైతన్య కో- ఫౌండర్ ఝాన్సీలక్ష్మీబాయి జన్మదినోత్సవం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** శ్రీచైతన్య విద్యా సంస్థల కో-ఫౌండర్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన శుభసందర్భంగా శ్రీచైతన్య-ఎన్‌టీఆర్ ట్రస్ట్- జీవన్‌దాన్(తెలంగాణ)- మెడికవర్ హాస్పిటల్స్ సంయుక్తంగా రక్తదానం మరియు అవయవదానం కార్యక్రమం ఆదివారం మియాపూర్ శ్రీచైతన్య ఫ్యూచర్‌పాత్‌వే స్కూల్‌లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయితోపాటు ముఖ్య అతిథులుగా తెలంగాణ



రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు సీహెచ్ మల్లారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడీ గాంధీ, మాధాపూర్ డీసీపీ శిల్పవల్లి పాల్గొని డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఈ సేవా కార్యక్రమాన్ని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలోన శ్రీచైతన్య అకడమిక్ డైరక్టర్ సీమ, డైరక్టర్ శ్రీధర్, వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్, ఆర్గాన్ డోనేషన్ సంబంధించి జీవన్‌దాన్ తెలంగాణ ఇంఛార్జ్ డాక్టర్ స్వర్ణలత, నెఫ్రాలజిస్టు డాక్టర్ పీఎస్ వలీ, మెడికవల్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ మాతా ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీచైతన్య అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది దేశవ్యాప్తంగా వేలాదిమంది పాల్గొన్న ఈ సేవా కార్యక్రమంలో 1850 మందికిపైగా రక్తదానం చేయగా పలువురు అవయవదాన ప్రతిజ్ఞ చేసి తమ సేవా నిరతి చాటుకున్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి బర్త్‌డేని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారిందని తెలుపుతూ.. అందుకు సహకరించిన వారికి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం, అవయవాలు ఎంత అవసరమో మనందరికీ తెలుసనీ, ఈ ప్రయత్నం కొందరికైనా సహాయపడుతుందని ఆశిస్తూ ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో పాలు పంచుకున్న శ్రీచైతన్య కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వానాకాలంలో 30 లక్షల బేళ్లకే పత్తి పరిమితం



- మూడేళ్లుగా పడిపోతున్న పత్తి దిగుబడి
- తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటున్న చేలు
- కష్టాల కడలిలో తెల్లబంగారం రైతులు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతోంది. ఈ వానాకాలం సీజనులో 30 లక్షల బేళ్లకే పత్తి దిగుబడి పరిమితం అవుతుందని అంచనా. రాష్ట్రంలో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్ర స్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తి చేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వానాకాలంలో రాష్ట్రం మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాలోలన పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. గత ఏడాది కంటే ఈ సారి మూడు లక్షల ఎకరాలు పెరిగినా భారీ వర్షాలు, తెగుళ్లతో దిగుబడి తగ్గ నుందని అధికారవర్గాల అంచనా. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 50 వేల ఎకరాల్లో పత్తి సాగైంది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 25 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. దీనికి తగినట్లుగా ఈ వానాకాలం సీజను జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి. అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి.

విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుకు మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈ సారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. కాగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా రాష్ట్రంలో పత్తి సాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీ రంగు పురుగు ప్రభావం తదితర కారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది.

ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5 క్వింటాళ్లు కూడా రాలేదని అధికారులు లెక్క తేల్చారు. 2021-22 వానాకాలం సీజనులో రాష్ట వ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయ్యింది. ఒక బేలుకు 5.50 క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం.



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న రాహుల్‌గాంధీ

# హుషారుగా సాగిన రాహుల్‌గాంధీ జోడో యాత్ర

## సదరు ఉత్సవాల్లో పాల్గొన్న రాహుల్

### కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**పెద్దశంకరంపేట, నవంబరు 6, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి వద్ద రాహుల్ గాంధీకి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు సంజీవ్‌రెడ్డితో పాటు ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్‌లు ఉత్సాహంగా పాల్గొన్నారు. నియోజకవర్గం నుండి పాదయాత్రలో పాల్గొనేందుకు వచ్చిన కార్యకర్తలు, యువకులు జాతీయ జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ హోరెత్తించారు. స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన సదరు ఉత్సవాల్లో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అనంతరం రోడ్డు ప్రక్కనే ఉన్న కోయిలకొండ యాదగిరి అనే సామాన్యుడి ఇంట్లోకి వెళ్లి ఛాయ్ త్రాగారు. ఆయన మనుమడు కార్తికేయకు బ్రేన్‌లో వాటర్ వచ్చిందని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకొని ఆయనకు వైద్యం అందించేందుకు కార్పోరేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో ఉత్సాహంగా అభివాదాలు చేశారు. యాత్ర పొడువన కాంగ్రెస్ ముఖ్య నేతలతో సహా కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీతో కలిసి నడిచారు. రాహుల్ గాంధీని చూసేందుకు ప్రజలకు రోడ్డుకు ఇరువైపులా నిల్చొని అభివాదం చేశారు. పాదయాత్ర మధ్యలో కమలాపూర్ వద్ద సింగరేణి కార్మికులు, బీడీ కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కమలాపూర్ శివారులో విశ్రాంతి కోసం బస చేశారు. ఇక్కడి నుండి సంగారెడ్డి జిల్లా నిజాంపేట వైపు పాదయాత్ర కొనసాగింది.

# బెంగాల్‌లో బిజెపి నేతల కొట్లాట!

## పార్టీ కార్యాలయంలోనే కిందపడేసి పిడిగుద్దులు

**కోల్‌కతా, నవంబరు 6:** బెంగాల్‌లో బిజెపి నేతపై సొంత పార్టీకి చెందిన మరో నేత దాడి చేసిన ఘటన జరిగింది. మిద్నపూర్‌లోని బిజెపి కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన ఈ ఘటన దృశ్యాలు సిసిటివిలో రికార్డయ్యాయి. బిజెపి మండలాధ్యక్షుడు ఠాకూర్‌దాస్‌మిడ్డా పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అదే సమయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ గుచైత్ జెండాల కోసం అక్కడికి చేరుకున్నారు. గతంలో చేసిన ఖర్చుల లెక్కలు చూపాలని ఠాకూర్‌దాస్ ఆయన్ని అడిగారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగింది. ఆవేశంతో ఊగిపోయిన ఠాకూర్..శంకర్‌ను లాగి పడేశారు. ఆ తర్వాత శంకర్ ముఖంపై పిడిగుద్దులు గుద్దారు. దాంతో, అక్కడ ఉన్న బిజెపి కార్యకర్తలు జోక్యం చేసుకొని గొడవ సద్దుమణిగేలా చేశారు. ఈ గొడవంతా సిసిటివిలో రికార్డయి, ఆ తర్వాత సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిసిటివి ఫుటేజ్ చూసిన టిఎంసి నేతలు బిజెపి సంస్కృతి ఇదేనంటూ విమర్శలు సంధించారు. ఈ ఘటనపై శంకర్ గుచైత్ మాట్లాడుతూ.. సిసిటివి ఫుటేజీని తమ పార్టీ పెద్దలకు పంపిస్తానని తెలిపారు.

# మునుగోడులో కారు జోరు

≫ తమ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించి, సర్వశక్తుల్ని ధారపోశాయి. దేశ రాజకీయాల్లోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్న ఈ ఉపఎన్నికల్లో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని గెలిపించుకుని తమ సత్తా చాటాలని బిజెపి తీవ్ర ప్రయత్నాలు చేయగా, సిఎం కెసిఆర్ తన వ్యూహాలతో ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి డిపాజిట్ కోల్పోగా, టిఆర్ఎస్–బిజెపి మధ్య సాగిన ఈ ఉత్కంఠ పోరులో కారు'పార్టీ విజయానికి దోహదం చేసిన అంశాలు కీలకంగా మారాయి.

**ముందు నుంచే పక్కా ప్లాన్...**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరి పదవికి రాజీనామా చేస్తారని, ఉప ఎన్నికలు వస్తాయన్న అంచనాలతో కొన్ని నెలల ముందు నుంచే టిఆర్ఎస్ మునుగోడుపై దృష్టి కేంద్రీకరించింది. 2018 ఎన్నికల్లో కోల్పోయిన ఈ స్థానాన్ని తిరిగి సొంతం చేసుకోవాలన్న కసితో బరిలో దిగింది. గతంలో దుబ్బాక, హుజురాబాద్‌లో ఎదురైన అనుభవాలను గుణపాఠంగా తీసుకుని పక్కా వ్యూహంతో అడుగులు వేసింది. ఈ సీటును అనేక మంది నేతలు ఆశించినప్పటికీ వాళ్ళను కాదని 2014లో ఇక్కడ గెలుపొందిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డినే అభ్యర్థిగా రంగంలోకి దించింది.

**వామపక్షాల మద్దతు...**

మునుగోడులో విజయం సాధించి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా మారాలన్న బిజెపి నేతల ఆశలపై సిఎం కెసిఆర్ వ్యూహాలు నీళ్ల చల్లాయి. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో సిఎం కెసిఆర్ ఆగస్టు 20న అక్కడ ఏర్పాటు చేసిన ప్రజాదీవెన సభలో కమ్యూనిస్టులతో పొత్తును ప్రకటించడం టిఆర్ఎస్ పార్టీ విజయానికి బాగా కలిసి వచ్చిందనే చెప్పాలి. ఒకప్పుడు నల్లగొండ జిల్లా కమ్యూనిస్టులకు కంచుకోటలా ఉండేది. ఈ నియోజకవర్గంలో గతంలో వామపక్షాలు ఐదు సార్లు విజయం సాధించాయి. ప్రస్తుతం వామపక్షాలు బలహీనపడినా ఇక్కడ సిపిఎం,సిపిఐలకు గణనీయమైన ఓట్లు ఉన్నాయి.

**అభివృద్ధి పథకాలు... పోల్ మేనేజ్‌మెంట్**

మునుగోడులో భారీ సంఖ్యలో మంత్రులు,ఎమ్మెల్యేలను మోహరించి రాష్ట్రంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలను చూపించి టిఆర్ఎస్ ఓట్లు అడిగింది. మిషన్ భగీరథ,రైతుబంధు,దళితబంధు,కళ్యాణలక్ష్మి,రైతుబీమా తదితర పథకాలన్నింటినీ ప్రచారంలో భాగంగా చేసుకోవడంతో పాటు పోలింగ్ దగ్గరపడుతున్న సమయంలో చేపట్టిన పక్కా పోల్ మేనేజ్‌మెంట్ ఆ పార్టీకి బాగా కలిసి వచ్చింది. దేశంలోనే భూగర్భ జలాల్లో ఫ్లోరిన్ ఎక్కువగా ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం. ఈ ఫ్లోరైడ్ రక్కసిని పారదోలడానికి సిఎం కెసిఆర్ మిషన్ భగీరథను నల్లగొండ జిల్లా నుంచే ప్రారంభించారు. గత నాలుగైదేళ్లలో ఒక్క ఫ్లోరైడ్ కేసు కూడా నమోదు కాలేదు.

**రూ.18వేల కోట్ల కాంట్రాక్టు అంశం**

రాజగోపాల్‌రెడ్డి రూ.18వేల కోట్ల కాంట్రాక్టు కోసమే కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరారని, ఆయన వ్యక్తిగత లాభం కోసమే ఈ ఎన్నికలు వచ్చాయని ఆరోపిస్తూ టిఆర్ఎస్ జోరుగా ప్రచారం చేసిది. దీనికి తోడు మంత్రులు,ఎమ్మెల్యేంతా ఇదే అంశాన్ని ప్రధాన అస్త్రంగా మలుచుకుని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంట్రాక్టుల పేరిట ఇవ్వాలనుకున్న ఆ రూ.18వేల కోట్లు మునుగోడు అభివృద్ధి కోసం ఇస్తామని మోడీ,అమిత్‌షా హామీ ఇస్తే తాము ఉప ఎన్నిక నుంచి వైదొలుగుతామని కూడా మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్ చేశారు.

**టిఆరెస్ ఎమ్మెల్యేలకు ఎర వ్యవహారం**

టిఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ఢిల్లీకి చెందిన వ్యక్తులు ప్రయత్నించారన్న ఆరోపణలు వ్యవహారం కూడా మునుగోడు ఉప ఎన్నికపై ప్రభావం చూపిందని చెప్పవచ్చు, ఇటీవల వెలుగులోకి వచ్చిన ఎమ్మెల్యేల కొనుగోలుకు బేరసారాల వీడియో, ఆడియోలు సామాజిక మాధ్యమాల్లో,మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి.

# జపాన్‌పై అణుదాడిని గుర్తు చేసిన పుతిన్

- ఉక్రెయిన్‌పై అణుదాడికి సంకేతమా..?
- పాశ్చాత్య దేశాల ఆందోళన

**మాస్కో, నవంబరు 6 :** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు చివరికి అణుదాడితో ముగియనున్నాయా..? అన్న అనుమానాలకు తావిచ్చేలా పుతిన్ తాజా వ్యాఖ్యలున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్‌తో జరిపిన పుతిన్ తాజా సంభాషణలో రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై జరిగిన అణుదాడి గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. యుద్ధంలో గెలిచేందుకు ప్రధాన నగరాలపైనే దాడి చేయాల్సి న అవసరం లేదంటూ..జపాన్‌పై జరిగిన అణుదాడిని పుతిన్ గుర్తు చేయడం దేనికి సంకేతమన్న అనుమానాలకు తావిస్తోంది. ఉక్రెయిన్ సైన్యం లొంగి పోవడం గానీ, రష్యా విధించిన షరతులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అంగీకరించడంగానీ కనిపించక పోవడంతో పుతిన్ తీవ్ర నిర్ణయం తీసుకునే అవకాశాలు లేకపోలేదని పాశ్చాత్య దేశాలు అంచనా వేస్తున్నాయి. ఉక్రెయిన్‌పై యుద్ధం ముగించేందుకు అణ్వస్త్రాలను ప్రయోగించే అవకాశమున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రష్యాను కాపాడుకునేందుకు అన్ని వనరులనూ వినియోగిస్తామన్న పుతిన్ గత వ్యాఖ్యలు కూడా అవసరమైతే అణుదాడికీ సిద్ధమన్న సంకేతాలిచ్చాయి.



ప్రపంచంలోనే మొదటిసారిగా రెండో ప్రపంచ యుద్ధకాలంలో 1945 ఆగస్టులో జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిలపై అమెరికా అణుబాంబులను ప్రయోగించింది. ఆ దాడుల్లో లక్షలమంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో, జపాన్ లొంగిపోతున్నట్లు ప్రకటించింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం అణ్వాయుధాల వినియోగంపై ప్రపంచ మేధావుల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఏ దేశమూ మరోసారి అణుబాంబులను యుద్ధాల్లో వినియోగించలేదు. ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ మధ్య పోరు చివరికి ఎటు దారితీస్తుందోనన్న ఆందోళన మొదటి నుంచీ వ్యక్తమవుతూనే ఉంది.

# ఉమ్మడి నల్లగొండలో మూడు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్‌కే పట్టం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** మునుగోడు బై ఎలక్షన్‌లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై 10,309 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అయితే,2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు ననియోజవర్గాలకు ఉప ఎన్నికలు రాగా... ఆయా ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం సాధించింది.

కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లోక్‌సభకు ఎన్నిక కావడంతో హుజూర్‌నగర్‌లో ఎన్నిక రాగా, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భార్య పద్మావతి బరిలోకి దిగగా, టిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి 43,359 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆ తర్వాత నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన నోముల నర్సింహయ్య మృతి చెందగా ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఉప ఎన్నికల్లో నోముల నర్సింహయ్య కుమారుడు నోముల భగత్ 18,804 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాగా, సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జానారెడ్డి రెండో స్థానానికే పరిమితమయ్యారు. ఇప్పుడు మునుగోడు ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 10,309 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. మొన్నటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 12 నియోజకవర్గాలు ఉండగా, ఇందులో 11 టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తుండగా, తాజాగా మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడంతో...12 నియోజకవర్గాలతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా గులాబీ పార్టీకి కంచుకోటగా మారింది.

# కెసిఆర్ నేతృత్వంలో దేశ రాజకీయాల్లో మార్పునకు నాంది

## మునుగోడు ఫలితంపై ఆర్థిక, వైద్యఆరోగ్య మంత్రి హారీశ్‌రావు వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలిచిన అనంతరం రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేశ రాజకీయాల్లో మార్పునకు ఈ ఫలితం నాంది పలికిందని వ్యాఖ్యానించారు. ఆదివారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజానీకం ఎవరి పక్షాన ఉందో ఈ ఉప ఎన్నిక ద్వారా స్పష్టమైందని తెలిపారు. మునుగోడు ప్రజలు బిజెపి కుట్రలను ఛేదించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి,బిజెపి కుట్రలకు మధ్య కొనసాగుతున్న పోరాటంలో మునుగోడు ఓటర్లు టిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. మున్ముందు ప్రజలంతా ఇదే స్ఫూర్తిని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు మునుగోడు ఉప ఎన్నిక ఫలితం నేపథ్యంలోట్వీట్ చేశారు. కెసిఆర్ వెంటే తెలంగాణ ఉందంటూ మంత్రి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఓ ఫోటోను కూడా ట్వీట్ చేశారు. ఇక మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా దూసుకెళ్తోంది. బిజెపి రెండో స్థానంలో ఊగిసలాడుతోంది. కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోయింది. ప్రతి రౌండ్‌లోనూ టిఆర్ఎస్ పార్టీ అధిక్యం ప్రదర్శించింది. ప్రత్యర్థుల ఆశలను చిత్తు చేస్తోంది... అధికార పార్టీ' అని పేర్కొన్నారు.

# కౌంటింగ్ తీరును తప్పుపట్టిన బిజెపి నేతలు

## సిఇఒకు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఫోన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి కౌంటింగ్ తీరును బిజెపి నేతలు తప్పుపట్టారు. ఉప ఎన్నిక సందర్భంగా ఫలితాల తీరు అనుమాస్పదంగా ఉందని,జాప్యం జరుగుతుందని సిఈఓకు ఫోన్ చేశారు. ఫలితాల జాప్యం జరుగుతుందని కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ఫోన్ చేశారు.రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడిలో జాప్యం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ఎందుకు ఫలితాలు వెల్లడించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. కాగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోన్ చేసిన 10నిమిషాలలోనే నాలుగురౌండ్ల ఫలితాలను సిఈఓ అప్‌లోడ్ చేసినట్లు సమాచారం. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సైతం ఫోన్‌చేశారు.

ఫలితాల వెల్లడిలో సిఈఓ తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. టిఆర్ఎస్ ఆధిక్యంలోకి వస్తే తప్ప రౌండ్‌ల వారీగా ఫలితాలను అప్‌లోడ్ చేయడంలేదన్నారు. బిజెపి లీడింగ్‌లోకి వచ్చినా వెల్లడించడం లేదన్నారు. మొదటి రెండు రౌండ్ల తరువాత మూడు, నాలుగు రౌండ్‌ల ఫలితాలను అప్‌డేట్ చేసేందుకు గత జాప్యానికి కారాణాలంటేంటో సిఈఓ చెప్పాలన్నారు. ఎన్నికల ఫలితాల వెల్లడిలో ఎన్నడూ లేనంత ఆలస్యం ఇప్పుడే ఎందుకు జరుగుతోదని ప్రశ్నించారు.

మీడియా నుంచి తీవ్రమైన ఒత్తిడి వస్తే తప్ప రౌండ్ల వారీగా ఫలితాలున్న ఎందుకు వెల్లడించడం లేదన్నారు. ఫలితాల విషయంలో ఏ మాత్రం పొరపాటు జరిగినా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావులు సైతం ఫోన్ చేసి ఫలితాల జాప్యం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డెక్కిన రైతన్న

## పార్టీలకతీతంగా ధర్నా, రాస్తారోకో

### మద్దతు పలికిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**గండేపల్లి, నవంబరు 6, ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగోలు చేసే నాథుడే లేక.. ప్రభుత్వం పట్టించుకోక..ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడుకో లేక.. తమ సమస్యలను పరిష్కరించాలంటూ కాకినాడ జిల్లా గండేపల్లి మండలానికి చెందిన రైతులు జెడ్ రాగంపేట వద్ద జాతీయ రహదారిపై బైఠాయించారు. తాము పండించిన పంట లను తక్షణం కొనుగోలు చెయ్యాలని జిల్లా అధికారులు తరలివచ్చి తమకు హామీఇచ్చేంతవరకూ రోడ్డు పైనుండి లేచేదే లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతులకు అన్ని విధాలా భరోసా కేంద్రాల ద్వారా భరోసా ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినా ప్రకటనలకే పరిమితమయ్యాయి తప్ప ఎక్కడా అమలు కావడం లేదని విమర్శించారు. జాతీయ రహదారిపై ధాన్యం బస్తాలను పెట్టి రోడ్డుపై బైఠాయించి సుమారు గంటకు పైగా రైతులు కూర్చుని ఉండటంతో ఇరువైపులా పది కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ స్తంభించింది. ఇదే సమయంలో రాజమండ్రి నుండి అయ్యన్న పాత్రుడుకు సంఘీభావం తెలిపేందుకు అటుగా వెళ్తున్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రైతులకు సంఘీభావం తెలుపుతూ తక్షణమే ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చెయ్యడంతో పాటు పామాయిల్, ధాన్యంలను సరైన మద్దతు ధర కల్పించి పది రోజుల్లోనే సొమ్ములు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మద్దతుతో రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరిన్ని నినాదాలు చేశారు. ఇదే సమయంలో అక్కడకు పోలీసులు రావడంతో కొంతసేపు రైతులకు బుచ్చయ్య చౌదరికి మధ్య వాగ్వాదం జరిగింది. తమ సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని జిల్లా అధికారులు వచ్చే వరకు రాస్తారోకో విరమించేది లేదంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అధికారులకు సమస్యను తెలియపరుస్తామంటూ పోలీసులు హామీ ఇవ్వడంతో బుచ్చయ్యచౌదరితో పాటు రైతులు రాస్తారోకోను విరమించారు. దీంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.



# కొండలరాయుడే కోట్లాధిపతి!

## ● గత ఎనిమిదినెలల హుండీ ఆదాయం రూ.1,033 కోట్లు పైనే ● బ్యాంకుల్లో నిల్వలు రూ.15,938.68 కోట్లు

**తిరుమల, నవంబరు 6, ప్రభాతవార్త:**

సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా సప్తగిరులపై కొలువై కోట్లాదిమంది హిందూ భక్తులకు ఆరాధ్యదైవమ్‌గా విరాజిల్లుతు న్నాడు. రోజువారీగా ప్రపంచనలుమూలల నుంచి లక్షమందికి పైగా భక్తులు ఏడుకొండలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కుబడుల రూపంలో హుండీకి కాను కలు సమర్పిస్తున్నారు. అనాదిగా భక్తులు హుండీలో వజ్ర వైఢూర్యాలు, నగదు,బంగారు,వెండి ఆభరణాలు చెల్లించిన వాటి ఖరీదు అమూల్యంగానే చెప్పుకోవచ్చు. ఆనందనిలయంలో వెలసిన దేవదేవుడిని ప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారుజామున 2.30గంటల సమయంలో "కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తితే'అంటూ సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు, పరిచారకులు అర్ధరాత్రి దాటిన తరువాత "జో అచ్యుతానంద జోజో ముకుందా"లాలిపాటతో ఏకాంతసేవనిర్వహించి నిద్రపుచ్చు తున్నారు. ఈ మధ్యసమయంలో గంటకు 4వేలమంది లెక్కన రోజుకు 90వేలమంది వరకు భక్తులకు దివ్యమంగళస్వరూపాన్ని దర్శించుకునేభాగ్యం కల్పిస్తున్నారు. అంతటి స్వామికి ప్రపంచంలోనే మరే దేవునికి లేనంత సంపద చేకూరుతోందంటే అతిశయోక్తిలేదు. తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వడ్డీకాసుల వెంకన్న ఆస్తులు, సంపద గణించి, గత సెప్టెంబర్‌కు వివిధ బ్యాంకుల్లో డిపాజిట్లు రూపంలో ఉన్న నగదు మాత్రమే 15,938.68కోట్లుగా తేల్చారు.



ఈ మొత్తాలను పలు రకాలుగా ఆయా బ్యాంకుల్లో డిపాజిట్లు చేసిఉన్నారు. 2019 జూన్‌నెలకు ఏడుకొండలస్వామి సంపద భారతీయ స్టేట్‌బ్యాంకులో 10.20కోట్లు ఉండగా 2022 సెప్టెంబర్‌కి 5,358.11కోట్ల రూపా యలు డిపాజిట్లు రూపంలో ఉంది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 1,694.25కోట్లు రూపా యలు, బ్యాంకు ఆఫ్ బరోడాలో 1,839.36కోట్లు, కెనరా బ్యాంకులో 1,351కోట్లు, యాక్సిస్‌బ్యాంకులో 1,006.20కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌లో 2,122.85 కోట్లు, హచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో 779.17కోట్లు ,ఏపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 2019లో 10కోట్లు, 2022లో 4కోట్లు, రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకులో 1.30కోట్లు రూపాయలు ఇలా పలు బ్యాంకుల్లోఉన్న డిపాజిట్లు 15,938.68కోట్లు రూపాయలుగా అంచనావేశారు. 2019తరువాత తిరుమలేశుని సంపదను సౌత్ ఇండి యన్ బ్యాంకు,ఇండస్ ఇండ్‌బ్యాంకు, ఎస్‌బ్యాంకు లిమిటెడ్,ఫెడరల్ బ్యాంకు,బ్యాంకు ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేయలేదని టిటిడి వర్గాలు వెల్లడించింది. ఇక స్వామివారికి బంగారుకానుకలుగా వచ్చిన వాటిని భారతీయ స్టేట్ బ్యాంకులో 9,819.38కిలోలు, ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకులో 438.99 కిలోలు నిల్వలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ సంపదను ప్రైవేటు బ్యాంకుల్లోగానీ, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల వద్ద డిపాజిట్‌లు చేయడం జరగదని స్పష్టం చేశారు.

**హుండీ ఆదాయంలోనూ రికార్డే!:**

ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఖ్యాతిచెందిన కలియుగప్రత్యక్షదైవమ్,వడ్డీకాసుల వెంకన్నను దర్శించుకుని, కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న ఆదాయం కూడా గత ఎనిమిదినెలల్లో ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి రెండున్నరేళ్ళ తరువాత గత మార్చినెల నుంచి తిరుమలేశుని హుండీ ఆదాయం ఏ నెలకు ఆనెల రికార్డులు సృష్టిస్తోంది. కానుకలు కూడా భారీగా చేకూరుతుండటంతో తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే గత ఎనిమిదినెలల హుండీ ఆదాయమే 1,033.92కోట్లు రూపాయలు చేకూరింది. సాధారణంగా ఏటా దేవుని వార్షిక బడ్జెట్ 3వేల కోట్ల రూపాయలవరకు ఉంటే ఇందులో హుండీ కానుకలే 1,200కోట్లరూపాయల వరకు చేకూరు తుంది. అలాంటిది ఈ ఏడాది గత మార్చినెల నుంచి అక్టోబర్ వరకు వెయ్యికోట్లు దాటడం రికార్డే. గత మార్చినెలలో 128కోట్లు రూపాయలు, ఏప్రిల్‌లో 127.05కోట్లు, మేనెలలో 130.05కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు, జులైలో 139.45కోట్లు, ఆగస్టులో 140.14కోట్లు, సెప్టెంబర్‌లో 122.19కోట్లు, అక్టోబర్‌నెలలో 122.83కోట్ల రూపాయలు హుండీ ద్వారా రావడం విశేషం. సాధారణంగా మార్చినెల నుంచి స్వామివారి ఆదాయం లెక్కిస్తారు. ఇలా గత మార్చినెల నుంచి 2023 ఫిబ్రవరి వరకు హుండీ ద్వారా లభించే ఆదాయాన్ని బట్టి వార్షిక బడ్జెట్ అంచనాలు రూపొందిస్తారు. 2023-24 బడ్జెట్‌లో కూడా ఆదాయం గణనీయంగా పెరిగే సూచనలు తెలుస్తోంది.

# 'నువ్వు పాకిస్థాన్ హీరోవి'

## కాల్పులను అడ్డుకున్న వ్యక్తికి ఇమ్రాన్‌ఖాన్ ప్రశంసలు



**లాహోర్, నవంబరు 6 :** తనపై కాల్పులు జరిపిన దుండగుడిని ఘటనాస్థలంలోనే నిలువరించి తుపాకీ స్వాధీనం చేసుకున్న వ్యక్తిని పాకిస్థాన్ హీరోగా ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కొనియాడారు. కాల్పుల్లో గాయపడ్డ ఖాన్ లాహోర్‌లోని షౌకత్ ఖానూమ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తనను పరామర్శించేందుకు ఆస్పత్రికి వచ్చిన ఇబ్తిసామ్ అనే ఆ వ్యక్తిని ఎంతో ధైర్యం ప్రదర్శించావు అంటూ ఇమ్రాన్‌ఖాన్ ప్రశంసిం చారు. అంతేకాకుండా ఇబ్తికామ్ ధరించిన చొక్కాపై ఇమ్రాన్‌ఖాన్ తన ఆటోగ్రాఫ్ రాశారు.

**ఖాన్ ఆరోపణలను ఖండించిన సైన్యం, ప్రధాని**

తన హత్యకు ప్రధాని షెహబాజ్ షరీఫ్,అంతర్గతమంత్రి రానా సనావుల్లాఖాన్, ఆర్మీమేజర్ జనరల్ ఫైసల్ నసీర్‌లు కుట్ర పన్నారంటూ ఖాన్ చేసిన ఆరోపణలను పాక్ సైన్యం ఖండించింది. ఖాన్‌వి బాధ్యతారహిత వ్యాఖ్యలని సైన్యం ఓ ప్రకటనలో విమర్శించింది. ఖాన్‌పై కాల్పుల ఘటన గురించి పాక్ మంత్రివర్గం చర్చించింది. అనంతరం ప్రధాని షెహబాజ్ ఓ ప్రకటనలో ఖాన్ ఆరోపణలను ఖండించారు. ఇమ్రాన్‌ని పచ్చి అబద్ధాలకోరు అంటూ దుయ్యబట్టారు. ఖాన్ ఆరోపణలపై విచారణకు సుప్రీంకోర్టు నేతృత్వంలో కోర్టు కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.




# 650 మంది మావోయిస్టు సానుభూతిపరుల లొంగుబాటు

**మల్కాన్‌గిరి, నవంబరు 6 :** ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లాలో 650మంది మావోయిస్టు సానుభూతిపరులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారంతా మల్కాన్‌గిరిలోని ధూళిపుట్, పాపరమెట్ల పంచాయతీలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఇంజర్, జాముగూడ, బైతల్ పంచాయతీలకు చెందినవారు. జంతాపాయి గ్రామంలో కొరాపుట్ డిఐజి రాజేశ్ పండిట్, బిఎస్‌ఎఫ్ డిఐజి శైలేంద్రకుమార్‌సింగ్, ఎస్‌పి నితేశ్‌వాద్వానీ సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. గతంలో మావోయిస్టులకు ప్రాబల్యప్రాంతంగా ఉన్న స్వాభిమాన్ అంచల్‌లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి వారంతా లొంగిపోయారని పోలీసులు తెలిపారు. ఈ ప్రాంతంలో 182 గ్రామాలున్నాయి. ఇక్కడ మౌలిక వసతులైన విద్యుత్,తాగునీరు, వైద్యంలాంటివి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఎస్‌పి నితేశ్ తెలిపారు. ఘర్ వాపసీ పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భవిష్యత్‌లో మరింతమంది జనజీవన స్రవంతిలోకి వస్తారని ఆయన అన్నారు.

# సమంతతో పాన్ఇండియా సినిమా ప్రయోగం అనుకోలేదు, ఎగ్జయిట్ అయ్యా...

సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా 'యశోద'.. ఉన్నిముకుందన్, వరలక్ష్మీశరత్ఉమార్ , రావు రమేష్, మురళీ శర్మ, సంపత్‌రాజ్ కీలకపాత్రలు పోషించారను. హరిహరీష్ దర్శకత్వం వహించారు. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. నిర్మాతగా ఆయనకు 40ఏళ్ల అనుభవం ఉంది.. స్ట్రెయిట్ తెలుగు , కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో నవంబర్ 11న విడుదల కానుంది.. ఈసినిమాతో పాటు సమంత గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు..



**సమంత నటించిన తొలిపాన్ఇండియా సినిమా 'యశోద' ఎలా మొదలైంది?**

సమ్మోహనం.. తర్వాత నేను నిర్మించిన డైరెక్టు సినిమా యశోద... దీనికి మా అంకుల్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారి ఆశీస్సులు నాతో ఉన్నాయని అనుకుంటున్నాను. ఆయన సెప్టెంబర్ 25, 2020లో పరమపదించారు. అపుడు నేను చెన్నై వెళ్లాను.. ఎస్పీచరణ్‌కు మద్దతుగా కొన్ని రోజులున్నాను.. అపుడు ఎగ్జిక్యూటివ్ నిర్మాత సెంథిల్ చెప్పటంతో హరి, హరీష్ వద్ద కథ విన్నాను.. కొత్తపాయింట్ కావటంతో ఎగ్జయిట్ అయ్యాను. అపుడు కోయంబత్తూరుకు చెందిన వాళ్లు ఎవరో నిర్మాత నా సలహా అడిగితే రెండు మూడు విషయాలు చెప్పాను..

**తమిళ నిర్మాత చేయాల్సిన సినిమా మీ దగ్గరకు ఎలా వచ్చింది?**

నేను చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన 15 -20 రోజుల తర్వాత మా ఎగ్జిక్యూటివ్ ఫోన్‌చేశాడు. ఆ నిర్మాత కరోనా తర్వాత చేద్దామంటున్నారట.. మీకు చేసే ఉద్దేశ్యంఉందా? అని అడిగారు. అక్టోబర్‌లో మరోసారి కథ విన్నా. బడ్జెట్ ఎంత ? అనిఅడిగితే మూడు నాలుగు కోట్లు అన్నారు. నేను షాకయ్యాను.. శంకర్ సినిమా తరహాలో పెద్ద పాయింట్ ఉంది.. తక్కువలో ఎందుకు చేస్తున్నారని అడిగా. తాము కొత్త దర్శకులం కాబట్టి అంత బడ్జెట్ ఎవరిస్తారని అడిగా.. మళ్లీ కథపై రీవర్క్‌చేశారు. ఏడె నిమిది నెలల తర్వాత స్క్రిప్టు సంతృప్తికరంగా వచ్చింది. ఆ టైమ్‌లో పుష్ప, కేజీఎఫ్ సినిమాల డబ్బింగ్ జరుగు తోంది.. మనం కూడ పాన్ఇండియా చేస్తే బాగుంటుందని అనుకున్నాం. ఈచిత్రానికి సమంతగారు అయితే బాగుం టుందని అన్పించింది. ఫ్యామిలీ మ్యాన్2తో ఆవిడకు దేశ వ్యాప్తంగా మరింత గుర్తింపు వచ్చింది సమంత చేస్తారా? లేదా? అసలు కథ వింటారా? అంటే ఆమె మేనేజర్ నిర్మాత మహేంద్ర తప్పకుండా వింటారని చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్ 8న సమంత కథ విన్నారు .వెంటనే చేస్తానని తెలిపారు. అన్ని భాషల్లో చేద్దామని చెబితే ఆవిడ ఒకే అన్నారు. సమంత తర్వాత మరో కీలకపాత్రకు వరలక్ష్మీశరత్‌కుమార్‌ను తీసుకున్నాం.. కథ డిమాండ్ చేయటంతో ఒక్కోపాత్రకు ఒక్కొక్కరిని ఎంపిక చేసుకున్నాం.

**సమంతతో జర్నీ, వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది?**

ఆమె స్క్రిప్టు విన్నప్పటి నుంచి యశోదతో సమంత ట్రావెల్ చేశారు.. శాకుంతలం పూర్తి కావటంతో ఫోకస్ మొత్తం ఈసినిమాపై పెట్టారు. షూటింగ్ సమయంలో బాధ్యతగా ప్రతి విషయాన్ని చూసుకున్నారు.

**సమంత ఆరోగ్యం గురించి ఎక్కువ చర్చ జరుగుతోంది.. విడుదల సమయంలో ఆవిడ అందుబాటులోని లేని లోటు?**

సినిమా షూటింగ్ కంప్లీట్ అయిన తర్వాత మాకు డబ్బింగ్ టైమ్‌లో మాకు సమంత హెల్త్ గురించి తెలిసింది.. తెలుగు డబ్బింగ్ చెప్పారు. తమిళంలో చెప్పే టైంకు ఎనర్జీ లెవల్స్ తగ్గాయి.. వేరేవాళ్లతో చెప్పించ వచ్చని అన్నాను. తమిళంలో తన వాయిస్ అందరికీ తెలుసని ఆవిడే తెలి పారు. హిందీలో చిన్మయి చెప్పారు.. మూడు నాలుగు రోజుల డాక్టర్‌ను దగ్గం పెట్టుకుని డబ్బింగ్ చెప్పారామె. ఆవిడ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్.. సోషల్‌మీడియాలో పోస్ట్‌చేయటానికి మూడు నాలుగు రోజుల ముందు మాకు తెలిసింది.

**ఈ చిత్రం కథేంటి? సరోగసీని వ్యాపారంగా మార్చేశారని చెబుతున్నారా?**

కాదండి.. సరోగసీ నేపథ్యంలో జరుగుతున్న క్రైమ్ చూపిస్తున్నాం.. క్రైమ్స్ రకరకాలు..

**గతంలో మీరు ప్రయోగాత్మక చిత్రాలు చేశారు.. ఆ సినిమాల్లో హీరోలున్నారు. తొలిసారి మీరు హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా చేశారు ఇది ప్రయోగమా?**

ప్రయోగం కాదు. ఎక్స్‌పరిమెంట్ అనుకుని చేయ లేదు.. ఎగ్జయిట్‌మెంట్‌తో యశోద చేశా.. 'నువ్వు.. ఆదిత్య 369 ' చెయ్యవయ్యా.. నిన్ను 30 ఏళ్లు గుర్తుపెట్టుకుంటారు.' అంటూ బాలు అంకుల్ చెప్పారు. టైమ్‌ట్రావెల్‌ను విని ఎగ్జయిట్ అయ్యా.. ఇపుడు కూడ కథ విని అలాగే చేశా..

**ఇపుడు నిర్మాతల వారసులు వస్తున్నారు. .మీ వారసులు?**

మా అబ్బాయి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసు కుంటున్నాడు.. వాడు సినిమాల్లోకి రాడు.. కానీ సిఇనమా అంటే మహా పిచ్చి. వంద డాలర్లు పెట్టి బ్లాక్‌లో సినిమా చూస్తారు. ఇక్కడ ఉన్నపుడు కూడ తెల్లవారు జామున 3,4 వేలు పెట్టుకుని బెనిఫిట్ షోస్ చూసే వాడు. టిక్కెట్లకు ఎంతైనా ఖర్చుపెట్టుగానీ, సినిమా ల్లోకి రావొద్దని చెప్పాను. నేను పరిశ్రమలో ఎత్తుపల్లాలు చూసి తర్వాత తీసుకున్న నిర్ణయం అది.. మా అమ్మాయి విద్య డిజిటల్‌లో వర్క్‌చేస్తోంది.. ఇపుడు తనది స్పాటిఫై లో ఉద్యోగం. సమ్మోహనం, జెంటిల్‌మన్ చిత్రాలకు హెల్ప్‌చేసింది. ఈసినిమాకూ అంతే..

**బాలకృష్ణతో వరుస సినిమాలు చేశారు. మళ్లీ ప్లానింగ్ ఉందా?**

బాలకృష్ణతో ఎపుడూ నాకు స్వీట్ రిలేషన్‌షిప్ ఉంది.. ఈ మధ్య కలిశా.. యశోద ఏ తరహా సినిమా అని అడి గారు. కొత్త కాన్సెప్ట్ అని చెప్పా.. మీరు చేస్తే బ్రహ్మాండం అన్నారు..ఇపుడు కూడ సినిమా గురించి డిస్కషన్స్ వస్తాయి. ఆయన ఇమేజ్, నా అభిరుచికి తగ్గ కథ ఎవరైనా తీసుకొస్తే చేయాలని నాకు కూడ ఉంది.




న్యూ ఫొటోలుక్ సోనాక్షి సిన్హా

# ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నా: అల్లు శిరీష్



సినిమా యునానిమస్ టాక్ రావటం సంతోషంగా ఉంది.. చాలా గ్యాప్ తర్వాత 'ఊర్వశివో ..రాక్షసివో' చిత్రం నంచి వచ్చిన సక్సెస్‌నుచాలా రిలీఫ్‌గా ఫీలవుతున్నానని యువ నటుడు అల్లుశిరీష్ అన్నారు.. తాను డైరెక్టర్‌గారు కలిసి పర్ఫెక్షన్ స్టార్ట్‌చేశామన్నారు. ఓ క్యారెక్టర్‌ను బాగా అబ్జర్వ్ చేశామని, అతను మా కజినే అన్నారు. ఈ మూవీలో హీరో క్యారెక్టర్ అతడినే పోలి ఉంటుందన్నారు. అతని బాడీ లాంగ్వేజ్ తీసుకున్నామని, కొన్ని సబ్జెక్టులు స్టడీ చేశామ న్నారు. తర్వాత ఈ మూవీని అరవింద్‌గారు సూచన మేరకు చేశామన్నారు.. నాకు కూడ బాగా నచ్చిందని, ముందుగా వేరే హీరో అనుకున్న ది చివరకు నాకు సెట్ అయ్యిం దన్నారు. రీమేకన్సలో చాలా జాగ్రత్తలు తీసుకుని మన నేటివిటీకి కనెక్ట్ అయ్యేలా కొన్ని మార్పులు చేశామని అన్నారు. స్క్రీన్స్ ప్లే కొంత మార్చామన్నారు.. కామెడీ సన్నివేశాలు పెంచటం జరిగిందని తెలిపారు సినిమాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నానని, దర్శకుడు ఏం కావాలో అది నటుల నుంచి రాబట్టుకున్నారని తెలిపారు. ఈ మధ్య ఆడియెన్స్ ఓటీటీలలకు అలవాటు పడ్డారని, అయతే వాటిల్లో ఉండే వల్గారిటీ మా సినిమాలో ఉండదన్నారు. ఆడియెన్స్ యాక్సెప్ట్ చేసేలా ఉంటుం దన్నారు. రొమాంటిక్ సన్నివేశాలే తప్ప, అసభ్యకరమైనవి లేకుండా చూసుకున్నామని తెలిపారు. ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మెంట్ ఉంటుందని అంతేకానీ బోరింగ్ సీన్స్ , సాగదీతలు ఉండకుండా చేసుకున్నామని తెలిపారు.సోషల్‌మీడియాకు ఇటీవల దూరంగా ఉంటున్నానని, అందువలనే ఏ కామెంట్‌ను రిసీవ్ చేసుకోవటం లేదన్నారు.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'చిక్లెట్స్'



ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల వద్ద అసోసియేట్ డైరెక్టర్ గా పనిచేసిన ఎం.ముత్తు దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం చిక్లెట్స్.. తెలుగు,తమిళ, భాషల్లో ఏక కాలంలో రూపొందుతోంది. ఈసినిమాను యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు.. ఈసినిమాలో బాలనటుడిగా సుపరి చితుడైన సాత్విక్ వర్మ, జాక్ రాబిన్‌సన్, రీజీమ్ హీరో లుగా నటిస్తున్నారు. నయన్ కరిష్మా, అమిర్తా హల్దార్, మంజీరా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎస్ఎస్‌బి ఫిల్మ్ బ్యానర్‌లో ఏ.శ్రీనివాసన్ గురు ఈచిత్రాన్ని రెండు భాషల్లో నిర్మిస్తున్నారు. పూర్తి యూత్ కంటెంట్‌తో ఈచిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించారు. బాలమురళి బాలు సంగీతం అందిస్తున్నారు.. అజిత్ వలిమై సినిమాకు ఎడిటర్‌గా పనిచేసిన విజయ్ వేలుకుట్టి ఈసినిమాను ఎడిట్ చేస్తున్నారు. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల విడుదల చేశారు.




# 'నచ్చింది గాళ్ ఫ్రెండూ.' థ్రిల్లింగ్ లవ్‌స్టోరీ: దర్శకుడు గురు పవన్




ఉదయ్‌శంకర్ హీరోగా నటిస్తున్న చిత్రం నచ్చింది గాళ్ ఫ్రెండూ. , జెన్నీ నాయికగా నటిస్తోంది. శ్రీరామ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఆర్ .సౌజన్య సమర్పణ లో అట్లూరి నారాయణరావు నిర్మిసు న్నారు. గురు పవన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 11న విడుదల అవుతున్న సందర్భంగా విశేషాలను దర్శ కుడు తెలిపారు.. ఆయన మాటల్లోనే. నా మొదటి సినిమా ఇదే మా ప్రయాణం.. శ్రీకాంత్,భూమిక , సుమంత్ అశ్విన్ నటించారు. ఆసినిమా విడుదలైన వెంటనే ఈప్రాజెక్టు మొదలుపెట్టాం.. ఉదయ్ శంకర్ గతంలో మంచి మూవీస్ చేశారు. ఈ సినిమా కూడ ఉదయ్ కెరీర్‌లో ఓ డిఫరెంట్ మూవీ అవుతుంది.. వైజాగ్ నేపథ్యంలో థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో సాగే లవ్‌స్టోరీ ఇది.. సినిమాలో ఆహ్లాద కరమైన ప్రేమకథతోపాటు ఆసక్తిని పెంచే థ్రిల్లింగ్ అంశాలుంటాయి.. రోడ్ జర్నీ మూవీ అని కూడ చెప్పొచ్చు. ఈచిత్రంలో ఉదయ్ క్యారెక్టర్ గురించి చెప్పాలంటే.. తను ఎవరైనా అమ్మాయిని ఇష్టపడితే ఆమెను ప్రేమలో పడేస్తాడు. హీరోయిన్‌ను ట్రాఫిక్‌లోచూసి తనను చేజ్ చేసి లవ్ చేసేలా చేస్తాడు.. ఈ క్యారెక్టర్‌లో తన నటన ఆకట్టుకుంటుంది.. హీరోయిన్ జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ గతంలో ఓ చిన్న సిఇమాలో నటించింది. కానీ ఇది తనకు రియల్ డెబ్యూ అనుకోవచ్చు. ఆమెకు ఈసినిమాతో మంచి పేరొస్తుంది.. ఈచిత్రంలో ఇప్పటిదాకా తెరపై చూడని ఒక అంశాన్ని చెప్పబో తున్నాం.. మనందరి ఫోన్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ యాప్స్ ఉంటా యి.. వాటి ద్వారా ఒక తప్పు జరిగితే దేశవ్యాప్తంగా ఎంతమంది నష్ట పోతారు ..వారిని సమస్య నుంచి హీరో ఎలా బయటపడేశాడు అనేది ఆసక్తికరంగా ఉంటుంది. శ్రీకాంత్ అయ్యంగార్, మధునందన్ కీలక పాత్ర ల్లో నటించారు. ఈనెల 11న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఇది అందరినీ ఆకట్టుకుంటుందని కచ్చితంగా చెప్పగలను.

# 'వాల్తేరు వీరయ్య'లో సోలమన్ సీజర్




మెగాస్టార్ చిరంజీవి మెగామాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో పవర్‌ఫుల్ పాత్రలో మాస్ మహారాజా రవితేజ నటిస్తున్నారు.. ఇద్దరు స్టార్స్ ను కలిసి తెరపై చూసేందుకు అభి మానులు ఆసక్తిగా ఎదురు చూస్తు న్నారు.. అన్ని కమర్షియల్ ఎలిమెం ట్స్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతి హాసన్ హీరో యిన్‌గా నటిస్తోంది. వాల్తేరు వీరయ్య చిత్రంలో నేషనల్ అవార్డు విన్నర్ నటుడు బాబీ సింహ ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఆది వారం ఈచిత్రం నుంచి ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆయన సోలమన్ సీజర్ పాత్రలో కన్పించబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థా యిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత. సుసిత్మ కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.2023 సంక్రాంతికి రాబోతోంది.

# ఆనంద్ రవి 'కోరమీను' టీజర్



ఆనంద్ రవి హీరోగా ఫుల్ బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై పెళ్లికూరు సమన్య రెడ్డి నిర్మిస్తున్న సినిమా కోర మీను..శ్రీపతి కర్రి దర్శకత్వం వహిస్తు న్నారు. స్టార్ డైరెక్టర్ గోపీ చంద్ మలినేని ట్విట్టర్ ద్వారా ఈసినిమా టీజర్ ను విడుదల చేశారు.. దర్శకుడు మాట్లాడుతూ, టీజర్‌ను విడుదల చేసిన గోపీ చంద్‌కు ధన్యవాదాలు తెలిపారు. కథ విషయానికొస్తే.. జాలరిపేట అనే మత్స్యకారుల కాలనీకి కొత్తగా వచ్చిన పోలీసుల మీసాల రాజు మీసాలు ఎవరు తీసేశారనేది ఆసక్తికరమైన అంశంగా ఉంటుందన్నారు. ఓ డ్రైవర్ అహంకారంతో కూడిన ,బాగా డబ్బున్న అతని యజ మాని, వైజాగ్‌లో శక్తివంతమైన పోలీసు..ఈ ముగ్గురి పాత్రల చుట్టూ కథ ఉంటుం దన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న చిత్రమన్నారు. అందరికీ నచ్చుతుం దన్నారు. కోటి పాత్రలో ఆనంద్‌రవి, కరుణగా హరీష్ ఉత్తమన్, మీసాల రాజు పాత్రలో శత్రు, మీనాక్షిగా కిశోరీ దత్రక్, దేవుడు పాత్రలో రాజా రవీంద్ర, సిఐ పాత్రలో గిరిధర్ తదితరులు నటిస్తున్నారని తెలిపారు.

# వైష్ణవి ఫిలింస్‌లో నాగశౌర్య కొత్త చిత్రం ప్రారంభం



ప్రామిసింగ్ హీరో నాగశౌర్య తన 24వ చిత్రానికి నూతన దర్శకుడు ఎస్ఎస్ అరుణాచలమ్ దర్శకత్వం వహిస్తున్నారు. వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా శ్రీనివాసరావు చింతలపూడి, విజయకుమార్ చింతలపూడి, డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బేబి అద్వైత, భవిష్క ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు..ఈచిత్రం ప్రారంభో త్సవం ప్రముఖుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగిం ది.. పూజా కార్యక్రమాలకు ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ విచ్చేశారు. తొలి సన్నివేశానికి ఆయన క్లాప్ ఇచ్చారు. అభిషేక్ అగర్వాల్ కెమెరా స్విచ్చాన్ చేశాను. తొలి సన్నివేశానికి కిషోర్ తిరుమల దర్శకత్వం వహించారు.. న్యూరో హాస్పిటల్స్ సాంబ శివారెడ్డి, జిఎస్‌కె ఇన్‌ఫ్రా టెక్ సంతోష్ కుమార్ స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. ఈ చిత్రం నాగశౌర్య తన కెరీర్ లో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొం దుతోంది.. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కు సంబం ధించిన ఎలిమెంట్స్ ఉండే యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొం దుతున్న ఈచిత్రంలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలోకన్పించనున్నారు. ఇతర కీలకపాత్రల్లో ప్రముఖ తారాగణం నటించనుంది.. ప్రముఖ సంగీత దర్శకుడు హరీష్ జయరాజ్ చాలా గ్యాప్ తర్వాత తెలుగులో ఈచిత్రానికి సంగీతం అందించటం విశేషం.. ఈచిత్రానికి ఎస్వి శేఖర్ అడిషనల్ స్క్రిప్టును అందిస్తున్నారు. కాగా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా బండి భాస్కర్ వ్యవహరిస్తున్నారు.



# ఎన్టీఆర్ 30.. ప్రీప్రొడక్షన్ పనుల్లో 'కొరటాల' టీం బిజీ




టాలీవుడ్ స్టార్‌హీరో ఎన్టీఆర్, కొర టాల శివ కాంబి నేషన్‌లో ఓ భారీ బడ్జెట్ పాన్ఇండియా మూవీ రూపొందునున్న సంగతి తెలిసిందే.. అనౌన్స్ చేసినప్పటి నుంచి వార్తల్లో నిలుస్తూనే ఉంది.. సిని మాపై భారీ అంచనాలున్నాయి.. జనతా గ్యారేజ్ వంటి సక్సెస్‌ఫుల్ మూవీ తగర్వాత ఎన్టీఆర్ కొర టాల శివ కాంబినేషన్ లో రానున్న చిత్రమిది.. ప్రస్తుతం కొరటాల శివ తన టీంతో కలిసి సినిమా ప్రీపొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. సినిమా టోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్‌నసాలు సిరిల్‌తో కలిసి ఆడియెన్స్‌కు అద్భుతమైన ఎక్స్ పీరియన్స్ అందించటానికి సిద్ధమవుతున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొరటాలశివకు సన్నిహితుడైన మిక్కినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

# 'ఓయ్ ఇడియట్' యూనిట్‌కు సుకుమార్ బెస్ట్‌విషెస్

సహస్ర మూవీస్, హ్యాపీ లివింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మాతలు సత్తిబాబు మోటూరి, శ్రీనుబాబు పుల్లేటి సమర్పిస్తున్న చిత్రం ఓయ్ ఇడియట్.. యశ్వంత్ యజ్జవరుపు, త్రిప్తి శంకర్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రంతో వెంకట్ కదలి దర్శకుడిగా పరిచయం అవు తున్నారు. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో థియేటర్లలో విడుదల కానుంది.





ఈసందర్భంగా ప్రముఖ దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, యంగ్ టీం కలిసి చేసిన ఓయ్ ఇడియట్ ట్రైలర్ ఫ్రెష్‌గా ఉందన్నారు. టీనేజ్ లవ్ స్టోరీని స్క్రీన్‌పై అందంగా చూపించారన్నారు. ఇండస్ట్రీకి ఇలాం టి కొత్త నటీనటులు, టెక్నీషియన్లు ఎందో రావాలని అన్నారు.. ఈచిత్రం పెద్ద విజయం సాధించి అందరినీ మంచి పేరు తెచ్చిపెట్టాలని

# మధ్యప్రదేశ్ టూరిజం శాఖ ఆఫర్:

## 50శాతం షూటింగ్ చేసే చిత్రాలకు రూ.2 కోట్ల రాయితీ



మధ్యప్రదేశ్‌లో పర్యాటక రంగాన్ని ప్రోత్స హించే నిమిత్తం ఆ రాష్ట్ర ప్రభుత్వ టూరిజం శాఖ ప్రత్యేక ఆఫర్ అందిస్తోంది.. ఆ రాష్ట్రం లో యాభైశాతం చిత్రీకరణ జరిపేచిత్రాలకు గరిష్టంగా రూ.కోటిన్న నుంచి రెండు కోట్లు వరకు నగదు పురస్కారాలు అందిస్తోంది. అక్కడ ప్రభుత్వం లోకేషన్లకు చెల్లించే సొమ్ము లో 75శాతం సైతం వెనక్కి ఇస్తోంది.. అంతే కాదు.. ఆ రాష్ట్రం నలు మూలలా ఇబ్బం దులు లేకుండా షూటింగ్ చేసుకునేం దుకు అనుమ తులు కూడ చాలా సులభంగా లభించేలా చర్యలు తీసుకుం టోంది.. ఈ విషయాలను వెల్లడించే నిమిత్తం మధ్యప్రదేశ్ టూరిజమ్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఉమాకాంత్ చౌదరి తన సిబ్బందితో సహా హైదరాబాద్‌కు విచ్చేశారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఈ అవకాశాన్ని చిత్రాల మేకర్స్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రకటించారు. ఇందుకు సంబంధించి ప్రతి విషయం అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, షూటింగ్ పర్మిషన్లు జారీ చేయటం మొదలుకొని, నిర్ణీత వ్యవధిలో రాయితీ అందించటం వరకు ప్రతి ఒక్కటి పారదర్శకంగా ఉంటుందన్నారు. దేశంలో మరెక్కడా లేని అద్భుత సందర్శనీయ ప్రాంతాలను ప్రపంచానికి పరిచయం చేయటం, ఈ ప్రోత్సాహకాల ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు. ఇందుకోసం రూపొందించిన వెబ్‌సైట్ ద్వాఆర అన్నివిషయాలు సమగ్రంగా తెలుసు కోవచ్చని ఉమాకాంత్ ప్రకటించారు. ఈఅవకాశం దక్షిణాది భాషా చిత్రాలన్నింటికీ వర్తిస్తుందని తెలిపారు. మధ్యప్రదేశ్ పర్యాటక సంస్థ కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకుని 'తప్పించుకోలేరు' చిత్రాన్ని తెరకెక్కించి. సౌత్ ఇండియాలనే తొలి సారి నగదు ప్రోత్సాహం అందు కున్న దర్శక,నిర్మాత రుద్రాపట్ల వేణుగోపాల్ తన అనుభవాన్ని పంచుకున్నారు. నిర్మాతలు ఆచంట గోపీనాథ్, బెక్కెం వేణుగోపాల్, డిఎన్‌రావు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, యువదర్శకులు చందా గోవిందారెడ్డి, గౌతమ్ రాచిరాజు, రైటర్ రవిప్రకాష్ తదితరులను వేణు గోపాల్ మధ్యప్రదేశ్ టూరిజమ్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఉమాకాంత్‌చౌదరిని పరిచయం చేశారు. మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగంచుకోవాలని ఆయన కోరార.తన రెండో చిత్రం మధ్యప్రదేశ్‌లోని పలు అద్భుతమైన లొకేషన్స్‌లో త్వరలో ప్రారంభం కానుందని వేణుగోపాల్ తెలిపారు.

# పరగడుపునే ఇవి తీసుకోవాలట!



కొందరికి నిద్ర లేచింది ఆలస్యం.. కాఫీ లేద టీ గొంతులో పడకపోతే ఉండలేరు. అయితే వీటికి బదులు పరగడుపున కొన్ని పదార్థాల్ని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇలా తీసుకోవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా మ సొంతమవుతాయట! అయితే ఆలస్యమెందుకు.. ఆ పదార్థాలేంటో తెలుసుకొని మనమూ వాటితో రోజును ప్రారంభించేద్దాం ..



**ఉసిరి...** ఉసిరిలో విటమిన్–సి అధికంగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతో తోడ్పడతాయి. ఈ క్రమలో పరగడుపునే దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. ఉసిరి గుజ్జును గోరువెచ్చని నీటిలో కలుపుకొని ఉయాన్నే తీసుకోవడం ద్వారా వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఉసిరిలో చర్మ సౌందర్యం, శిరోజాల సంరక్షణకు సంబంధించిన పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయట! క్రమం తప్పకుండా ఉసిరిని తీసుకోవడం ద్వారా చర్మానికి మెరుపు, జుట్టుకు పట్టుత్వం అభిస్తాయి.



**తేనె...** పరగడుపునే గోరువెచ్చటి నీటిలో తేనెను కలిపి తీసుకోవడం ద్వారా బోలెడు ఆరోగ్య ప్రయోజ నాలు సొంతం చేసుకోవచ్చు. ఇందులోకి కాస్త నిమ్మరసం జోడిస్తే రుచితోపాటు రోగనిరోధక శక్తిని సైతం పెంపొందించకోవచ్చు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలోని హానికారక బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులతో పోరాడడానికి కావాల్సిన శక్తిని శరీరానికి అందిస్తాయి. ఇలా తేనెను రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అధిక బరువు నుంచి కూడా ఉపశమనం పొందచ్చు. చర్మ సౌందర్యమై ఇనుమడిస్తుంది.



**తులసి...** అలాగే రోజూ తులసి ఆకులను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందచ్చు. ఐదు తులసి ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి.. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ ఆకులు తినాలి. నీటిని తాగాలి. తద్వారా దగ్గు, జలుబు లాంటి ఇన్ఫెక్షన్ల నుంచి తక్షణ ఉపమశమనం పొందచ్చు. అంతేకాదు తులసి రసంతాగితే చర్మానికి, శిరోజాలకు, దంతాలకు కూడా ఎంతో మంచిదంటున్నారు నిపుణులు.

**వెల్లుల్లి...** సహజసిద్ధమైన యాంటీ బయాటిక్‌గా పిలిచే వెల్లుల్లిలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి జలుబు, దగ్గు లాంటి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు కావాల్సిన శక్తిని శరీరానికి అందిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించి గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా కాపాడతాయి. అందుకే వెల్లుల్లిని రోజూ తినే ఆహారంలో భాగం చేసుకోవడంతోపాటు పరగడుపునే వెల్లుల్లిని తీసుకోమంటున్నారు



నిపుణులు. ఈ క్రమంలో ఉదయాన్నే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవాలి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు కూడా దూరమవుతాయి. ఉదయాన్నే కాఫీ, టీలు తాగే బదులు పైన చెప్పిన పదార్థాలను ట్రై చేయండి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ❑

# ఆమె ముందు వైకల్యమే తలవంచింది..



పోలియో ఆమె అడుగులని తడబడేలా చేసిందే కానీ.. ఆమె లక్ష్యాలు, ఆశయాలని చేరుకోకుండా ఆపలేకపోయింది. జుబేదా పట్టుదల ముందు వైకల్యమే తలవంచింది. ఆమె తనలాంటి వారికి అండగా నిలబడటం కోసం ఏవ చేసిందో తెలుసుకుందాం..

మాది మెదక్ జిల్లా సంగారెడ్డి మండల కేంద్రం కంది గ్రామం మేం నలుగురు అక్కాచెల్లెళ్లం, ఒక తమ్ముడు పోలియో వల్ల నా ఎడమ కాలు పని చేయదు. దాంతో చేతులతోనే నడిచేదాన్ని. బడికి వెళ్లడానికి చాలా కష్టమయ్యేది. నాన్న ఎత్తుకొని తీసుకొచ్చి, తీసుకెళ్లే వారు. ఆ తర్వాత కర్రసాయంతో నడవడం మొదలుపెట్టాను. అలా కష్టపడి తొమ్మిదో తరతి వరకు చదువుకున్నా. ఒకసారి తెలిసిన వాళ్లు నీలాంటి వాళ్లకి ప్రభుత్వం టెలిఫోన్ బూత్‌లు పెట్టుకోవడానికి అవకాశం కల్పిస్తుంద'ని అన్నారు. దాంతో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం చుట్టూ తిరిగేదాన్ని. ఎనిమిది నెలల పాటు తిరిగిన ఆ పని కాకపోవడంతో నిరాశ పడ్డాను. నా కష్టం చూసి ఇంట్లోవాల్లు 'ఇదంతా అవసరమా' అనేవారు. ఓ దశలో చనిపోవాలని పించింది. సరిగ్గా అదే సమయంలో నాలో ఆశలు నింపుతూ బిఎస్ఎన్ఎల్ నుంచి ఫోన్ వచ్చింది. ఈ క్రమంలోనే ఒక ఆర్జీ సరైన వాల్లకి చేరుకోడానికి ఏం చేయాలి. ఎవరిని సంప్రదించాలి అనే విషయాలు తెలిశాయి.

**సౌర ఉత్పత్తులతో..** గూడు ఒక్కటే సరిపోదు కదా.. ఉపాధి కూడా దొరికినప్పుడే జీవితం సజావుగా సాగుతుంది. ఇందుకోసం వైకల్యం ఉన్నవారికి ఉపాధినందించే విషయాల్లో శిక్షణ ఇప్పించాలనుకున్నా. అప్పటి పాలనాధికారి రోనాల్డ్‌రోస్‌ను కలిసి విజ్ఞప్తి చేశాను హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఎన్ఐఆర్‌డి శిక్షణ కేంద్రం అధికారులతో ఆయన మాట్లాడారు. సోలార్ మినీ ఎల్ఇడి దీపాల తయారీలో శిక్షణ ఇప్పించారు. చర్లపల్లికి చెందిన త్రైవ్ మినీ సోలార్ ప్రైవేటు పరిశ్రమలో మేమంతా శిక్షణ పూర్తి చేసుకున్నాం. శిక్షణ అనంతరం సంగారెడ్డిలోని పాత డిఆర్‌డిఎ కార్యాలయం ఆవరణలో దివ్యాంగ్ సోలార్ సొసైటీని ఏర్పాటు చేశాం. దీని ఆధ్వర్యంలో సోలార్ లైట్లను ఉత్పత్తి చేసి, విక్రయిస్తున్నాం. సోలార్ దీపాల తయారీ తోపాటు మరింతమందికి ఉపాధి చూపాలన్న లక్ష్యంతో ఏకరూప దుస్తుల తయారీ పైదృష్టిసారించా. ప్రస్తుతం అధికారుల అనుమతితో రామచంద్రాపురం మండలంలోని 35 ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందిస్తున్నాం.

**నాలాంటి వాళ్లకోసం..** కలెక్టర్ కార్యాలయం ఎదురుగానే మా టెలిఫోన్ బూత్ ఉండేది. నాలాగే ఎంతోమంది కలెక్టరేట్‌లో ఆర్జీలు పెట్టుకోవడం, చెప్పులు అరిగేలా తిరగడం గమనించాను. నాకు తెలిసినంతలో అలాంటి వారికి సాయపడాలని అనుకున్నాను. టెలిఫోన్ బూత్ బాధ్యతలు నాన్నకు అప్పగించా. వికలాంగులకు అండగా ఉండే యాక్షన్ ఇండియా అనే ఎన్జీవోతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొనేదాన్ని. వికలాంగులందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశా. చైతన్యం సంఘాన్ని ఏర్పాటు చేసి వాళ్ల టెలిఫోన్ బూత్‌లు పెట్టుకోడానికి సహకరించాం. వాళ్లకి ఓ నీడ కల్పించడం కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డా. చివరికి మా ఊర్లోనే 126 మందికి 100 గంజాల చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించారు. ❑

# ముఖానికి వ్యాయామం..




ముప్పయ్యో పడిలోకి అడుగుపెట్టామో లేదో.. ముడతలు, వృద్ధాప్యఛాయలంటూ కంగారుపడే అమ్మాయిలెందరో. అందుకే క్రీములకు తెగ ఖర్చు పెట్టేస్తుంటాం. పూర్తిగా వాటిపైనే ఆధారపడక ఈ ఫేస్ ఎక్సర్‌సైజ్‌లనూ ప్రయత్నించమంటున్నారు నిపుణులు.

- మెడ దగ్గర చర్మం ముడతలు పడినట్లు అనిపిస్తోందా? నెమ్మదిగా అది డబుల్ చిక్‌కీ దారి తీయొచ్చు. అలాంటప్పుడు.. నిటారుడగా నిల్చొని తలను వీలైనంత వెనక్కి వంచండి. నాలుకను పై పెదవికి ఆన్చి కొద్దిసేపు అలాగే ఉంచండి. మెడ నొప్పి అనిపించగానే యధాస్థితికి వచ్చేయాలి. ఇలారోజూ ఐదు సార్లు చేస్తే సరి.
- నుదుటిమీద గీతల్ని తగ్గించు కోవాలా? అయితే ఆశ్చర్యపోండి. ఏం లేదూ.. కళ్లను వీలైనంత పెద్దగా చేసి, వీలైనంత సేపు ఉంచండి. ఇలా రోజుకు 8–10 సార్లు చేస్తే సమస్య తగ్గుముఖం పడుతుంది.
- ఉబ్బిన కళ్లు, కంటి చివరన గీతలు.. వృద్ధాప్యఛాయలకు సంకేతాలే. వీటిని తగ్గించాలంటే, మధ్య వేళ్లను కనుబొమల వద్ద ఉంచి రెండు చూపుడు వేళ్లతో కను కొనలవద్ద ఒత్తినట్లుగా ఉంచాలి. తలను నిటారుగా ఉంచి, పైకి చూడటం, గట్టిగా కళ్లు మూయడం లాంటివి చేయాలి. ఇలా 6–10 సార్లు చేసి చూడండి. ఫలితం కనిపిస్తుంది.
- నోరు తెరచి పెదాలను లోపలికి ముడవాలి. తలను పైకెత్తి గడ్డం దగ్గర వేలితో గట్టిగా లాగి పట్టి ఉంచాలి. నెమ్మదిగా నోరు మూయడం తెరవడం చేయాలి. ఇలా అయిదుసార్లు చేశాక పళ్లు కనిపించకుండా నవ్వినట్లుగా చేయాలి. దీన్ని రోజూ అయిదారుసార్లు చేస్తే సరి. బుగ్గల దగ్గర సాగినట్లుగా తయారవుతున్న చర్మానికి చెక్ పెట్టేయొచ్చు. ❑

# అందమైన 'లేయర్ జ్యుయెలరీ'

నగల్లో సరికొత్త ట్రెండ్లు నిరంతరం పుడుతూనే ఉంటాయి. వాటి ఆదరణ కూడా అలాగే సాగుతూ ఉంటుంది. అలా చెప్పుకోదగిన జ్యువెలరీ ట్రెండ్.. 'లేయర్ జ్యువెలరీ'! ఈ తరహా స్టయిల్‌లో నెక్లెస్‌లు, మొదలుకుని ఉంగరాల వరకూ ఉన్నాయి.



**లేయర్ నెక్లెస్:** వేర్వేరు పొడవులతో ఉన్న గొలుసు లను ఒకదాని కింద ఒకటిగా అమర్చి తయారుచేసే ఈ రకం నెక్లెస్ మెడలో నిండుగా కనిపిస్తుంది. సన్నటి చెయిన్లే అయినా ఐదు లేదా ఆరు ఉండటం వల్ల భారీ లుక్ కూడా వస్తుంది. నాలుగు వరసలను కలుపుతూ ఓ వైపు పెద్ద పెండెంట్ ఉన్నవి సరికొత్త ఫ్యాషన్. వేడుకల్లో ఈ రకం నగపట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు రెండింటికీ నప్పుతుంది.

**లేయర్ బ్యాంగిల్స్:** ఇది కూడా కొత్త ట్రెండే ! పెద్ద సైజు మొదలుకుని చిన్న సైజు వరకూ మోచేతి దిగువ నుంచి ముంజేతి వరకూ ధరిస్తే. దాన్నే



లేయర్ బ్యాంగిల్ స్టయిల్ అంటారు. ఇందుకోసం పెద్దవి కాకుండా మధ్యస్తంగా ఉండే గాజులు ఎంచుకోవాలి. అన్ని గాజులూ ఒకే రకంగా ఉండాలి. రాళ్ల పొదిగి నవైతే అన్నీ అవే ఉండాలి. సాదా గాజు లైనా అన్నీ అవే గాజులుండాలి. లేయర్ బ్యాంగిల్స్ టీనేజీ అమ్మాయిలకు చక్కగా నప్పుతాయి.



**లేయర్ బ్రేస్‌లెట్స్:** గాజులువేసుకోవటానికి ఇష్టపడని వాళ్ల కోసమే ఈ స్టయిల్. ఫ్యాన్సీ డ్రెస్సులను ఇష్టంగా ధరించే అమ్మాయిలకు లేయర్ బ్రేస్‌లెట్లు బాగా సూటవు తాయి. ఒకే చేతికి వేసుకునే ఈ బ్రేస్‌లెట్లు మోకాళ్ల వరకూ ఉండే స్కర్ట్‌లు, మినీలు వేసుకునే వాళ్లకు సూటవుతాయి.

**లేయర్ రింగ్స్:** వేలి ఉంగరాలు నాలుగైదు కలిపి పెట్టుకుంటే చేతికే అందమొస్తుంది. ఒకే ఒక భారీ ఉంగరం బదులు ఇలా సైజులవారీ గా ఉంగరాలు ధరించటం లేటెస్ట్ ఫ్యాషన్. ఆధునికం లేదా సాంప్రదా యం.. ఎలాంటి వస్త్రధారణకైనా ఈ రకం ఉంగరాల స్టయిల్ బాగుం టుంది. కొన్ని సాదా, మరికొన్ని రాళ్లు పొదిగినవి.. ఇలా ప్రయోగాలు చేసి నప్పిన ఉంగరాలను లేయర్లుగా ధరించాలి. ❑

# పిల్లలకు పనుల్లో అవగాహన..



సంస్థలు నియామకాల్లో అభ్యర్థుల నుంచి కొన్ని నైపుణ్యాలను ఆశిస్తా యని తెలుసు కదా! ఇవి ఉద్యోగానికే పరిమితం కావు వ్యక్తిత్వానికీ ముడిపడి ఉంటాయి! వీటిలో కొన్నింటిని చిన్న వయసులోనే నేర్పించొచ్చు. అవేంటంటే..

- పిల్లలకు ఏదైనా సమస్య వచ్చిందనుకోండి! మీరు హైరానా పడకండి. చిన్నదే అనిపిస్తే సాయం చేయకండి. పరిష్కారాన్ని వాళ్లనే ఆలోచించమనండి. అవసరమైతే చిన్న చిన్న సూచనలు చేస్తే సరి! దాంతో వారికి సమస్యా పరిష్కార నైపుణ్యాలు అలవడతాయి.
- వాళ్ల దుస్తులు, ఆహారం, బొమ్మల ఎంపిక నిర్ణ యాన్ని వాళ్లకే ఇస్తుండండి. అయితే రెండు మాత్రమే, ఇంత ధరలోనే వంటి నిబంధనలు తప్పనిసరి. దీనివల్ల ఆలోచన శక్తి, విశ్లేషణ, ఎంపిక, నిర్ణయంతీసుకోగల నైపుణ్యాలూ అలవడతాయి.
- సమయపాలన.. ఇది పెద్దా చిన్న అందరికీ ముఖ్యమే. పొద్దున్నే లేపడం, పదే పదే సమయం గుర్తుచేస్తుండటం లాంటివి చేస్తుంటే వాళ్లకు అలవాటు అవదు కదా! ఓ అలారం కొనివ్వండి. సమయానికి వాళ్లనే సిద్ధమవమనండి. ఆలస్యమై పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వచ్చినా మీరు మనసు కఠినం చేసుకోవాల్సిందే!
- మొక్కల పెంపకం, వాటికి నీళ్లు పోయడం, చెట్ల దగ్గర చెత్తను శుభ్రం చేయడం వంటి వాటి ల్లో పిల్లల్నీ భాగస్వాముల్ని చేయండి. బాధ్యత తెలుస్తుంది. పర్యావరణంపై అవగాహన ఏర్పడుతుంది. దీని వల్ల పిల్లల్లో సునితత్వం పెరుగుతుంది. ❑

## చెలి చిట్కా



వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑

# 'జ్వాలాతోరణం'



శివకేశవులిద్దరికి అత్యంత ప్రీతికరమైన, అత్యంత మహిమాన్వితమైన రోజు 'కార్తీకపూర్ణమి' ఈ రోజున వ్రతం, స్నాన, దాన దీపదాన, జ్వాలతోరణోత్సవంవల్ల అనంతమైన పుణ్యఫలాలు లభిస్తాయని చెప్పబడింది. కార్తీక పూర్ణమి రోజున కార్తీక స్నానం ఆచరించి శివకేశవులను పూజించడంతోపాటు సాయంత్రం శివాయాలతో జరిగే జ్వాలతోరణాత్సవంను దర్శించాలని చెబుతారు. కార్తీక పూర్ణమినాటి సాయంత్రం శివాల యాల్లోని ఆలయ ప్రాంగణంలో ప్రధాన ఆలయానికి ఎదురుగా రెండు ఎత్తైన కర్రలను నాటి మరో కర్రను ఆరెండింటిని కలుపుతూ అడ్డంగా కట్టి, ఆ కర్రను ఎండుగడితో చుట్టి, ఆగడ్డిని నిప్పుతో వెలిగిస్తారు. ఇది మండుతూ తోరణంలాగా ఉంటుంది. దీనిని 'జ్వాలాతోరణం' అంటారు. తరువాత శివపార్వతులను పల్లకిలో ఉంచి ఈ జ్వాలలాతోరణం కింద తప్పుతారు. ఈ ఉత్సవానికి 'జ్వాలాతోరణోత్సవం' అనిపేరు ఈ జ్వాలాతోరణోత్సవాని దర్శించడంతోపాటు దీపదానోత్సవం చేయాలని చెబుతారు. కార్తీక పూర్ణమినాడు శివలయాలలోగాని, వైష్ణవాలయాలలో గానీ దీపాలు వెలిగించాలి. ఆలయ గోపురం వద్దగానీ, దేవుడి సన్నిధిలోగాని ఆలయ ప్రాంగణంలోగాని దీపాలు వెలిగిస్తే జన్మ జన్మ పాపాలు హరింపబడి ఇహలో సౌఖ్యం, పరలోమోక్షం లభిస్తుందని చెబుతారు. ఈ రోజున ఉసిరికాయపైన ఆవునెయ్యితో తడిపిన వత్తులను ఉంచి వెలిగించడం అత్యంత శ్రేష్టం. అలాగే అరటి దొప్పలోగానీ, తమలపాకు మీదగాని దీపం ఉంచి నీటిలో వదలడం కూడా పుణ్యమే.

-కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# స్వెట్టర్ల జాగ్రత్త..



చలికాలం మొదలైది రాత్రి చల్లగా ఉంటుంది. చలికాలం కాకపోయినా వాతావరణం చలిగా అనిపిస్తే పిల్లలకు స్వెట్టర్లను వేస్తాం. జ్వరం, జలుబు వంటి అంటురోగాలకు దూరంగా ఉండేందుకు ముందుజాగ్రత్తల్ని పాటిస్తాం. ఇలా స్వెట్టర్లను వాడుతున్నప్పుడు ఒకటి ఉతికినపుడు మరొకటి వేయవచ్చు. మామూలు బట్టలు ఉతికినట్లు స్వెట్టర్లను ఉతికితే పనికిరాకుండా పోయే అవకాశం ఉంది.



వాటినెలా ఉతకాలో, మరో సంవత్సరానికి ఎలా భద్రపరచుకోవాలో తెలుసుకుందాం.

◆ డిటర్జెంట్లు అసలు వాడకూడదు. గోరువెచ్చని నీటిలో కొంచెం సేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండే ఊలుకు ఏమాత్రం దెబ్బ తగలకుండా బ్రష్ చేయాలి. ◆ బాగా వేడినీటిని వాడకూడదు. సోపు పూర్తిగా పోయేవరకు నీటిలో జాడించాలే గానీ పిండ కూడదు.



◆ ఉతికిన తర్వాత హేంగర్‌కు తగిలించి ఆర వేయాలి. అంతేగాని క్లిప్పులకు పెట్టి వేలాడ దీయ కూడదు. ◆ ఎక్కువ సమయం ఎండలో ఆరవేయ కూడదు. రంగుపోయే అవకాశం ఉంది. ◆ ఇస్త్రీ చేసేట ప్పుడు స్వెట్టర్‌పైన కాగితంగాని లేదా (వేరుచేసిన) వస్త్రంగాని ఇస్త్రీ చేసుకోవాలి. స్వెట్టర్లను రగ్గులను లాండ్రీకి వేయడం కంటే సొంతంగా ఇంట్లో ఉతుక్కోవడం స్వెటర్ల మన్నిక విషయంలో ఎంతైనా అవసరం. ❑




# జింబాబ్వేపై విజయంతో సెమీస్‌కు భారత్ ఎంట్రీ

## 71 పరుగుల తేడాతో భారత్ విక్టరీ

### ఇంగ్లండ్‌పై సెమీస్‌లో తలపడుతున్న టీమిండియా

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో సిడ్నీలో జరిగిన చివరి సూపర్12 మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ 71 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 186 పరుగులుచేసింది. సూర్యకుమార్‌యాదవ్ 25 బంతుల్లో నాలుగు సిక్స్‌లు ఆరుఫోర్లతో 61 పరుగులుచేసాడు. కెఎల్‌రాహుల్ 35 బంతుల్లో మూడు సిక్స్‌లు మూడు ఫోర్లతో 51పరుగులు చేసాడు. టాస్ గెలిచిన భారత్‌మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే మరోసారి కెప్టెన్ రోహిత్‌శర్మ నిరాశపరిచాడు. 13 బంఒతుల్లో రెండుఫోర్లతో 15పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ముజారబానీ బౌలింగ్‌లో షాట్‌కు యత్నించి మసకద్జాకు చిక్కాడు. తర్వాత వచ్చిన కోహ్లీ ఉన్నంతసేపూ స్వేచ్ఛగా ఆడాడు. 25 బంతుల్లో రెండుఫోర్లతో 26 పరుగులుచేసాడు. సిక్స్ కొట్టేప్రయత్నంలో క్యాచౌట్ అయ్యాడు. దినేశ్‌కార్తీక్‌స్థానంలో జట్టులోకి వచ్చిన రిషబ్‌పంత్ ఐదు బంతుల్లోమూడు పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఇక జింబాబ్వే బౌలర్లలో సీన్ విలియమ్స్ రెండు వికెట్లు తీయగా రిచర్డ్ నగరవ,ముజారబానీ, సికిందర్‌రజా ఒక్కో వికెట్ తీసారు. 187 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 17.2ఓవర్లలో 115 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్‌మూడు వికెట్లు తీయగా మహ్మద్ షమీ హార్ధిక్‌పాండ్యా రెండేసి వికెట్లు తీసారు. భువనేశ్వర్, హార్ష్‌దీప్‌సింగ్ ఒక్కో వికెట్ తీసారు. సెమీస్ భారత్ ఇంగ్లండ్‌తో తలపడుతోంది. పాకిస్థాన్ న్యూజిలాండ్‌తోపోటీపడుతుంది.

## లైంగిక వేధింపులకేసులో శ్రీలంకక్రికెటర్ అరెస్టు

**మెల్‌బోర్న్:** టి20ప్రపంచకప్‌కోసం ఆసీస్‌పర్యటనకు వచ్చినశ్రీలంకక్రికెటర్ దనుష్క గుణతిలక లైంగికవేధింపులకేసులో అరెస్టు అయ్యాడు. సిడ్నీపోలీసులు ఆదివారం మధ్యాహ్నం దనుష్కను అరెస్టుచేసినట్లు వెల్లడించారు. డేటింగ్ వెబ్‌లో పరిచయం అయిన 29 ఏళ్ల మహిళను లైంగిక వాంఛ తీర్చాలని వేధించాడని ఫిర్యాదుచేసింది. ఆమె ఫిర్యాదుమేరకు సిడ్నీ నగరపోలీసులు కేసునమోదుచేసి దనుష్కను విచారిస్తున్నారు. ఇంగ్లండ్‌తో ఓటమి తర్వాత సెమీస్‌రేసునుంచి తప్పుకుని స్వదేశానికి బయలుదేరిన శ్రీలంకజట్టు దనుష్క గుణతిలక లేకుండానేవెళ్లిపోయింది. అయితే దనుష్క పేరు చెప్పనిపోలీసులు లేంగిక వేధింపుల కేసులో శ్రీలంక ఆటగాడిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. నిందితుడికి కొంతకాలం క్రితమే ఆన్‌లైన్‌డేటింగ్ వెబ్‌లో29ఏళ్ల మహిళపరిచయం అయిందని, నవంబరు 2న ఆ మహిళను కలుసుకునేందుకు ఆతడు రోజ్‌బేలోని ఆమె ఇంటికి వెళ్లాడని అక్కడ ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించాడని సిడ్నీక్రైమ్ విభాగం వెల్లడించింది. నమీబియాతో జరిగిన తొలిమ్యాచ్‌లో గుణతిలకను ఆడించింది. ఈమ్యాచ్ తర్వాత గాయంతో టోర్నమెంట్‌కు దనుష్క దూరం అయ్యాడు. జట్టుసభ్యులతోకలిసి అక్కడే ఉంటున్నాడు. ఈక్రమంలోనే లైంగికవేధింపులకు పాల్పడినట్లు సిడ్నీపోలీసులు చెపుతున్నారు.

# దటీజ్ సూర్యభాయ్!

## జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపించిన ఎస్కేవై

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లోభాగంగా మెల్‌బోర్న్‌వేదికగా జరిగిన భారత్ జింబాబ్వేమ్యాచ్‌లో సూర్యకుమార్‌యాదవ్ ప్రత్యర్థులకు చుక్కలుచూపించాడు. 360 డిగ్రీస్ ఆటతో బౌలర్లకు వణుకుపుట్టించాడు. కళ్లుచెదిరే షాట్లతో జింబాబ్వే బౌలర్లను ఆటాడుకున్నాడు. సూర్యకుమార్‌యాదవ్ కొట్టేషాట్లు అర్థం కాక జింబాబ్వే బౌలర్లు తికమక పడ్డారు. ఎలా బౌలింగ్ వేయాలో అర్థంకానిపరిస్థితిలోకివెళ్లారు. 244 స్ట్రైక్‌రేట్‌తో కేవలం 25 బంతుల్లోనే 61 పరుగులుచేసాడు. ఈక్రమంలో టి20 ప్రపంచకప్‌లో తన నాలుగో ఫాస్ట్ ఫిఫ్టీని నమోదుచేసాడు. దీనితో ఎస్కేవైపై నెట్టింట ప్రశంసలు కురుస్తున్నాయి. స్కై ఈజ్‌ది లిమిట్ అంటూ సూర్యను ఆకాశానికెత్తేస్తున్నారు. సూర్యకు చెందిన పాతఫోటోలను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తున్నారు. మనోడు చిన్నప్పటినుంచీ అంతే అంటూ వ్యాఖ్యలుచేస్తున్నారు. సూర్య తన తండ్రితో ఉన్న ఫోటో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. 1990 సెప్టెంబరు 14న సూర్యకుమార్ అశోక్‌యాదవ్‌జన్మించాడు. దేశీయ క్రికెట్‌లోముంబై జట్టుకు ఆడాడు. ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు డాడాడు. 2021 మార్చి 14న ఇంగ్లండ్‌పై టీమిండియాలో తన తొలి టి20 మ్యాచ్ ఆడాడు. 2022 నవంబరు1న ఐసిసి ర్యాంకింగ్‌లో నంబర్‌వన్ అంతర్జాతీయ టి20 బ్యాటరన అయ్యాడు. 2021 జులై 18న శ్రీలంకపై భారత్ తరపున తన వన్డే అంతర్జాతీయ వన్డేతో అరంగేట్రంచేసారు. సూర్యజెర్సీ నంబర్63.






## సఫారీలకు నెదర్లాండ్స్ షాక్

### 13పరుగులతో గెలిచిన డచ్‌జట్టు

### సెమీస్‌చేరకుండానే సఫారీల ఇంటిదారి

అడిలైడ్: టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాకు నెదర్లాండ్స్ షాకిచ్చింది. సెమీఫైనల్‌కు చేరుతుందని భావించిన సఫారీలను నెదర్లాండ్స్ముంచేసింది. చోకర్స్‌గా ఉన్న సౌతాఫ్రికా జట్టు మరోసారి కీలకపోరులో చిత్తయింది. దాంతో సెమీస్‌చేరకుండానే ఇంటిదారిపట్టింది. సెమీస్‌చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై నెదర్లాండ్స్ 13 పరుగులతో నెగ్గింది. 159 పరుగుల భారత లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 145పరుగులే చేసి ఓటమి పాలయింది. దాంతో సెమీఫైనల్‌రేసునుంచి తప్పుకుంది. దక్షిణాఫ్రికా ఓడిపోవడంతో జింబాబ్వే మ్యాచ్‌లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా భారత్ సెమీఫైనల్‌కు చేరింది. నెదర్లాండ్స్ బౌలర్లలో బ్రాండన్‌గ్లోవర్ మూడు వికెట్లతో సఫారీ నడ్డి విరిచాడు. బాస్‌డీలీడ్ రెండు, ఫ్రెడ్‌క్లాసెన్ రెండేసి వికెట్లుతీసారు. రైలీ రోసో 25 టాప్ పరుగులచేసినట్లు నమోదయింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సఫారీలను నెదర్లాండ్స్ బౌలర్లు కట్టడిచేసారు. క్వింటన్ డీకాక్ 13, బవుమా 20, మార్కరమ్ 17, క్లాసెన్ 21, మిల్లర్ 17 పరుగులేచేసి కట్టకట్టుకుని ఓటమి చెందారు. కేశవ్‌మహరాజ్ ఒంటికాలితోకుంటుతూ 13 పరుగులుచేసి పోరాడినా జట్టుగెలిపించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఓడటంతో పాకిస్థాన్ బంగ్లాదేశ్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు చేరుతుంది. అనుకున్నట్లుగానే పాక్ సెమీస్‌కు చేరింది. టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 158 పరుగులుచేసింది. కోలిన్ అకర్‌మన్ 41పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టామ్‌కూర్‌కూడా 35పరుగులుచేసాడు. ఇక ఓపెనర్లుమైబర్గ్ 37, మ్యాక్స్ ఓడౌడ్ 29 పరుగులతో తమ వంతు కీలకంగా నిలిచారు. మైబర్గ్, ఓడౌడ్‌లు తొలివికెట్‌కే 58 పరుగులుజోడించారు. చివరిలో అకర్‌మన్ సఫారీల పేస్‌బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. చివరి రెండు ఓవర్లలో ఏకంగా 31పరుగులురావడంతో నెదర్లాండ్స్ భారీ స్కోరు నమోదుచేసింది.

# బంగ్లాపై ఎట్టకేలకు పాకిస్థాన్ విజయం

## ఐదు వికెట్ల తేడాతో గెలిచి సెమీస్‌కు రెడీ

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై ఐదు వికెట్ల తేడాతో 11 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌గెలిచి సెమీస్ పోరుకు సిద్ధం అయింది. పాకిస్థాన్ 18 ఓవర్లలో ఐదు వికెట్లునష్టానికి 128 పరుగులుచేసింది. మహ్మద్‌రిజ్వాన్ 32 బంతుల్లో 32పరుగులుచేసాడు. మహ్మద్ హ్యారిస్ 18 బంతుల్లో 31పరుగులుచేసి జట్టు విజయానికి కీలకంగా నిలిచారు. ఈ విజయంతోగ్రూప్‌వన్‌లో ఆరుపాయింట్లు సాధించిన పాకిస్థాన్ సెమీఫైనల్‌కు చేరింది. స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు ఓపెనర్లు బాబర్ ఆజమ్ 25, రిజ్వాన్‌లు బోణీచేసారు. రిజ్వాన్ ఇచ్చిన క్యాచ్‌ను బంగ్లా కీపర్‌నురుల్‌హసన్ జారవిడిచాడు. దాంతో బతికిపోయిన రిజ్వాన్ మంచి ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో ఉన్నంతసేపు ఇబ్బంది పడ్డ బాబర్ ఆజమ్‌ను నసుమ్ అహ్మద్ పెవిలియన్‌కు పంపాడు. కాసేపటికే రిజ్వాన్‌కూడా ఔట్ అయ్యాడు. నవాజ్ నాలుగుపరుగులకే రనౌట్ అయ్యాడు. క్రీజులోకి వచ్చిన హ్యారిస్ రవూఫ్ భారీ షాట్లు ఆడటంతో పాకిస్థాన్ విజయానికి చేరువయింది. చివరిలో హ్యారిస్‌తోపాటు ఇఫ్తికర్ అహ్మద్‌లు ఔట్‌కావడంతో పాక్ జట్టులో ఆందోళన కలిగింది. అయితే షాన్‌మసూద్ చివరివరకూ ఉండి జట్టును గెలిపించాడు. అంతకుముందు టాస్ గెలిచిన బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఎంచుకుంది. 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 127 పరుగులుచేసింది. షాహీన్ ఆఫ్రిది నాలుగు వికెట్లతో బంగ్లాదేశ్‌పతనాన్ని శాసించాడు. షాదాబ్‌ఖాన్ రెండు వికెట్లతో రాణించాడు. బంగ్లా బ్యాటింగ్‌లోనజ్ముల్ షాంటో 48 బంతుల్లో 54 పరుగులుచేసాడు. సౌమ్యసర్కార్ 20పరుగులతో పర్వాలేదనిపించాడు. చివరిలో ఆషిఫ్ హుస్సేన్ 20 బంతుల్లో 24 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ధీటైన బ్యాటింగ్‌చేసాడు.



# తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి


**న్యూఢిల్లీ, నవంబరు 6:** తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎక్కువ రాబడిని పొందాలంటే పోస్టాఫీసుల్లో అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయి. బ్యాంకుల మాదిరిగానే పోస్టాఫీసుల్లో పలు రకాల పథకాలు ఉన్నాయి. ప్రజలు మరింతగా రాబడి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం పోస్టా



ఫీసుల్లో పథకాలను ప్రవేశపెడుతోంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు వివిధ రకాల పథకాలలో చేరి ఇన్వెస్ట్‌మెంట్ చేసే పెట్టిన పెట్టుబడి కంటే ఎక్కువ మొత్తంలో లాభాలు పొందవచ్చు. ఆదాయపు పన్ను సెక్షన్ 80సి కింద మినహాయింపు ప్రయోజనాలను పొందేటువంటి కొన్ని పథకాలు ఉన్నాయి. అవి సుకన్య సమృద్ధి యోజన. ఈ పథకం ద్వారా కూడా మెచ్యూరిటీ తర్వాత మంచి రాబడి పొందవచ్చు. ఈ పథకం బ్యాంకులతో పాటు పోస్టాఫీసుల్లో కూడా అందుబాటులో ఉంటుంది. ఈ పథకం కూతురు వివాహం, చదువుల నిమిత్తం ఉపయోగపడనుంది. ఈ పథకంలో పెట్టిన పెట్టుబడిపై 7.6శాతం వడ్డీ లభిస్తుంది. మీరు 90 రోజుల నుంచి 10 సంవత్సరాల వయసు గల ఆడపిల్లల కోసం ఈ పథకంలో చేరేందుకు ఖాతాను తీయవచ్చు. ఇందులో మీరు ప్రతి సంవత్సరం కనిష్టంగా రూ.250, గరిష్టంగా రూ.1,50,000 పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు ఆదాయపు పన్ను సెక్షన్ 80సి కింద మినహాయింపుపొందవచ్చు. ఆడపిల్లకు 21యేళ్లు నిండిన తర్వాత మీరు మొత్తాన్ని ఖాతా నుంచి ఉపసంహరించుకోవచ్చు. అదేవిధంగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల మంచి లాభాలు పొంద వచ్చు. అలాగే పన్ను ఆదా చేసుకునే ప్రయోజనం కూడా పొంద వచ్చు. ఈ పథకంపై 7.1శాతం రాబడిని పొంద వచ్చు. మీరు ఈ పథకంలో మొత్తం 15 సంవత్సరాల పాటు డబ్బును ఇన్వెస్ట్‌మెంట్ చేయాల్సి ఉంటుంది. ప్రతి ఆర్థిక సంవత్సరానికి కనీస పెట్టుబడి మొత్తం రూ.500, గరిష్ట మొత్తం రూ.1.లక్షలు. మూడేళ్ల తర్వాత మీరు దానిపై రుణం కూడా పొందవచ్చు. ఐదేళ్ల తర్వాత అవసరమైతే మీరు ఈ ఖాతా నుంచి పాక్షిక ఉపసంహరణ కూడా చేసుకునే వెసులు బాటు ఉంటుంది. అదేవిధంగా సీనియర్ సిటిజన్‌ల కోసం పోస్టాఫీసుల్లో వివిధ రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టి మంచి రాబడి పొంద వచ్చు. ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ చేయాలంటే 60 యేళ్లు పైబడి ఉండాలి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే పన్ను ఆదా ప్రయోజనాలతో పాటు బ్యాంకు ఎఫ్‌డిల కంటే ఎక్కువ రాబడి పొందవచ్చు. ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెడితే మీరు 7.4శాతం వడ్డీరేటు లభిస్తుంది. మీరు చేసిన డిపాజిట్లపై ప్రతి మూడు నెలల తర్వాత వడ్డీ జమ అవుతుంది.

## ఇండియా పోస్ట్ పేమెంట్స్ సర్వీస్ ఛార్జీల్లో మార్పులు

**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపిపిబి) ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ సర్వీస్ ఛార్జీలను సవరించింది. సవరించిన రేట్లు డిసెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. పేమెంట్స్ బ్యాంకు కాకుండా వేరే నెట్‌వర్క్‌కు చెల్లింపు చేస్తే, నెలకు ఒక లావాదేవీ ఉచితం. తదుపరి లావాదేవీలకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. వీటిలో నగదు డిపాజిట్లు, ఉపసంహారణలు, మినీ స్టేట్‌మెంట్‌లు ఉన్నాయని పేమెంట్స్ బ్యాంకు నోటిఫికేషన్‌లో తెలిపింది. నగదు ఉపసంహరణ, డిపాజిట్ కోసం ఉచిత లావాదేవీ పరిమితి తర్వాత 20 చెల్లించాల్సి ఉంటుంది. వస్తువులు, సేవల పన్ను చెల్లించాలి. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ మినీ స్టేట్‌మెంట్ కోసం పేమెంట్స్ బ్యాంకు రూ.5. సర్వీస్ ఛార్జీ వసూలు చేయబడుతుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, ఎఇపిఎస్ అనేది బ్యాంకు నేతృత్వంలోని మోడల్. ఇది ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించి ఏదైనా బ్యాంకు వ్యాపార కరస్పాండెంట్ ద్వారా మైక్రో ఎటిఎంలో ఆన్‌లైన్ ఇంటర్ ఆపరబుల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లావాదేవీలను అనుమతిస్తుంది. ఈ పద్ధతిలో ఆరు రకాల లావాదేవీలు చేయవచ్చు. ఆధార్ ఆధారితచెల్లింపు వ్యవస్థ అనేది నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన బ్యాంకు నేతృత్వంలోని మోడల్. ఈ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్ లావా దేవీలు మైక్రో ఎటిఎం. కియోస్క్, మొబైల్ పరికరాల ద్వారా ఆధార్ ప్రామాణీకరణతో ఏదైనా బ్యాంకు అధీకృత వ్యాపార కరస్పాండెంట్ ద్వారా చేయవచ్చు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆధార్ అనుసంధానిత ఖాతాదారులకు ధృవీకరణ ద్వారా వివిధ సేవలను అందించడానికి ఈ వ్యవస్థను అభివృద్ధి చేసింది.




## ఇన్వెస్టర్లకు రిలాక్సో ఫుట్‌వేర్ భారీ రిటర్నులు

**ముంబై, నవంబరు 6:** సుప్రసిద్ధ మనీ మేనేజర్ సౌరభ్ ముఖర్జీ కొనుగోలు చేసిన రిలాక్సో ఫుట్‌వేర్ లిమిటెడ్. ద్రవ్యోల్బణంతో పెరిగిన ముడి సరుకుల ధరల కారణంగా కంపెనీ రెండవ త్రైమాసిక లాభాలు 67 శాతం క్షీణించి రూ.22.4 కోట్లుగా నమోదైంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.939.45గా ఉంది. ఈ స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,448గా ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.910గా ఉంది. సుప్రసిద్ధ మనీ మేనేజర్ సౌరభ్ ముఖర్జీ మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్. ఇటీవలి కాలంలో ఒక టివి ఇంటరాక్షన్‌లో ఆయన మేనేజ్‌మెంట్ బృందం ఫుట్‌వేర్ రంగంలపై బలంగా ఉంది. ప్రస్తుతం మార్జిన్లు తగ్గడాన్ని తాము నెగెటివ్‌గా చూడడం లేదని వారు అన్నారు. గత త్రైమాసికంలో రిలాక్సో పనితీరుతో తాము సంతోషిస్తున్నామన్నారు. రిలాక్సో ఫుట్‌వేర్ షేర్లు సెప్టెంబర్ 2009 నుంచి




6,500శాతం మల్టీబ్యాగర్ రాబడులను అందిస్తోంది. రానున్న కాలంలో స్టాక్ మంచి పనితీరును కనబరుస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ధరల పెరుగుదల వల్ల మార్జిన్‌లపై ప్రభావం పడి తీవ్ర ఒత్తిడికి గురిచేయడం వల్ల త్రైమాసిక ఫలితాలు కొంత తగ్గినట్లు బ్రోకరేజ్ అభిప్రాయపడింది. ప్రస్తుతం షేర్ ధర యేడాది కనిష్టానికి దగ్గరగా ఉన్నందున రానున్న కాలంలో 50శాతం వరకు ధర పెరగవచ్చని తెలుస్తోంది. రిలాక్సో ఫుట్‌వేర్ లిమిటెడ్ భారతదేశంలోని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న భారతీయ బహుళజాతి పాదరక్షల తయారీదారు. కంపెనీ విలువపరంగా దేశంలో అతిపెద్ద పాదరక్షల తయారీదారుగా ఉంది. ఆదాయంపరంగా రెండవ అతిపెద్ద కంపెనీగా కొనసాగుతోంది.

# వాణిజ్యం

## 50% పడిపోయిన ఐటి కొలువులు

**ముంబై, నవంబరు 6:** గత మూడేళ్లలో తొలిసారిగా ఈ అక్టోబర్ నెలలో వైట్ కాలర్ జాబ్స్ మార్కెట్లో భారతీయ ఐటి రంగం వాటా 50 శాతం కంటే దిగువకు పడిపోయింది. లింక్డ్‌ఇన్ డేటా ప్రకారం, అక్టోబర్‌లో ఐటి రంగం 1,06,000 యాక్టివ్ జాబ్ వేకెన్సీలను పోస్ట్ చేసిది. ఇది సెప్టెంబర్‌లో 1,21,000గా ఉంది. అంటే కేవలం ఒక్క నెలలో ఐటి ఉద్యోగ నియామకాల సంఖ్య ఏకంగా 12శాతం క్షీణించింది. ఇతర వైట్ కాలర్ జాబ్‌లతో పోలిస్తే ఐటి పరిస్థితి దిగజారింది. అయితే ఇదే సమయంలో ఇతర యాక్టివ్ ఉద్యోగ అవకాశాలు 5 నెలల కాలంలో తొలిసారిగా అక్టోబర్‌లో 2,25,000కి పెరిగాయి. గడచిన రెండు త్రైమాసికాల్లో వివిధ రంగాల్లో 80 లక్షల ఉద్యోగాల భర్తీకి పోస్ట్ చేయటంతో నియామకాల్లో భారీ పెరుగుదల నమోదైంది. ఐటి సేవల రంగం అక్టోబర్‌లో 60వేల యాక్టివ్ ఓపెనింగ్‌లతో డీలా పడింది. నియామకాల్లో విలువ ఏకంగా 14 శాతం తగ్గింది. ఇది గడచిన 22 నెలల్లోనే కనిష్టమైన సంఖ్య. ఆగస్టు నెలలో ఐటి సేవల సంస్థల నుంచి ఉద్యోగ నియా మకాల్లో 10శాతం తగ్గింపు ఉన్నట్లు నౌక్రిడాట్ కాం వెల్లడించింది. దేశంలో కరోనా మహమ్మారికి ముందు వైట్ కాలర్ జాబ్స్ మార్కెట్లో ఐటి రంగం 80శాతంతో అగ్రస్థానంలో నిలిచింది. అయితే ప్రస్తుతం మాంద్యం, పెరిగిన ద్రవ్యోల్బణం కారణంగా కంపెనీలు ఉన్న ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కొత్త నియామకాలకు తాత్కాలికంగా బ్రేక్ చెప్పాయి. అమెరికా, యూరోప్, జపాన్, చైనా వంటి కీలక మార్కెట్లలో వృద్ధి క్షీణించడం, పెద్ద టెక్‌కంపెనీలు కూడా రిక్రూట్‌మెంట్ ప్లాన్లను తగ్గించుకుంటున్నాయి. అక్టోబర్‌లో నాన్-టెక్ సెక్టార్లో 53శాతం యాక్టివ్ ఉద్యోగాలు, ఆతిథ్యం అండ్ పర్యాటకం, బ్యాంకింగ్ అండ్ ఆర్థికసేవలు, తయారీ, ఆరోగ్య సంరక్షణ, ఆటోమోటివ్, ఆయిల్‌అండ్‌ఎనర్జీ, టెలికం రంగాలు వృద్ధిని నమోదు చేస్తున్నాయి. ఈ రంగాల్లో కొత్తనియామకాలు భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది.



## ప్రాపర్టీలకు పెరుగుతున్న డిమాండ్

**ముంబై, నవంబరు 6:** కరోనా నేపథ్యంలో మొదలైన వర్క్ ఫ్రం హోం నేటికీ కొనసాగుతుండడంతో ద్వితీయ శ్రేణి పట్టణాలలోని ప్రాపర్టీలకు డిమాండ్ ఏర్పడింది. ప్రధాన నగరంలో ఇరుకిళ్ల మధ్యన ఉండడం బదులు శివారు ప్రాంతాలకు, హరిత భవనాలు, విస్తీర్ణం ఎక్కువగా ఉండే గృహాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. కరోనా రెండోదశ ఉధృతి నేపథ్యంలో సూరత్, జైపూర్, పాట్నా, మొహాలీ, లక్నో, కోయంబత్తూరు వంటి ద్వితీయ శ్రేణిపట్టణాలలో ఆన్‌లైన్‌లో ప్రాపర్టీల శోధన గణనీయమైన వృద్ధిని నమోదు చేశాయని ఐఆర్‌ఐఎస్ తెలిపింది. ఆయా ద్వితీయ శ్రేణి పట్టణాలలో గృహ కొనుగోళ్లకు కొనుగోలు దారులకు ఆసక్తినికనబరుస్తున్నారని పేర్కొంది. నోయిడాలోని నోయిడా ఎక్స్‌టెన్షన్, ముంబైలోని మీరా రోడ్ ఈస్ట్, అంధేరి వెస్ట్, బోరివలీ వెస్ట్, బెంగళూరులోని వైట్‌ఫీల్డ్ ప్రాంతాలు ఈ యేడాది దేశీయ నివాస సముదాయ మార్కెట్‌ను లీడ్‌చేస్తాయని తెలిపింది. ఆన్‌లైన్‌లో రూ.2 కోట్లకు పైబడిని ప్రాపర్టీని శోధన ఒకటిన్నర శాతం వృద్ధి చెందిందని పేర్కొంది. గతంలో ప్రాపర్టీ కొనాలంటే ధర, వసతులు ప్రధాన అంశాలుగా ఉండేవి. కరోనా తర్వాతి నుంచి గృహ కొనుగోలుదారుల ఎంపికలో మార్పులొచ్చాయి. వైద్యసదుపాయాలకు ఎంత దూరంలో ఉంది? భద్రత ఎంత? అనేవి ప్రాధామ్యాలుగా మారాయని తెలిపింది. గతేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా వైద్య సదుపాయాలు, భద్రత, ఓపెన్ స్పేస్ ఎక్కువగా ఉన్న ప్రాజెక్ట్‌లకు డిమాండ్ ఉంటుందని హౌసింగ్‌డాట్‌కామ్ గ్రూప్ సిఇఒ ధ్రువ్ అగర్వాలా తెలిపారు. 3 బిహెచ్‌కె, ఆపై పడక గదుల గృహాలలో అంతకుముందు యేడాదితో పోలిస్తే 2021లో 15శాతం వృద్ధి నమోదయిం దని పేర్కొన్నారు. అదే సమయంలో గతేడాది పెద్ద సైజు ప్లాట్లలో 42శాతం పెరుగుదల కనిపించింది. ప్రాజెక్ట్‌ల ఆలస్యం, దివాలా దెవలపర్లు వంటి ప్రతికూల వాతావరణం లోనూ నేషనల్ కేపిటల్ రీజియన్‌లో ప్రాపర్టీ శోధనలు గణనీయమైన స్థాయిలో పెరిగాయి. నోయిడా ఎక్స్‌టెన్షన్ ప్రాంతం ఆన్‌లైన్ ప్రాపర్టీ సెర్చింగ్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు ఈ రీజియన్‌లో పలు మౌలిక సదుపాయ ప్రాజెక్టులను ప్రకటించడం, ధరలు అందుబాటులో ఉండడం వంటివి ఈ రీజియన్‌లో ప్రాపర్టీల వృద్ధికి కారణమని తెలిపింది. ఐటి, ఫార్మా కంపెనీలు ఉద్యోగ నియామకాలను పెంచడంతో ముంబై, బెంగళూరు, ఢిల్లీ మార్కెట్లలో అద్దెలకు గిరాకీ పెరిగిందని పేర్కొంది. ఈ యేడాది దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ వృద్ధికి మరీ ముఖ్యంగా నివాస సముదాయ మార్కెట్లో ముంబై, బెంగళూరు, హైదరాబాద్ అత్యంత కీలకం కానున్నాయని అంచనా వేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.